RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:309 హైదరాబాద్, బుధవారం, 4 జూన్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, జూన్ 03: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను



అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.

ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే.

మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## ట్రంప్ ఫోన్ కాల్‌తో కాల్పుల విరమణ: రాహుల్ తీవ్ర విమర్శలు

భోపాల్: పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్()పై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని నరేంద్ర మోదీ(%ావీ వీశీ఼అ%) లొంగిపోయారని విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన పార్టీ కన్వెన్షన్‌లో పాల్గొని రాహుల్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే.. మోదీకి ట్రంప్ ఫోన్ చేశారు. మోదీజీ.. ఏం చేస్తున్నారని ఫోన్‌లో ట్రంప్ అడిగారు. నరేందర్ .. సరెండర్ అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ట్రంప్ ఆదేశాలను తూచా తప్పకుండా మోదీ పాటించారు " అని విమర్శించారు.

"అమెరికా బెదిరింపులను సైతం లెక్క చేయకుండా ఇందిరా గాంధీ హయాములో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. అగ్రరాజ్యాలకు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడింది. ఎప్పటికీ



తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్.. వీరంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే"అని అన్నారు.

## పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌పై విషం చిమ్మారు - సీడీఎస్ అనిల్ చౌహాన్

పహల్గాం ఘటనకు ( ముందు భారత్, హిందువులపై పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్ విషం చిమ్మారని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని, ఇక్కడ రక్తపాతం సృష్టించడమే వారి విధానమని మండిపడ్డారు. 'భవిష్యత్తు యుద్ధాలు, యుద్ధక్షేత్రాలు'పై పుణెలోని సావిత్రిబాయి ఫులే యూనివర్సిటీలో ప్రసంగించిన సీడీఎస్ జనరల్ చౌహాన్.. అంతర్జాతీయంగా సంఘర్షణల స్వభావం, పెరుగుతున్న సాంకేతిక ముప్పు, భారత్ సుదీర్ఘ కాలంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ.. నష్టాలు ముఖ్యం కాదని, తుది ఫలితం ఏంటన్నదే ముఖ్యమన్నారు.

"ఇరు దేశాలు వివిధ రకాల సైనిక సామర్థ్యాలను అభివృద్ధి చేసుకున్నాయి. యుద్ధక్షేత్రంలో మాత్రం వాటిని పరీక్షించలేదు. రిస్క్ తీసుకోకుంటే.. విజయం సాధించలేరు. మనవద్ద అత్యుత్తమమైన యాంటీ డ్రోన్‌సిస్టమ్ ఉందని మనకు తెలుసు. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ ఓవైపు పోరాటం, మరోవైపు రాజకీయ పరిణామాలు ఒకేసారి చోటుచేసుకున్నాయి. ఇక నష్టాల గురించి నన్ను అడిగితే.. అవి ముఖ్యం కాదు. ఎలా స్పందించాం.. ఫలితం ఏంటన్నదే ముఖ్యం. నష్టాలు, ఎదురుదెబ్బలు అనేవి సైన్యంపై ప్రభావం చూపవు. యుద్ధంలో.. ఎదురుదెబ్బలు ఎదురైనా మనోబలం ఎంతో ముఖ్యం" అని జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు.




20వేల మందిని కోల్పోయాం..

"పహల్గాం ఘటన () అత్యంత క్రూరమైనది. కుటుంబీకుల కళ్ల ముందే అత్యంత దారుణానికి ఒడిగట్టారు. మతం పేరుతో చంపడం ఆధునిక ప్రపంచంలో ఆమోదయోగ్యం కాదు. ఈ ఘటన సమాజంలో ప్రకంపనలు సృష్టించింది. సుదీర్ఘకాలంగా భారత్ ఎదుర్కొంటున్న ఉగ్రదాడులను ఈ ఘటన మళ్లీ గుర్తుచేసింది. పాశ్చాత్య దేశాలు ఒకటి, రెండు ఉగ్రదాడులు ఎదుర్కొంటే.. భారత్‌లో జరిగిన వందలాది ఉగ్రదాడుల్లో 20వేల మందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు" అని సీడీఎస్ చౌహాన్ ఆవేదన వ్యక్తంచేశారు.

## ప్రశాంత్ కిషోర్‌పై పరువునష్టం కేసు

పాట్నా: ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ లీగల్ చిక్కుల్లో పడ్డారు. ఆయనపై బీహార్ మంత్రి, జేడీయూ సీనియర్ నేత అశోక్ చౌదరి



మంగళవారంనాడు పరువునష్టం కేసు వేశారు. అశోక్ చౌదరి తన కుమార్తెకు లోక్‌సభ సీటు సంపాదించేందుకు కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు డబ్బులు ఇచ్చారంటూ ప్రశాంత్ కిషోర్ ఆరోపించినట్టు తెలుస్తోంది. దీనిపైనే చౌదరి పరువునష్టం కేసు వేశారు. చౌదరి కుమార్తె శాంభవి లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) సమస్తిపూర్ రిజర్వ్‌డ్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు.

ప్రశాంత్ కిషోర్ తనపైన, తన కుమార్తె పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో లీగల్ నోటీసు పంపానని, ఆయన పంపిన సమాధానం సంతృప్తికరంగా లేదని, ఆయనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని చాలా స్పష్టంగా తేలిందని చౌదరి చెప్పారు. అందుకే లీగల్ చర్యలకు దిగినట్టు తెలిపారు. చిరాగ్ పాశ్వాన్‌కు తాను డబ్బులిచ్చినట్టు ప్రశాంత్ కిషోర్ నిరూపించడం కానీ, తన ఆరోపణలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పడం కానీ చేయాలని అన్నారు. దీనిపై అవసరమైతే సుప్రీంకోర్టు వరకూ వెళ్తానని చౌదరి స్పష్టం చేశారు.

ప్రశాంత్ కిషోర్ ఇంతకుముందు పోల్ స్ట్రాటజిస్ట్‌గా జేడీయూతో కొద్దికాలం పనిచేశారని, పొలిటకల్ ట్రేడర్‌గా డబ్బులు తీసుకుని ఆయన పలు పార్టీలకు సేవలందించారని చౌదరి గుర్తుచేశారు. అయితే తాము మాత్రం పూర్తిగా రాజకీయాల్లో ఉన్నామని, తాను రెండో తరం పొలిటీషియన్‌నని చెప్పారు. తన కుమార్తె అతి చిన్న వయస్సులో ఎంపీ అయ్యారని అన్నారు. దళిత అమ్మాయికి ఇలాంటి గౌరవం దక్కడం ప్రశాంత్ కిషోర్ జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. చౌదరి తండ్రి మహావీర్ చౌదరి తండ్రి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారు.

## మార్చి నాటికి రూ.500 నోట్లు చెలామణిలో ఉండవా?

ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.500 నోట్లు వచ్చే ఏడాది మార్చి నాటికి దశల వారీగా ఆగిపోతాయంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. ఓ ఛానల్‌కు సంబంధించిన యూట్యూబ్ వీడియోలో ఆర్‌బీఐ రూ.500 నోట్ల చెలామణిని 2026 మార్చి నాటికి నిలిపివేస్తారన్న అసత్య ప్రచారం జరుగుతోందని తెలిపింది. ఈ నకిలీ ప్రచారం పట్ల ప్రజల్ని అప్రమత్తం చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. "ఆర్‌బీఐ అలాంటి ప్రకటన ఏదీ చేయలేదు. రూ.500 నోట్లు నిలుపుదల కావు, అవి చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయి" అని స్పష్టం చేసింది. ఇలాంటి అసత్య వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. ఏదైనా వార్తను నమ్మడం, వేరొకరికి షేర్ చేసే ముందు అధికారిక వర్గాల నుంచి ధ్రువీకరించుకోవాలని ప్రజలకు సూచించింది.



## గోషా మహల్‌లో హైదరాబాద్ సీపీ..

హైదరాబాద్, జూన్ 3: గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌ను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఈరోజు (మంగళవారం) సందర్శించారు. గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మిస్తున్న సందర్భంగా హార్స్ గ్రౌండ్‌ను అక్కడి నుంచి చక్నావాడి దగ్గరలో షెడ్డును నిర్మించారు. ఈ క్రమంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హార్స్ గ్రౌండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మహిళా పోలీసులకు సెల్ఫ్ డిఫెన్స్‌పై ట్రైనింగ్‌ను పరిశీలించారు సీపీ. ట్రైనింగ్‌లో నేర్చుకున్న సెల్ఫ్ డిఫెన్స్ కిట్స్‌ను ట్రైనీ మహిళా పోలీసులు ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఆపై సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఉస్మానియా నూతన భవనం నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఆసుపత్రి నిర్మాణం పనులు త్వరలో జరుగుతున్న నేపథ్యంలో తమ పోలీస్ శాఖకు చెందిన బ్లాక్స్‌ను తరలిస్తున్నామని తెలిపారు. చాలా సంవత్సరాలుగా ఉన్న హార్స్ గ్రౌండ్‌ను తాత్కాలికంగా తరలించినట్లు తెలిపారు. నేటితో తమ శాఖకు చెందిన అన్ని విభాగాలను తరలించి వైద్య శాఖకు అప్పగించామన్నారు. పోలీస్ శాఖకు ఇక్కడే 11 ఎకరాలు కేటాయించారని అన్నారు. 11 ఎకరాల్లో తమ 7 జోన్లకు చెందిన పలు కాంప్లెక్స్‌లను నిర్మిస్తామని చెప్పారు.



టీటీఐ ప్రక్కన మరో 2 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.55 కోట్లు కేటాయించారన్నారు. పోలీస్ కార్పొరేషన్ ద్వారా నిర్మాణాలు జరుగుతాయన్నారు. తాత్కాలికంగా హార్స్ టేబుల్, డాగ్ కెనల్‌ను నిర్మించినట్లు వెల్లడించారు. ఒక ఏడాదిలో తమ పోలీస్‌కు సంబంధించిన భవనాల పనులను పూర్తి చేస్తామన్నారు. స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీం తయారు చేశామన్నారు. మహిళలను ప్రొటెక్ట్ చేసినప్పుడు వారిని సురక్షితంగా తరలించడానికి ఈ టీమ్ పనిచేస్తుందని.. ఇదీ ఈ టీమ్ ప్రత్యేకత అని తెలిపారు. మొదటి టీం 35 మందితో స్విఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్ సిద్ధం చేశామని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు పాల్గోన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్

హిమాయత్ నగర్ టీటీడీ లో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంగళవారం దర్శించుకుకన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వచనలు అందించారు,కిషన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటున్నాం. తిరుమలకు వెళ్లలేని భక్తులకు ఇక్కడ స్వామి వారిని వెంకటేశ్వర స్వామిని రోజు ప్రత్యక్షంగా దర్శించుకుంటారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని అందరు దర్శించుకుంటారు ఈ సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు. లోక కళ్యాణ కోసం ఈ ఉత్సవాలను బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ప్రజలందరు రెండు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో స్వామి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామి ఆశీర్వదించాలని స్వామివారిని ప్రార్థించానని అన్నారు

భారత శక్తి
VOICE OF INDIAN

## సైనికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే రాజకీయాలు

ఆపరేషన్ సిందూర్ భారతదేశం, అత్యాధునిక సైనిక సామర్థ్యాలను ఉపయోగించి, జైష్?ఎ?మహ్మద్ మరియు లష్కర్?ఎ?తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. 2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు మరణించడం భారతదేశాన్ని కలిచివేసింది. ఈ దాడికి ప్రతీకారంగా, మే 7న భారత వైమానిక దళం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన దాడులు చేపట్టింది. ఈ ఆపరేషన్ భారత సైనిక శక్తి మరియు వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించినప్పటికీ, భారత ఫైటర్ జెట్స్ కూలిపోవడం రాజకీయ చర్చకు దారితీసింది. అయితే తాజాగా త్రివిధ దళాల అధిపతి దానిని ధృవీకరించాడు. ఆపరేషన్ సిందూర్ భారతదేశం, అత్యాధునిక సైనిక సామర్థ్యాలను ఉపయోగించి, జైష్?ఎ?మహ్మద్ మరియు లష్కర్?ఎ?తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. భారత వైమానిక దళం రాఫెల్, సుఖోయ్ ూబీ30 ఓఐఎ, మిరాజ్ 2000, మిగ్?29 విమానాలను, అలాగే బ్రహ్మోస్, స్కాల్ప్, రాంపేజ్ వంటి స్టాండ్?ఆఫ్ క్షిపణులను ఉపయోగించింది. ఈ దాడులు లైన్ ఆఫ్ కంట్రోల్ దాటకుండా, భారత గగనతలం నుండే నిర్వహించబడ్డాయి, ఇది భారతదేశం దీర్ఘ?శ్రేణి కచ్చితమైన దాడి సామర్థ్యాన్ని చాటింది. ఈ ఆపరేషన్‌లో 100కు పైగా ఉగ్రవాదులు నిర్మూలించబడ్డారని, పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన పలు స్థావరాలు ధ్వంసం చేయబడ్డాయని భారత అధికారులు పేర్కొన్నారు. ఆపరేషన్ సమయంలో భారత విమానాల క్షతాలు ఒక ప్రధాన వివాదాంశంగా మారాయి. పాకిస్తాన్ అధికారులు భారతదేశానికి చెందిన మూడు రాఫెల్, ఒక మిగ్?29, ఒక సుఖోయ్ ూబీ-30, ఒక డ్రోన్‌ను కూల్చినట్లు వాదించారు. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఆరు విమానాలు కూల్చినట్లు కూడా పేర్కొన్నారు, అయితే ఈ వాదనలకు ఆధారాలు అందించలేదు. భారత వైపు నుండి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ బ్లూమ్‌బెర్గ్ టీవీ ఇంటర్వ్యూలో కొన్ని విమాన క్షతాలను ఒప్పుకున్నారు, కానీ పాకిస్తాన్ వాదించిన ఆరు విమానాల సంఖ్యను ఖండించారు. "యుద్ధంలో నష్టాలు సహజం, కానీ మనం ఎన్ని కోల్పోయామనేది కాదు, ఎందుకు కోల్పోయామనేది ముఖ్యం'' అని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మీడియా నివేదికల ప్రకారం, భారతదేశం కనీసం మూడు విమానాలు (సంభావ్యంగా ఒక రాఫెల్, ఒక మిరాజ్ 2000తో సహా) కోల్పోయినట్లు సూచించాయి. అయితే ఈ క్షతాలు భారత గగనతలంలోనే జరిగాయని, పాకిస్తాన్ గగనతలంలో కాదని తెలిపాయి. ఈ విమానాలు పాకిస్తాన్ యొక్క చైనా?నిర్మిత ఏ-10అ విమానాలు మరియు ఖఒ?15 క్షిపణుల ద్వారా కూల్చబడి ఉండవచ్చని, లేదా భారతదేశం యొక్క సొంత రక్షణ వ్యవస్థల ద్వారా తప్పుగా లక్ష్యంగా చేయబడి ఉండవచ్చని ఊహాగానాలు ఉన్నాయి. భారత విపక్ష పార్టీ కాంగ్రెస్ ఈ విమాన నష్టంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది, ముఖ్యంగా రాఫెల్ విమానాల క్షతాలపై స్పష్టత కోరింది. కాంగ్రెస్ నాయకులు ఈ ఆపరేషన్‌ను భారత వైమానిక దళం యొక్క లోపాలను బహిర్గతం చేసినట్లు విమర్శించారు, అలాగే ప్రభుత్వం సమాచారాన్ని దాచిపెడుతోందని ఆరోపించారు. అయితే, భారత ప్రభుత్వం, సైనిక అధికారులు ఈ క్షతాలపై వివరాలను వెల్లడించకుండా, ఆపరేషన్ యొక్క విజయాలపై దృష్టి సారించారు. ఎయిర్ మార్షల్ ఏకే. భారతి "నష్టాలు యుద్ధంలో భాగమే" అని పేర్కొన్నారు, కానీ ఖచ్చితమైన సంఖ్యలను ధ్రువీకరించలేదు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ వైమానిక దళానికి గణనీయమైన నష్టం కలిగించింది. భారత దాడులు నూర్ ఖాన్, రఫీకీ, మురీద్, సర్గోధా, జాకోబాబాద్, భోలారీ వంటి పాకిస్తాన్ వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి, ఇందులో 20% పాకిస్తాన్ వైమానిక ఆస్తులు ధ్వంసం చేయబడ్డాయని నివేదికలు తెలిపాయి. పాకిస్తాన్ యొక్క ఒక ఈ?16, ఏఈ?17, సాబ్ 2000 ఐచిఅ విమానాలు కూడా నాశనం చేయబడ్డాయని, ఇవి పాకిస్తాన్ రక్షణ సామర్థ్యానికి కీలకమైనవని తెలిసింది. ఈ నష్టాలు పాకిస్తాన్ వైమానిక దళాన్ని ఐదు సంవత్సరాల పాటు వెనక్కి నెట్టాయని, రాడార్ వ్యవస్థలు మరియు కమాండ్ సెంటర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని విశ్లేషకులు అంచనా వేశారు. ఆపరేషన్ సిందూర్ భారత వైమానిక దళం యొక్క బలాన్ని చాటినప్పటికీ, కొన్ని సవాళ్లను కూడా బహిర్గతం చేసింది. పాకిస్తాన్ యొక్క చైనా?నిర్మిత ఏ?10అ విమానాలు, ఖఒ?15 క్షిపణులు భారత విమానాలను లక్ష్యంగా చేసుకున్నాయని, ఇది భారత గగనతల రక్షణ వ్యవస్థలలో లోపాలను సూచిస్తుంది. అదనంగా, భారతదేశం రూల్స్ ఆఫ్ ఎంగేజ్‌మెంట్ (ఖీనీఇ) కారణంగా భారత పైలట్లు మొదట దాడి చేయకపోవడం వల్ల పాకిస్తాన్ విమానాలు లాభం పొంది ఉండవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్ భవిష్యత్ కోసం గగనతల రక్షణ సామర్థ్యాలను మెరుగుపరచడం, సమన్వయ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యాలను పెంచడం అవసరమని సూచిస్తుంది. ఆపరేషన్ సిందూర్ భారతదేశం యొక్క సైనిక సామర్థ్యాన్ని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దృఢమైన స్పందనను ప్రదర్శించింది. ఉగ్రవాద స్థావరాలను నాశనం చేయడం, పాకిస్తాన్ వైమానిక దళానికి గణనీయ నష్టం కలిగించడం ద్వారా ఈ ఆపరేషన్ వ్యూహాత్మక విజయాన్ని సాధించింది. అయితే, భారత ఫైటర్ జెట్స్ నష్టంపై ఉన్న అస్పష్టత, రాజకీయ చర్చ భారత వైమానిక దళం యొక్క సిద్ధత, సమన్వయంపై ప్రశ్నలను లేవనెత్తింది. ఈ ఆపరేషన్ భవిష్యత్ సైనిక చర్యలకు ఒక ముఖ్యమైన పాఠంగా నిలుస్తుంది, భారతదేశం యొక్క రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తుంది.

# రామ్మోహన్ నాయుడికి ప్రమోషన్...

శ్రీకాకుళం, జూన్ 3

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు పార్టీలోనూ ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు తెలిసింది. నిజానికి మహానాడులో నారా లోకేశ్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని అనుకున్నారు. కానీ మహానాడులో అది జరగలేదు. లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి వినిపిస్తుంది. సీనియర్ నేతల నుంచి జూనియర్ నేతల వరకూ నారా లోకేశ్ కు కీలకమైన పదవి అప్పగించాలని డిమాండ్ వినిపించినా చంద్రబాబు నాయుడు మాత్రం ఆ ప్రతిపాదనను తాత్కాలికంగా పక్కన పెట్టారు. అయితే కేవలం మహానాడులో నారా లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గి ఉండవచ్చన్న భావన అందరిలోనూ వ్యక్తమవుతుంది. నారా లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వడం చిటికెలో పని. ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఎందుకంటే ఇప్పటికే నారా లోకేశ్ పార్టీలో కీలక నేతగా ఎస్టాబ్లిష్ అయ్యారు. నారా లోకేశ్ కు పదవి ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. టీడీపీలో వారసత్వ రాజకీయాలు మాత్రమే కాకుండా యువగళం పాదయాత్రతో పార్టీని మరోసారి అధికారంలోకి తేవడంలోనూ లోకేశ్ పాత్రను కాదనలేం. అయితే ఇదే సమయంలో లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే బాగుండదని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ఈ మేరకు ముందుగా లోకేశ్ టీంను రెడీ చేసి తర్వాత ఆయనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేయాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లుంది. ముఖ్యంగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు ముందుగా పదోన్నతి కల్పించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ఆయనకు పార్టీలో కీలకమైన బాధ్యతలను అప్పగించి తర్వాత లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. పొలిటి? బ్యూరోలో కూడా సమూలమైన మార్పులు చేపట్టడంలో భాగంగా రామ్మోహన్ నాయుడును పొలిట్ బ్యూరోలోకి తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. అందుకే లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చే దాని కంటే ముందు రామ్మోహన్ నాయుడుకు ప్రమోషన్ కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నారని తెలిసింది. పొలిట్ బ్యూరోలోకి తీసుకోవడమే కాకుండా పార్టీలో కూడా కీలకమైన పదవి ఇస్తారంటున్నారు. ఆయనకు పదవి ఇస్తే ఇన్ని సమస్యలా? మహానాడు ఏర్పాట్లను... మహానాడు మూడు రోజుల ఏర్పాట్లను కూడా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు దగ్గరుండి పర్యవేక్షించడం, ఆయనకే ఈ బాధ్యతలను అప్పగించడం, మహానాడు సూపర్ సక్సెస్ కావడంతో ఇక నాయుడుగారి అబ్బాయికి పదోన్నతి గ్యారంటీ అని అంటున్నారు. గత ఎన్నికలకు ముందే రామ్మోహన్ నాయుడును అసెంబ్లీకి పోటీ చేయించాలనుకున్నా, అచ్చెన్నాయుడు రూపంలో కొంత అడ్డంకి ఏర్పడింది. ఈసారి రామ్మోహన్ నాయుడును శాసనసభకు పోటీ చేయించి లోకేశ్ కు చేదోడు వాదోడుగా ఉండేలా చూడాలని కూడా చంద్రబాబు డిసైడ్ అయినట్లు పార్టీలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అందుకు తగినట్లుగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు చంంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ కూడా అలాగే కనపడుతుంది.



# నాగబాబుకు అడగడుగునా అడ్డంకులు

విజయవాడ, జూన్ 3,

జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో పవన్ కల్యాణ్ పునరాలోచనలో పడినట్లు కనపిస్తుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల అనేక సమస్యలు తలెత్తే అవకాశముందని భావిస్తున్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారు. ?ప్పుడు నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. అది పార్టీకి కొంత ఇబ్బందిగా మారుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. జనసేన అంటే ఒకే సామాజికవర్గానికి చెందిన పార్టీగా ముద్రపడటం ఇష్టంలేని పవన్ కల్యాణ్ నాగబాబు కు మంత్రి పదవి విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు తెలిసింది. మరొకవైపు కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. చంద్రబాబు కేబినెట్ లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. జూన్ నెలలో ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఒక్క పదవిని ఖాళీగా ఉంచారు. వంగవీటి రాధాను ఎమ్మెల్సీగా ఎంపిక చేయకపోవడానికి కూడా అదే కారణమని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో నాగబాబును కేబినెట్ లోకి తీసుకుంటే ఇంకా ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు ముందు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అనుకున్నప్పటికీ ఇలాంటి డిస్కషన్స్ వల్ల పార్టీకి నష్టం చేకూరుతుందని, జనసేనను ఒక సామాజికవర్గానికి కట్టే ప్రయత్నం తామే చేసుకున్నట్లవుతుందని పవన్ కూడా నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. అందుకే ఎమ్మెల్సీతో సరిపెడుతున్నారు. ముందుగా నాగబాబును రాజ్యసభకు పంపాలని అనుకున్నా, జనసేన తరుపున లింగమనేనిని పంపాలని నిర్ణయించడంతో నాగబాబును ఎమ్మెల్సీగా ఎంపిక చేశారంటున్నారు. చంద్రబాబు స్ట్రాటజీ ఇది ముందుకు వెళ్లడంపై... ఇప్పటివరకూ అందుతున్న సమాచారాన్ని బట్టి మంత్రి వర్గ విస్తరణ జూన్ 12వ తేదీ న గాని, తర్వాత గాని ఉండకపోవచ్చని టాక్ బాగా వినపడుతుంది. విస్తరణ నాగబాబు కోసమే పెట్టారన్న అభిప్రాయం కూడా ప్రజల్లో కలుగుతుందని, నాగబాబును తాము మంత్రిపదవిలోకి తీసుకుంటే బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గాల్లో కూడా ఆలోచన బయలుదేరి పార్టీని దూరం పెట్టే అవకాశముందని భావించి పవన్ కల్యాణ్ ఆలోచనలో పడినట్లు చెబుతున్నారు. అయితే పవన్ కల్యాణ్ ఒకసారి నిర్ణయం తీసుకున్నారంటే వెనక్కు తగ్గరు. మరి నాగబాబు విషయంలో ఇన్నిసమస్యలు వచ్చి పడతాయని తెలిసినా పవన్ ముందుకు వెళతారా? లేదా? అన్నది మరో పది రోజుల్లో తెలియనుంది.



==============

## 25ఏడీబీ రోడ్డుపై ప్రమాదం దురదృష్టకరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విజయవాడ

రాజమండ్రి ? కాకినాడ ఏడీబీ రోడ్డుపై వడిశలేరు వద్ద చోటు చేసుకున్న ప్రమాదం లో అయిదుగురు దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నాను. ఈ ప్రమాదం దురదృష్టకరమైనదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఏడీబీ రహదారి పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఇప్పటికే సంబంధిత శాఖలకు, జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశామని అయన అన్నారు.

## ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచారం

ఆకివీడు

ఆకివీడులో ఒకటో తరగతి చదువుతున్న 8 సంవత్సరాల బాలికను సమిపాన నివసిస్తున్న మాంసం వ్యాపారి షేక్ మీరా అనే వ్యక్తి అత్యాచారం చేశాడు. బాలిక కడుపు నొప్పితో బాధపడుతూ ఉండడంతో ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా విషయం బయటపడింది. బాలిక తల్లిదండ్రులు తిరపతి నుంచి ఇక్కడికి వచ్చి బడ్డీ కొట్టు నడుపుకుంటున్నారు. ఆకివీడు సంత మార్కెట్ ప్రాంతంలోని పడాల వారి వీధిలో నివసిస్తున్నారు. బాలికను ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికకు ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేస్తున్నారు. బంధువులు. ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆకివీడు ఎస్ఐ హనుమంత నాగరాజు సంఘటన స్థలానికి చేరి వివరాలు సేకరించారు.

## విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులపై కేసులు నమోదు

హైదరాబాద్

విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులపై సుల్తాన్ బజార్ పోలీసులు కేసులు నమోదు చేసారు. ఆపరేషన్ గోమాత పేరుతో రోడ్డుపై గుంపులు గుంపులుగా విహెచ్పి ప్రతినిధులు చేరుకున్నారు. డీజీపీకి మెమొరండం అంటూ ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో రోడ్లపై పార్క్ చేసిన వాహనాలను నెట్టేసారు. రోడ్డుపైకి రాకుండా భారీ గేట్లను ఏర్పాటు చేస్తే వాటిని కుడా నెట్టేసారు. డ్యూటీలో ఉన్న పోలీస్ అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించారని సుల్తాన్ బజార్ పోలీసులకు ఎస్ఐ మధుసూదన్ ఫిర్యాదు చేసారు. రోడ్డుపై వెళ్లే ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన విహెచ్పి ప్రతినిధులు శశిధర్, దీపక్ యాదవ్, సుభాష్, బాలకృష్ణ, జగదీశ్వర్, శ్రీనివాసరాజు, అజయ్ రాజ్, అభిషేక్, విజయరామ్, శ్రీధర్, రమేష్ లపై కేసులు నమోదు అయ్యాయి.

# జగన్‌లో ఎంత మార్పో...



గుంటూరు, జూన్ 3, (న్యూస్ పల్స్)

వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు. ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది..అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.ూ లో కార్యకర్తలకు పెద్దపీట వీస్తానని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్ నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళుతున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తలలో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు. ఇటీవల పోలీసు దాడిలో గాయపడిన జాన్ విక్టర్ కుటుంబీకులను పరామర్శించారు. వారికి తాము అండగా నిలుస్తామన్న భరోసా ఇచ్చారు. ఇక జూన్ 3వ తేదీన పోలీసు వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. రెంటపాళ్ల ఉప సర్పంచ్ పోలీసు వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇవ్వనున్నారు. అలాగే గ్రామంలో నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు. ఈ చర్యల ద్వారా తాను కార్యకర్తలకు అందుబాటులో ఉన్నానన్న సంకేతాలను క్యాడర్ లోకి బలంగా పంపనున్నారు.

## జగనే పెద్ద వెన్నుపోటుదారు

తిరుపతిజగనే పెద్ద వెన్నుపోటుదారు. వైసిపి నేతలకు వెన్నుపోటు రాజకీయాన్ని నేర్పించింది జగనే నని జనసేనపార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ అన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కు లేఖ రాస్తున్నాను. వెన్నుపోటు దినం పెట్టమని డబ్ల్యుహెచ్ఓను కోరుతున్నాం. జగన్ సైతాన్ ను మించిపోతున్నాడు. గొడ్డలిని ఒక చేత్తో, వైసిపి జెండాను మరో చేత్తో పట్టుకుని సమాజానికి ఏం మెసేజ్ ఇద్దామనుకుంటున్నారు..?జగన్ తెనాలికి వెళ్ళడం హాస్యాస్పదం. పహల్గామ లో ఉగ్ర దాడి చేసిన ఉగ్రవాదులు ను కూడా పరామర్శిస్తాడేమో? గంజాయి బ్యాచ్ ను జగన్ పరామర్శించడమేంటి..?

## డ్రగ్స్ దందా చేస్తున్న ఏపీ కానిస్టేబుల్ను అరెస్ట్ చేసిన తెలంగాణ పోలీసులు

హైదరాబాద్

సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు ఆరుగురు డ్రగ్ ముఠా సభ్యులను అరెస్టు చేసారు. తిరుపతికి చెందిన ఒక కానిస్టేబుల్, బాపట్ల జిల్లా అద్దంకి నుంచి హైదరాబాద్లోని కూకట్పల్లి రూ.2 కోట్ల విలువైన డ్రగ్స్ తీసుకొస్తుండగా ఆరుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేసారు. పట్టుబడ్డ కానిస్టేబుల్ నుండి 840 గ్రాముల కొకైన్, ఇతర డ్రగ్స్, నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఓటీ అధికారులు వెల్లడించారు.

తిరుపతికి చెందిన కానిస్టేబుల్ గుణశేఖర్(40), తిరుపతి రూరల్ ప్రాంతానికి చెందిన నిరుద్యోగి ఉన్నం సురేంద్ర(31), బాపట్ల జిల్లా కర్ల పాలెం మండలానికి చెందిన కాంట్రాక్టర్ దొంతి రెడ్డి హరిబాబు రెడ్డి (38), అద్దంకి మండలానికి చెందిన ఫాస్ట్ ఫియాడ్ నిర్వాహకురాలు చెగుడు మెర్సీ మార్గరేట్(34), షేక్ మస్తాన్వలీ(40), దేవరాజు యేసుబాబు(29) కలిసి డ్రగ్స్ దందా చేస్తున్నారు.

# గత ప్రభుత్వంలో గంజాయికి అడ్డాగా తెనాలిని మార్చేశారు

విజయవాడలోని మీడియా సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రినాదెండ్ల మనోహర్

'ఎంతో చరిత్ర కలిగిన... కళల కాణాచిగా ఉన్న తెనాలిని గత వైసీపీ ప్రభుత్వం గంజాయికి అడ్డాగా మార్చేసింది. రెండు గ్యాంగ్ లను సృష్టించి ప్రాంతాలవారీగా గంజాయి అమ్ముకునే హక్కు కల్పించింది. గంజాయి మత్తులో ఈ గ్యాంగ్ లు సృష్టిస్తున్న అరాచకాలకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నార'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెనాలి పర్యటనతో రాద్ధాంతం సృష్టించి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని, సమాజంలో చీలికలు తేవాలని జగన్ చూస్తున్నారని మండిపడ్డారు. గంజాయి మత్తులో అరాచకాలు చేసే రౌడీ షీటర్లను పరామర్శించడానికి జగన్ వస్తున్నారా..? అంటూ సూటిగా ప్రశ్నించారు. శాంతి భద్రతలను కంట్రోల్ చేయాల్సింది పోలీసులేనని, తప్పు చేసిన వారికి కులం ఏమిటిని ప్రశ్నించారు. జగన్ వాస్తవాలు తెలుసుకుని తెనాలిలో పరామర్శకు రావాలని హితవు పలికారు. సోమవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "గంజాయి గ్యాంగ్ ల వల్ల తెనాలి ప్రజలు పడుతున్న ఇబ్బందులు, కష్టాలు తెలుసుకొని జగన్ పరామర్శకు రావాలి. గంజాయి మత్తులో ఆ గ్యాంగులు చేస్తున్న అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. వాళ్లలో వాళ్ల చంపుకోవడంతోపాటు ప్రజలపై దాడులకు పాల్పడుతున్నారు.



ఈదర పూర్ణచంద్ అనే ఆదర్శ రైతు కుమారుడు కార్తీక్ ముంబయిలో సాఫ్ట్వేర్ ఇంజనీర్. గత ఏడాది మే 1వ తేదీన ఆ యువకుడు తెనాలి వచ్చి బైక్ మీద వెళ్తుంటే గంజాయి బ్యాచ్ అడ్డగించి దారుణంగా దాడి చేశారు.

గంజాయి గ్యాంగుల అండతో గత ఎమ్మెల్యే రెచ్చిపోయారు

గంజాయి గ్యాంగ్ లు తన పక్షన ఉన్నాయని గత వైసీపీ శాసనసభ్యుడు ఎంత అహంకారంతో మాట్లాడారో మనందరికి తెలుసు. తెనాలిలో ఎలక్షన్లను ఐదు నిమిషాల్లో ముగిస్తామని, కళ్లు మూసి తెరిచేలోపు మొత్తం పని ముగిస్తామని వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగానే పోలింగ్ బూత్ లో సుధాకర్ అనే ఓటరుపై విచక్షణ లేకుండా దాడి చేశారు. అలజడి సృష్టించాలని చూశారు. అయితే పోలీసులు, ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండటంతో ఆయన ప్లాన్ విఫలమయింది. గంజాయి మత్తులో ఆ గ్యాంగ్ లు ఎంతకైనా తెగిస్తున్నాయి. ఐతానగర్ ఏరియా లో ఇళ్లలోనే గంజాయి పెంచారు. తెనాలి దగ్గర్లో తేలప్రోలు ఉంది. అక్కడ ముస్లిం కుటుంబాలు ఎక్కువ. వారి పిల్లలు స్కూళ్లు, కాలేజీలకి వెళ్ళి రావాలంటే ఐతా నగర్ మీదుగా రాకపోకలు సాగించాలి. తేలప్రోలు ప్రజలు గంజాయి ముఠాలకి భయపడిపోయారు. కొల్లిపర మండలం వల్లభాపురం అనే ఊరు ప్రశాంతంగా ఉండేది. అక్కడా గంజాయి అమ్మి యువతను తప్పుదోవ పట్టించారు.

గంజాయి ముఠాలను పట్టుకోవడానికి వస్తే దాడులు

గంజాయి మూలాలు వెదుకుతూ స్మగ్లర్లను పట్టుకోవడానికి రాష్ట్రానికి వచ్చిన తెలంగాణ పోలీసులపై దాడి చేశారు. అదీ వైసీపీ అరాచక తీరు. వైసీపీ వాళ్ల శాంతి భద్రతలు అంటే లెక్కలేనట్లు వ్యవహరిస్తూ ఎంతోమందిని ఇబ్బందుల పాలు చేస్తున్నారు. గంజాయి నిర్మూలనకు ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించి నిప్పుపెడితే... అటువంటి అధికారులను ట్రాన్స్ ఫర్ చేసిన చరిత్ర గత పాలకులది. ప్రశాంత వాతావరణంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పని చేస్తుంటే... కావాలని లేనిపోని వివాదం సృష్టించి సమాజంలో చీలిక తీసుకురావాలని జగన్ చూస్తున్నారు.గతంలో అమలాపురంలో ఇలాంటి వివాదమే సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. ఇప్పుడు తెనాలిలో కూడా అలాంటి పథకమే రచించారు. జగన్ ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకొని తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలి.

34.81 లక్షల మందికి రేషన్ సరుకులుప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకత ఉండాలనే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా 29,760 రేషన్ దుకాణాల ద్వారా ఇప్పటి వరకు 34.81 లక్షల మందికి రేషన్ సరకులు అందించాం. 3.73 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులకు ఇంటింటికీ వెళ్లి రేషన్ సరకులు ఇచ్చాం. గత ఏడాది ఇదే సమయానికి అప్పటి ప్రభుత్వం 9260 ఎండీయూ వాహనాలతో 25.18 లక్షల మందికి మాత్రమే సరుకులు పంపిణీ చేసింది. వాళ్లతో పోల్చుకుంటే మనం 60 శాతం ఎక్కువగానే ఇచ్చాం. వృద్ధులు, దివ్యాంగులకు ఎవరూ రేషన్ షాపులకు రావాల్సిన అవసరం లేదు. ఈ నెల 5లోగా రేషన్ ఇంటికే ఇవ్వాలని డీలర్లను ఆదేశించాం. కొన్ని చౌక ధరల దుకాణాల వద్ద సర్వర్ సమస్యలు తలెత్తాయని తెలిసి, వెంటనే పరిష్కరించి పంపిణీ కొనసాగించాం. ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి. పనులు మానుకొని రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. కార్డుదారులకు మరింత సౌకర్యం కల్పిస్తూ.. ఏ దుకాణానికైనా వెళ్లి రేషన్ తీసుకునేలా పోర్టబులిటీ తీసుకొచ్చాం. ఇందుకోసం ప్రతి డీలర్‌కు 10 శాతం ఎక్కువగా సరుకులు సరఫరా చేశాం" అన్నారు.

# 3,673 కోట్లతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణం

విజయవాడ, జూన్ 3,

అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 48వ సీఆర్‌డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

జీఏడీ టవర్: రూ. 882 కోట్లతో నిర్మించే ఈ టవర్‌ను ఎన్.సి.సి. దక్కించుకుంది.

హెచ్.ఓ.డి. టవర్-1 ం 2: రూ. 1,487 కోట్లతో నిర్మించే ఈ టవర్ల బాధ్యతను షాపూర్జీ అండ్ పల్లంజీ సంస్థకు అప్పగించారు.

హెచ్.ఓ.డి. టవర్-3 ం 4: రూ. 1,304 కోట్లతో నిర్మించే ఈ టవర్ల నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీ చేపడుతుంది.

ఈ కంపెనీలు త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తాయని మంత్రి నారాయణ చెప్పారు. ప్రజల సౌలభ్యం కోసం, పరిపాలన అంతా ఒకే చోట జరిగేలా ఈ ఐదు టవర్లను నిర్మిస్తున్నారు. 2014?19 మధ్య రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల పనులు కొనసాగుతాయి.

రెండో దశ ల్యాండ్ పూలింగ్: 40 వేల ఎకరాలకు సన్నాహాలు

అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దాదాపు 40,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

భూమి అవసరం దేనికి?

హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం తరహాలో అమరావతిలో 5,000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం.

2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్.

మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా నగరం.

మొత్తంగా, ఈ ప్రాజెక్టులకు సుమారు 10,000 ఎకరాల భూమి అవసరమని మంత్రి తెలిపారు. భూసేకరణ లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమి సేకరించాలా అనే దానిపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గు చూపుతున్నారని, ఇప్పటికే దాదాపు 36,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని మంత్రి వెల్లడించారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం 217 చ.కి.మీ.కే అనుమతి ఉంది. ఈ పరిధిని మరింత పెంచేందుకు అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది విద్య, ఆరోగ్య సంస్థల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని, రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ను కూడా పూర్తి చేసి అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# సైకత శిల్పం ద్వారా హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు

సిద్దిపేటసిద్దిపేట కోమటి చెరువుపై మాజీ మంత్రి హరీష్ రావు సైకత శిల్పం దర్శనమిచ్చింది. హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా సైకత శిల్పం వేయించి పార్టీ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అభిమానాన్ని చాటుకున్నారు. కోమటి చెరువుపై సైకత శిల్పం వద్ద కేక్ కట్ చేసి జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. కెసిఆర్, హరీష్ రావు సైకత శిల్పాలు అందిరిని ఆకట్టుకున్నాయి.

# ఏనుగుల గుంపు పై అధికారుల హెచ్చరికలు

కొమరంభీం ఆసిఫాబాద్‌సిర్పూర్ (టీ) మండలంలోకి ఏనుగుల గుంపు ప్రవేశించే అవకాశం వుందని అధికారులు హెచ్చరించారు. దాంతో భయం భయంగా గ్రామస్తులు వున్నారు. ప్రజలు అప్రమత్తంగా వుండాలని అటవీశాఖ అధికారులు, గ్రామపంచాయతీలు డప్పు చాటింపులు చేయిస్తున్నారు.

# కొండపల్లి రైల్వే స్టేషన్ ని పరిశీలించిన ఎంపి చిన్ని

విజయవాడ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీలో గల రైల్వే స్టేషన్లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మరియు ఎంపీ చిన్ని పరిశీలించారు. విజయవాడ రైల్వే స్టేషన్ రద్దీ దృష్టిలో ఉంచుకొని దగ్గర్లో ఉన్న రైల్వే స్టేషన్లో డెవలప్ చేసే క్రమంలో కొండపల్లి రైల్వే స్టేషన్ లో పరిశీలించారు. అక్కడ ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

# నకిలీ విత్తనాలు ముంచేస్తున్నాయి...

ఏలూరు, జూన్ 3

నకిలీ విత్తనాల వల్ల పంటలు సరిగా పండవు. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. కల్తీ, నకిలీ విత్తనాలు అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ అవసరం.

నకిలీ విత్తనాల వల్ల పంట తెగుళ్లకు గురవుతుంది.



దిగుబడి తగ్గుతుందితెలంగాణతో సహా అనేక రాష్ట్రాలు, కల్తీ విత్తనాల బెడదను ఎదుర్కొంటున్నాయి. ఇది కేవలం వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతీయడం కాదు. అంతకుమించి రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తూ, వారి ఆశలను చెదరగొడుతోంది. రుతుపవనాలు ఆశలు చిగురింపజేసే వేళ, నకిలీ విత్తనాల వ్యాప్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి తీరని నష్టాన్ని కలిగిస్తోంది.నకిలీ విత్తనాల సమస్య లోతుగా పాతుకుపోయింది. రైతులు, మెరుగైన దిగుబడుల ఆకాంక్షతో, లేదా తక్కువ ధరలకు ఆశపడి, మోసపూరిత వ్యాపారుల వలలో పడుతున్నారు. ఈ విత్తనాలు నాణ్యతలేనివి కావడంతో, పంటలు సరిగా పండవు. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు.ఈ సమస్యను అరికట్టేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఉదాహరణకు, తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి నకిలీ విత్తన విక్రేతలపై ఉక్కుపాదం మోపాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కూడా ఉపయోగించాలని ఆదేశించడం, సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, రాష్ట్రాల స్థాయిలో మరింత సమగ్రమైన, నిరంతర, బహుముఖ న్యాయపరమైన కార్యాచరణ అవసరంరాష్ట్రాలు తమ సొంత విత్తన చట్టాలను రూపొందించాలని ఆకాంక్షిస్తున్నప్పటికీ, ప్రస్తుత కేంద్ర విత్తన చట్టం 1966 పరిమితులు గణనీయమైన సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఈ కేంద్ర చట్టం కింద నేరాలకు విధించే శిక్షలు చాలా తక్కువగా (మొదటి నేరానికి ?500 జరిమానా) ఉండటం, అక్రమ వ్యాపారులకు స్వేచ్ఛనిస్తోంది. రాష్ట్రాలు తమ సొంత చట్టాలను తీసుకురావడాన్ని కేంద్రం నిలిపివేయమని సూచించడం కేంద్ర చట్టానికి సవరణలు పెండింగ్‌లో ఉన్నందున, ఒక నియంత్రణపరమైన గందరగోళాన్ని సృష్టిస్తుంది.తెలంగాణ 2017లో తన సొంత చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించింది, అది కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. ఈ అధికార పరిధికి సంబంధించిన గందరగోళం రాష్ట్రాలు తమకు తగిన కఠినమైన శిక్షలను విధించకుండా, స్థానిక సమస్యలను పరిష్కరించడానికి అనుకూలమైన నిబంధనలను అమలు చేయకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మరింత కఠినమైన కేంద్ర చట్టం లేదా రాష్ట్రాలకు తమ సొంత కఠినమైన నిబంధనలను, రైతుల కోసం త్వరితగతిన న్యాయ సహాయాన్ని అందించడానికి అధికారం ఇవ్వడం అత్యవసరం. ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమష్టి సహకార ప్రయత్నం అవసరం, ప్రతి శాఖకు నిర్దిష్ట కీలక బాధ్యతలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ ఈ పోరాటంలో అగ్రస్థానంలో నిలుస్తుంది. మార్కెట్‌లో విక్రయించే అన్ని విత్తనాలకు కఠినమైన పరీక్షలు ధృవీకరణ ప్రక్రియలను అమలు చేయాలి. తెలంగాణ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల నాణ్యత నియంత్రణ విభాగాలు ప్రయోగశాలల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాలి. లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే విత్తనాలను విక్రయించేలా చూసుకోవాలి. వారి స్టాకులు ప్రామాణికత నాణ్యత కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, నిజమైన విత్తనాలను గుర్తించడం, గుర్తింపు పొందిన డీలర్ల నుండి కొనుగోలు చేయడం, బిల్లులు అడగడం విత్తన ప్యాకెట్లను సాక్ష్యంగా ఉంచుకోవడం గురించి రైతులకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన నిరంతర కార్యక్రమాలను నిర్వహించాలి. వ్యవసాయ పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను నియమించి, విత్తన రిటైల్ అవుట్‌లెట్లు వ్యక్తిగత విక్రేతలను పర్యవేక్షించాలి, ఉల్లంఘనలపై తక్షణమే చర్య తీసుకోవాలి. తయారీదారుల నుండి రైతుల వరకు విత్తనాల మూలాన్ని కదలికను ట్రాక్ చేయడానికి వ్యవస్థలను అమలు చేయాలి, ఉదాహరణకు బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు.రెవెన్యూ శాఖ విత్తన నాణ్యతలో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ల ద్వారా కీలకమైన సహాయక పాత్ర పోషిస్తుంది. జిల్లా కలెక్టర్లు, పరిపాలనా అధిపతులుగా, వ్యవసాయ పోలీసు శాఖల మధ్య ప్రయత్నాలను సమన్వయం చేయడంలో, సంయుక్త టాస్క్‌ఫోర్స్‌లు సమర్థవంతంగా పనిచేసేలా చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలను కార్యరూపం దాల్చడంలో కీలక పాత్ర పోషిస్తారు.ఖచ్చితమైన భూ రికార్డులు రైతు డేటాబేస్‌లను నిర్వహించడం వల్ల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకోవచ్చు. నేరస్థులపై ఖఠిన చట్టం వంటి చట్టాలను అమలు చేయడంలో, చట్ట అమలు సంస్థలతో సమన్వయం చేసుకోవడం ద్వారా న్యాయ ప్రక్రియను సులభతరం చేయాలి.పోలీసు శాఖ అక్రమ వ్యాపారంపై చర్యలు అమలు చేసే విభాగం. నకిలీ విత్తనాలు రాష్ట్ర సరిహద్దుల గుండా అక్రమంగా రవాణా అవుతున్నట్లు నివేదికలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రల నుండి ఇలాంటి ప్రవాహాన్ని నిరోధించడానికి రాష్ట్ర సరిహద్దుల్లో నిఘాను పెంచాలి. అంతర్-రాష్ట్ర అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను ఛేదించడానికి ఇతర రాష్ట్రాల పోలీసు విభాగాలతో సమన్వయం అవసరం. కేసులు త్వరగా నమోదు అయ్యేలా చూసుకోవాలి దర్యాప్తులు సమగ్రంగా జరిగి, నేరాలకు శిక్షలు పడేలా చూడాలి.

నకిలీ విత్తనాలను ఎలా అరికట్టాలి

జైలు శిక్ష గణనీయమైన జరిమానాలతో సహా కఠినమైన శిక్షలను విధించడానికి కేంద్ర విత్తన చట్టానికి తక్షణ సవరణల కోసం రాష్ట్రాలు ఒత్తిడి చేయాలి, లేదా రాష్ట్రాలకు సమర్థవంతంగా చట్టాలు చేయడానికి మరింత స్వయంప్రతిపత్తి కల్పించాలి. వ్యవస్థాపరమైన చట్టపరమైన సంస్కరణలు అత్యవసరం. విత్తన ధృవీకరణను తప్పనిసరి పారదర్శక ప్రక్రియగా మార్చాలి. స్పష్టమైన లేబుల్స్, ఖీఖీ కోడ్‌లు ఉండాలి. వీటి ద్వారా ధృవీకరణ వివరాలు, విత్తన మూలం, నాణ్యత హామీని తనిఖీ చేయడానికి వీలు కల్పించాలి.తయారీదారుల నుండి రైతుల వరకు విత్తన విక్రయాలను ట్రాక్ చేయడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను అమలు చేయాలి. ఇది అన్ని విత్తన లావాదేవీలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. ప్రతి విత్తన ప్యాకెట్‌పై ప్రత్యేక ఖీఖీ కోడ్ ఉండాలి, దీనిని స్కాన్ చేయడం ద్వారా రైతులు విత్తనం యొక్క పూర్తి సమాచారం (తయారీదారు, బ్యాచ్ నంబర్, ధృవీకరణ, గడువు తేదీ) పొందగలిగేలా చేయాలి.

స్థానిక భాషల్లో, మీడియా, రైతు ఉత్పత్తి సంస్థలు ఉపయోగించి విస్తృతమైన, ఏడాది పొడవునా అవగాహన కార్యక్రమాలను ప్రారంభించాలి. నిజమైన విత్తనాలను ఎలా గుర్తించాలి, లేబుల్‌లను ఎలా చదవాలి, కొనుగోలు రసీదులు ఖాళీ ప్యాకెట్‌లను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించాలి. ఖీఖీ కోడ్‌లను ఉపయోగించి విత్తనాల ప్రామాణికతను ఎలా తనిఖీ చేయాలో వారికి శిక్షణ ఇవ్వాలి. అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి అంకితమైన హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలి.జిల్లా, మండల స్థాయిలో వ్యవసాయ, పోలీసు రెవెన్యూ అధికారులతో కూడిన ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌లను శాశ్వతంగా ఏర్పాటు చేయాలి. వారికి స్పష్టమైన ఆదేశాలు జవాబుదారీతనాన్ని ఇవ్వాలి. సీనియర్ అధికారులచే క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించడం చాలా ముఖ్యం. గ్రామ స్థాయి కమిటీలు, రైతు సంఘాలను విత్తన నాణ్యతను పర్యవేక్షించడంలో అక్రమాలను నివేదించడంలో భాగస్వామ్యం చేయాలి. రైతులు ప్రభుత్వ ఏజెన్సీల మధ్య నమ్మకాన్ని పెంపొందించాలి. అధిక-నాణ్యత, నాణ్యమైన విత్తనాల నిరంతర లభ్యతను నిర్ధారించడానికి చట్టబద్ధమైన విత్తన కంపెనీలకు ప్రోత్సాహకాలు మద్దతును అందించాలి, తద్వారా చౌకైన, నకిలీ ప్రత్యామ్నాయాలకు డిమాండ్‌ను తగ్గించవచ్చు.నకిలీ కల్తీ విత్తనాలకు వ్యతిరేకంగా పోరాటం రాష్ట్రాల వ్యవసాయ భవిష్యత్తు కోసం చేసే పోరాటం. దీనికి అచంచలమైన నిబద్ధత, అంతర్-విభాగాల సహకారం, రైతుల నుండి చురుకైన భాగస్వామ్యం అవసరం. అప్పుడే రాష్ట్రాలలో నాటిన ప్రతి విత్తనం రైతు ఆశలకు ప్రతీకగా నిలుస్తుంది, మోసానికి తావుండదు.

# ఇక బెంగళూర్ ప్రయాణం ఈజీ

అనంతపురం, జూన్ 3,

అనంతపురం వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. అనంతపురం వాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది. అనంతపురం - బెంగళూరు మెము రైలు ప్రారంభం కానుంది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జూన్ 4వ తేదీ అనంతపురం - బెంగళూరు మెము రైలు ప్రారంభం కానుంది. జూన్ నాలుగో తేదీ మధ్యాహ్నం ఒంటి గంటా 30 నిమిషాలకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జెండా ఊపి అనంతపురం - బెంగళూరు మెము రైలు ప్రారంభించనున్నారు. అయితే ప్రస్తుతం ఈ మెము రైలు శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం-బెంగళూరు మధ్య నడుస్తోంది. అయితే అనంతపురం వరకూ ఈ మెము రైలును పొడిగించాలని ఎన్నో ఏళ్ల నుంచి స్థానికులు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మెము రైలు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. దీంతో స్పందించిన రైల్వేశాఖ పుట్టపర్తి - బెంగళూరు మెము రైలును అనంతపురం వరకు పొడిగించింది. అనంతపురం నుంచి బెంగళూరుకు నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు. హైదరాబాద్ మహానగరంతో పోలిస్తే.. అనంతపురం వాసులకు బెంగళూరు దగ్గరగా ఉంటుంది. దీంతో ఉద్యోగాల కోసం విద్యార్థులు, ఉపాధి కోసం కూలీలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనంతపురం నుంచి బెంగళూరుకు రాకపోకలు సాగిస్తుంటారు.అయితే అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లాలంటే హైదరాబాద్, ముంబై, కాచిగూడ, విజయవాడ నుంచి వచ్చే రైళ్లల్లో ప్రయాణించాల్సి ఉంటుంది. అయితే రిజర్వేషన్లలో సీట్లు నిండిపోవటంతో అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లాలంటే స్థానికులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇక బస్సులలో వెళ్లాలంటే ఛార్జీల భారం. ఈ నేపథ్యంలో మెము రైలు అందుబాటులోకి వస్తే తక్కువ ఛార్జీతోనే బెంగళూరు వెళ్ళొచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ప్రారంభం కానున్న అనంతపురం - బెంగళూరు మెము రైలులో అనంతపురం నుంచి బెంగళూరుకు ఛార్జీ రూ.50 ఉండొచ్చని తెలిసింది. దీంతో తక్కువ ఛార్జీతోనే బెంగళూరు వెళ్లొచ్చని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు 66559 నంబరుతో మెము రైలు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వేస్టేషన్ నుంచి ఉదయం 8.35 గంటలకు బయల్దేరుతుంది. ఈ రైలు మధ్యాహ్నం 12.23 గంటలకు పుట్టపర్తికి చేరుకుంటుంది. ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 1.05కు, అనంతపురం రైల్వేస్టేషన్‌కు 1.55 గంటలకు చేరుకుంటుంది. అనంతరం తిరుగు ప్రయాణంలో 66560 నంబరుతో అనంతపురం - బెంగళూరు మెము రైలు బయల్దేరనుంది. ప్రతి రోజూ మధ్యాహ్నం 2.10 గంటలకు అనంతపురం రైల్వేస్టేషన్‌లో బయలుదేరి.. ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 3.00 గంటలకు చేరుకుంటుంది. సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 3.50కు చేరుకుంటుంది. అలాగే రాత్రి 7.50 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుందని రైల్వేశాఖ అధికారులు వెల్లడించారు.మరోవైపు అనంతపురం - బెంగళూరు - అనంతపురం మెము రైలు పుట్టపర్తి, సోమేశ్వర, విదురాశ్వర్థం, కొత్తచెరువు రైల్వేస్టేషన్, బాసంపల్లె, చిగిచెర్ల, జంగాలపల్లె, ప్రసన్నాయపల్లె స్టేషన్లలో ఆగుతుంది.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

కాకినాడ

తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వాడిశలేరు గ్రామం హైవే లో జరిగిన రోడ్డు ప్రమాదం ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా కవల గొయ్యి గ్రామానికి చెందిన రెండు కుటుంబ లు సోమవారం కాకినాడ బీచ్ కి వెళ్లి తిరిగి వస్తున్న సమయం లో వాడిశలేరు హైవేరోడ్డు లో ఆగి ఉన్న లారీ ని డీకొట్టడం తో ప్రమాదం జరిగింది. ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక ఐదేళ్ల చిన్నారి వుంది. గాయాపడిని ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు.

మృతులు రేలంగి శివన్నారాయణ, రేలంగి దేవి లలిత, రేలంగి వర్షిత, తీగిరెడ్డి శివ తీగ రెడ్డి సాన్వి .

# కార్మికులే మార్కెట్లకు పునాది...

జమ్మికుంట

మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకొస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని, ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు. దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు, వారు అడిగిన వాటికి అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే..

రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత, చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సెక్రెటరీ, హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు, కాటన్ మిల్ అసోసియేషన్,మాజీ అధ్యక్షులు,జమ్మికుంట పట్టణ,మండల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# రాష్ట్రంలో 80 ఎకరాల్లో ఎకో టౌన్

**జపాన్ "కితాక్యూషూ సిటీ" స్ఫూర్తితో అభివృద్ధి**

**ఏడాదిన్నరలో తెలంగాణకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

భావితరాల అవసరాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా జపాన్ లోని "కితాక్యూషూ సిటీ" స్ఫూర్తితో రాష్ట్రంలో 80 ఎకరాల్లో ఎకో టౌన్ ను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. తెలంగాణ, కితాక్యూషూ నగరం మధ్య కుదిరిన పరస్పర సహకార ఒప్పందం ఇందుకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. సోమవారం టీహబ్ లో "ఫ్రం కితాక్యూషూ టూ తెలంగాణ: కేటలైసింగ్ సస్టైనబుల్ ఇండస్ట్రియల్ గ్రోత్(ఈతీనీఎ ఐతిబిజీఎిఎబీబష్త్రబీ బినీ ఎవశ్రీజీనిణజీనిజీ: అజీబిజీశ్రీఎబతినిణ వాబీబబిజీతినిజీఎశ్రీవ ఎనిటబీబబితీతిజీశ్రీ ఉతీనీలిబిష్త్ర)" అనే అంశంపై సోమవారం

రాష్ట్ర ప్రభుత్వం,

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) సంయుక్తంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

"తెలంగాణ రైజింగ్ 2047" అనే లక్ష్యంతో అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా మార్చాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రానికి సుమారు రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. మైక్రోసాఫ్ట్, అమెజాన్ లాంటి అనేక అంతర్జాతీయ స్థాయి కంపెనీలు హైదరాబాద్ లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జపాన్ కంపెనీలు మరిన్ని పెట్టుబడులు పెట్టేలా ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన 50 మంది యువతకు జపాన్ లో ఉపాధి అవకాశాలు లభించాయని, మరింత మందికి దక్కేలా టాంకాం లాంటి ప్రభుత్వ సంస్థల ద్వారా జపనీస్ భాషను నేర్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో నెట్ జీరో లక్ష్యాలు, రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్, సర్క్యులర్ ఎకానమీ, క్లీన్ టెక్నాలజీస్, డిజిటల్ ఇన్నోవేషన్ తదితర అంశాల్లో కితాక్యూషూ నగరంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఫ్యూచర్ సిటీని పర్యావరణహితంగా తీర్చి దిద్దేందుకు ఇండస్ట్రియల్ జోన్స్ ఏర్పాటు, జీరో వేస్ట్ డిజైన్, అత్యాధునికవాటర్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్ పద్ధతులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.

# విలవిలలాడుతున్న సోమశిల చేప

నెల్లూరు, జూన్ 3,

సోమశిల చేప విలవిలలాడుతోంది. చేపల వేట నిషేధ సమయంలోనూ అక్రమంగా చేపల వేట యథేచ్ఛగా కొనసాగుతుండటంతో నిజమైన మత్స్యకారుల ఉపాధికి గండి పడుతోంది. సైజు రాకుండానే చేపలను అక్రమ వేటగాళ్లు ఊడ్చేస్తుండటంతో మత్య సంపద ఖాళీ అవుతోంది. అలివి గాని చేపలవేటతో ఎదుగుదల లేకుండానే చేప పిల్ల బయటపడి ఎండిపోతోంది. నిషేధిత వలతో సోమశిల లో సైజుకు రాని చిన్న పిల్ల చేపలను సైతం ఊడ్చి వేస్తున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల నుండి ఒంటిమిట్ట, గోపవరం, అట్లూరు మండలాల పరిధిలోని సోమశిల బ్యాక్ వాటర్ లో యథేచ్ఛగా చేపల వేట సాగుతున్నా.. వాహనాల్లో చేపలను తరలిస్తున్నా అటు మత్స్యశాఖ అధికారులు కానీ ఇటు అటవీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేపల మాఫియాకు అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. చేపల వ్యాపారులు కొందరు మాఫియాను తలపిస్తూ రోజుకు లక్షలాది రూపాయల మత్స్య సంపదను తోడేస్తున్నారు. 30 నుంచి 40 మందికి లైసెన్సులు ఉన్నట్టు తెలుస్తున్నా సోమశిల వెనక జలాల్లో వందల సంఖ్యలో వేటగాళ్లు జాతరను తలపించేలా చేపలవేట సాగిస్తున్నారు. రిజర్వు ఫారెస్ట్ లో కి వెళ్లేందుకు అనుమతులు లేకున్నా వాహనాలు వెళుతూనే ఉన్నాయి. కోస్తా ప్రాంతం నుంచి వచ్చిన వేటగాళ్లు చేపలు వేటాడితే ఆ చేపలను వ్యాపారుల వాహనాల్లో బయటకు తరలిస్తున్నారు. సోమశిల బ్యాక్ వాటర్స్ లో చేపల మాఫియా పిల్ల,పెద్ద చేపలన్న తేడా లేకుండా వూడ్చేస్తోంది చేపల వేటలో ఆరితేరి, అనుభవం కలిగిన కోస్తా జిల్లాలోని కాకినాడ,తుని తదితర ప్రాంతాల వేటగాళ్ళను తీసుకొచ్చి మరీ మాఫియా చేపలవేట సాగిస్తోంది. అలివి వల వినియోగంపై నిషేధం ఉన్నప్పటికీ, వీటితోనే వేటాడుతుండడంతో సైజుకు రాని చిన్న చేపలు, ఎదుగుదల లో ఉండే చేపలు సైతం బయట పడుతున్నాయయి. ఈ కారణంగా చేపలు పెద్దవి కాకుండా మత్స్య సంపదకు గండి కొడుతున్నారు . నలుసు లాంటి చేపలు అయితే కుప్పలు కుప్పలుగా పడేయడం, చిన్న చేపలను ఎండవేసి టన్నుల కొద్దీ అమ్ముకోవడం జరుగుతుంది.

చేపలు పట్టే వారికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇచ్చే లైసెన్స్ లు జిల్లాలో 30 నుంచి 40 మందికి మాత్రమే ఉండగా వాటిని అడ్డుగా పెట్టుకుని వందల మందితో చేపల వేట కొనసాగిస్తున్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకం 20 వేల రూపాయలు కోస్తా ప్రాంతంలో మత్స్య కారులు తీసుకుంటూ ఇక్కడికి వచ్చి చేపలు పట్టడం జరుగుతుంది. జిల్లాలో ఉండే లైసెన్స్ లు కూడా చాలా మటుకు ఫోటోలు ఒకరివి ఉంటే మరొకరి పేరు తో లైసెన్స్ ఉంటుందని సమాచారం. ఈ రకంగానూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఒక అధికారి వీటిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడంతో తో కొందరు మళ్ళీ లైసెన్స్ లు కోర్టు ద్వారా తీసుకున్నట్లు సమాచారంచేపల మాఫియా దాటికి అసలైన మత్స్యకారులు నానా కష్టాలు పడుతున్నారు. సోమశిల లో చేపలు ఎదిగితే అవి వర్షాకాలంలో సగిలేరు. పెన్నా నదులు ప్రవహించేటప్పుడు నీటికి ఎదురెక్కి వస్తాయి. దీంతో వీటి ప్రాంతాల పరివాహ ప్రాంత అడుగుల్లో మత్స్యకారులు వేటకు వెళ్ళి జీవనం సాగిస్తుంటారు. ప్రస్తుతం ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడంతో చివరకు కూలీ పనులకు వెళుతున్నారు. సోమశిల బ్యాక్ వాటర్ లోని గోపవరం ,అట్లూరు , ఒంటిమిట్ట ,నందలూరు మండలాల్లో పెద్ద ఎత్తున చేపల వేట సాగుతోంది, గోపవరం మండలం లోని గట్టుపల్లి ,బ్రాహ్మణ ,ప్రాంతాలు అట్లూరు మండలంలోని బ్యాక్ వాటర్ ప్రాంతంలో చేపల మాఫియా కూలీలను తిష్ట వేయించి వేటాడిస్తోంది. ఒంటిమిట్ట మండలంలోని వెనుక జలాల్లో కూడా ఈ వేట ఎదేచ్ఛగా జరుగుతున్నా సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రెండు వారాల క్రితం గోపవరం మండలంలో చేపలతో వెళుతున్న ఒక వాహనాన్ని ఫారెస్ట్ అధికారులు పట్టుకుని ఫిషరీస్ శాఖకు అప్పజెప్పారు. అంతేకాదు నెల్లూరు రోడ్డు లో రెండు చోట్ల చెక్ పోస్టులు ఉన్నా కూడా ఈ చేపల వాహనాలు తిరుగుతూ ఉండడం గమనార్హం. చేపల మాఫియా రోజూ టన్ను పెద్ద సైజు చేపలు వేటాడితే చిన్న చేపలు మరో టన్ను వరకు వేటాడుతున్నారు. ఇవి రెండు లక్షల రూపాయలు మేరకు విలువ చేస్తాయని చెప్పుకొస్తున్నారు .పెద్ద చేపలను కడప, కేరళకు, కలకత్తా లకు తరలిస్తుండగా ఎండు చేపలను అక్కడే ఎండబెట్టి విజయవాడకు తరలిస్తున్నారు. ఒక కేజీ ఎండు చేపలు రూ.130 ప్రకారం పచ్చి చేపలు అయితే 70 నుంచి 80 రూపాయలు వరకు వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా అడ్డూఅదుపు లేకుండా వేట సాగిస్తుండడంతో సోమశిల మత్స్య సంపద మటుమాయం అయ్యే పరిస్థితి నెలకొంది. రిజర్వ్ ఫారెస్ట్ లోకి అనుమతి కుండా ఎవరూ ప్రవేశించకూడదు .అంతే కాదు రెవెన్యూ ఫారెస్ట్ లోకి కూడా అనుమతి లేకుండా వాహనాలకు ప్రవేసించ కూడదు. అయితే రిజర్వుపారెస్ట్ నుంచే చేపల వాహనాలు తిరుగుతున్నా వాటిని అదుపు చేయడంలో ఫారెస్ట్ అధికారులు విఫలమౌతున్నారు. గతంలో చేపల వేట మాటున ఎర్రచందనం తరలిస్తూ పట్టుబడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. చేపల రవాణా పేరుతో ఇప్పుడు కూడా వాహనాలు, వేటగాళ్లు తిరుగుతూ ఉండడంతో ఎర్రచందనం రక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారింది.

# దక్షిణాది సినీ ప్రపంచంలో తనదైన ముద్ర వేసుకున్న గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ సంగీత ప్రపంచంలో ఆయనకు ముందు తర్వాత అనేంతగా తెలుగుతో పాటు దక్షిణాది సినీ ప్రపంచంలో తనదైన ముద్ర వేసారు. ఎస్పీ బాలు విషయానికొస్తే.. ఆయన గొంతులో ఓంకార నాదాలు సందానమై నిలిచాయి. ఆయన పాట శ్రోతలకు పంచామృతం. ఆయన గానం స్వరరాగ నాదామృతం. దివిలో తిరగాడే గంధర్వులు భువికి దిగి వచ్చి పాడినట్లుగా ఉంటుందా గాత్రం. ఎస్పి బాలసుబ్రహ్మణ్యం నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడాడు. అతడి పూర్తి పేరు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం. బాలసుబ్రహ్మణ్యం 1946, జూన్ 4 న నెల్లూరు జిల్లా కోనేటమ్మపేట గ్రామంలో సాంప్రదాయ శైవ తెలుగు బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు జన్మించాడు. అతన్ని ఎస్పీబీ అని కూడా పిలవడం కద్దు. అభిమానులు ఆయనను ముద్దుగా బాలు అని పిలుస్తారు. 1966 లో పద్మనాభం నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న చిత్రంతో సినీ గాయకుడిగా అతని ప్రస్థానం ప్రారంభమైంది. తర్వాత మరిన్ని అవకాశాలు తలుపు తట్టాయి. మొదట్లో ఎక్కువగా తెలుగు, తమిళ చిత్రాల్లో పాటలు పాడే అవకాశాలు వచ్చాయి. చాలా మంది నటులకు వారి హావభావాలకు, నటనా శైలికి అనుగుణంగా పాటలు పాడేవాడు. 1969 లో మొదటిసారిగా నటుడిగా కనిపించిన ఈయన తర్వాత కొన్ని అతిథి పాత్రల్లో నటించాడు. తర్వాత అనేక తమిళ, తెలుగు చిత్రాల్లో సహాయ పాత్రలు పోషించాడు. ప్రేమ (1989), ప్రేమికుడు (1994), పవిత్రబంధం (1996), ఆరో ప్రాణం (1997), రక్షకుడు (1997), దీర్ఘ సుమంగళీ భవ (1998) మొదలైనవి ఆయన నటించిన కొన్ని సినిమాలు. బాలు డబ్బింగ్ ఆర్టిస్టుగా అనేకమంది కళాకారులకు గాత్రదానం చేశాడు. కమల్ హాసన్, రజనీకాంత్, సల్మాన్ ఖాన్, విష్ణువర్ధన్, జెమిని గణేశన్, గిరీష్ కర్నాడ్, అర్జున్, నగేష్, రఘువరన్ లాంటి వాళ్ళకి గాత్రదానం చేసాడు. సినిమాల్లోనే కాక టి.వి రంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీ గాయకులను పరిచయం చేశాడు. ఇవి కాకుండా ఈటీవీలో ప్రసారమైన స్వరాభిషేకం లాంటి కార్యక్రమాల్లో తన గానాన్ని వినిపించాడు. అతను కేంద్ర ప్రభుత్వం నుండి 2001 లో పద్మశ్రీ పురస్కారాన్ని, 2011 లో పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 25 సార్లు వివిధ విభాగాల్లో నంది పురస్కారం అందుకున్నాడు. ఇంకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రప్రభుత్వాల నుంచి కూడా పలు పురస్కారాలు అందుకున్నారు. భారతీయ భాషల్లో ఆయన సుమారు 40 వేలకు పైగా పాటలు పాడాడు. అత్యధిక పాటలు రికార్డు చేసిన గాయకుడిగా ఆయన పేరిట ఒక రికార్డు ఉంది. ఆయన సుదీర్ఘ ప్రస్థానంలో 6 జాతీయ పురస్కారాలు, 6 ఫిల్మ్ ఫేర్ దక్షిణాది పురస్కారాలు, ఒక ఫిల్మ్ ఫేర్ పురస్కారం అందుకున్నాడు. 1979 లో వచ్చిన సంగీత ప్రధానమైన శంకరాభరణం చిత్రానికి ఆయనకు జాతీయ పురస్కారం లభించింది. రెండు సంవత్సరాల తర్వాత ఆయనకు 1981 లో బాలీవుడ్ లో ప్రవేశించి ఏక్ దూజే కేలియే చిత్రానికి గాను రెండోసారి పురస్కారాన్ని అందుకున్నాడు. తర్వాత సాగర సంగమం (1983), రుద్రవీణ (1988) చిత్రాలకు జాతీయ పురస్కారాలు అందుకున్నాడు. 25 సార్లు ఉత్తమ గాయకుడిగా, ఉత్తమ సంగీత దర్శకుడిగా, ఉత్తమ డబ్బింగ్ ఆర్టిస్టుగా, ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారాలు అందుకున్నాడు. ఇంకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రప్రభుత్వాల నుంచి కూడా పలు పురస్కారాలు అందుకున్నాడు 2020 ఆగస్టు 5 న ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తనకు కోవిడ్-19 వ్యాధి సోకినట్టు ప్రకటించాడు. చికిత్స నిమిత్తం చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చేరాడు. ఆ తరువాత కరోనా తగ్గినప్పటికీ ఇతర శ్వాసకోశ సమస్యలు ఏర్పడి ఆరోగ్యం విషమించడంతో ఎక్మో, వెంటిలేటర్ సాయంతో చికిత్స కొనసాగించారు. 2020 సెప్టెంబరు 25 న మధ్యాహ్నం 1.04 లకు బాలు తుదిశ్వాస విడిచాడు. 2020 సెప్టెంబరు 26న తిరువళ్ళూరు జిల్లాలోని రెడ్ హిల్స్, తామరపాకం లోని ఆయన వ్యవసాయం క్షేత్రంలో తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో అంత్యక్రియలు జరిగాయి. 2021లోమరణానంతరం కేంద్ర ప్రభుత్వం బాలుకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

# కార్పొరేట్ స్టైల్ లో సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్

విజయవాడ, జూన్ 3, (

విజయవాడలో కొత్తగా నిర్మించిన సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా ప్రారంభమైంది. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ మోడల్ పోలీస్ స్టేషన్గా రికార్డు సృష్టించిందని.. ఇది కార్పొరేట్ ఆఫీస్లా ఉందన్నారు. ఈ పోలీస్ స్టేషన్ను 320 గజాల స్థలంలో రూ. 2 కోట్లతో నిర్మించామని.. రాష్ట్రంలోనే జిమ్ కలిగిన మొట్టమొదటి పోలీస్ స్టేషన్ ఇదే అన్నారు. మహిళలకు, పిల్లలకు సౌకర్యంగా ఉండేలా దీనిని నిర్మించామని.. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 200 కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచడానికి ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ఉపయోగించామని.. సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థుల ఆటకట్టిస్తున్నారని ప్రశంసించారు. ఎలాంటి నేరం జరిగినా వెంటనే నిందితులను పోలీసులు పట్టుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందన్నారు హోం మంత్రి అనిత. తెనాలిలో రౌడీ షీటర్ల ఘటనపై కూడా స్పందించారు. 'శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులదే.. తప్పు చేసిన వారికి కులం ఏంటి మతం ఏంటి' అన్నారు. 'పోలీసులపై దాడి చేసేవారికి కూడా రాజకీయ రంగు పులమడం సరికాదు.. గత జగన్ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే రెక్కలు విరిచి కొట్టారు' అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అమరావతికి వెళ్తే రాళ్లు విసిరి భావ స్వేచ్ఛ ప్రకటన అని అన్నారని.. . టీడీపీ ఆఫీసుపై దాడి చేస్తే తమ కార్యకర్తలకు బీపీ వచ్చిందని జగన్ అనలేదా అని గతంలో చేసిన కామెంట్స్ను ప్రస్తావించారు. తాము పరదాలు కట్టుకునో, దాక్కుని వెళ్లడం లేదని.. ప్రజలతో, ప్రజల మధ్య తిరుగుతున్నామన్నారు హోంమంత్రి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు లేవన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీస్ శాఖ సీఎం, హోం మంత్రి చేతుల్లో లేదని.. సజ్జల కనుసన్నల్లోనే నడిచిందన్నారు అనిత. తాము పోలీసులకు చట్టపరంగా పని చేసే స్వేచ్ఛను ఇచ్చామని.. వైఎస్సార్సీపీ సిగ్గు లేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులను అరెస్టు చేస్తూ ప్రజలకు రక్షణ కల్పి?స్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గంజాయి రవాణా చాలా వరకు తగ్గిందని.. ఒడిశా నుంచి కొంత రవాణా జరుగుతోందన్నారు. అలాగే జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేలో పోలీసులు సైతం పాల్గొంటారన్నారు.'విజయవాడ సత్యనారాయణపురంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ను డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బోండా ఉమమహేశ్వరరావుగారితో కలిసి ప్రారంభించడం జరిగింది. అత్యాధునిక సౌకర్యాలతో పాటు ఫ్రెండ్లీ పోలీసింగ్ అన్న పదానికి అర్థం చెప్పేలా పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు పోలీస్ స్టేషన్ లోనే యోగా, జిమ్ రూములు నిర్మించడం జరిగింది. మహిళలు ఫిర్యాదు చేయడానికివచ్చిన సమయంలో వారి పిల్లల కోసం ప్లే జోన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ ను మోడల్ పోలీస్ స్టేషన్ గా తీర్చిదిద్దేలా కృషి చేసిన అధికారులకు నా అభినందనలు' అంటూ ట్వీట్ చేశారు.

# సంచలనాలు బయటపెట్టిన వైసిపి మాజీ ఎమ్మెల్యే!

గుంటూరు, జూన్ 3,

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్. దూకుడు కలిగిన నేతలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. అనవసరంగా దూషించి.. వ్యక్తిగత ప్రతిష్టను మంటగలిపిన నేతలను వెంటాడుతోంది కూటమి. అయితే ఆ పార్టీ సీనియర్ల జోలికి మాత్రం వెళ్లడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ మంత్రులుగా ఉన్నారు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ వంటి నేతలు. వారి విషయంలో కూటమి ఎటువంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కానీ కీలక పదవులు అంటూ వెలగబెట్టకపోయినా.. తమ నోటి దూకుడుతో లేనిపోని కష్టాలు తెచ్చుకున్న వారు ఉన్నారు. అటువంటి వారిలో వల్లభనేని వంశీ మోహన్, పోసాని కృష్ణ మురళి, బోరుగడ్డ అనిల్ కుమార్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది నేతలు ఉన్నారు. అయితే ఇప్పుడు తాజాగా మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అయితే తనలో ఉన్న ఆవేదనను వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి జరిగింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై సమగ్ర దర్యాప్తు ప్రారంభం అయింది. అయితే ఈ కేసులో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 127 వ నిందితుడిగా చూపారు పోలీసులు. అయితే ఆయన ఇటీవల విచారణకు హాజరయ్యారు. అయితే నాడు టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి తప్పు అని విచారణలో ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. తనకు ఈ ఘటనతో అసలు సంబంధం లేదని.. కేవలం వారు నిరసన తెలిపేందుకు వెళ్తామని చెప్పారని.. నాటి సంగతులను విచారణ అధికారుల ఎదుట బయటపెట్టినట్లు సమాచారం. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి ట్రాక్ రికార్డ్ చూస్తే మాత్రం ఆయన ఇటువంటి చర్యలకు దూరంగా ఉంటారని తెలుస్తోంది. 2014 నుంచి 2019 మధ్య మంగళగిరి నియోజకవర్గానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఉండేవారు ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయత కలిగిన నేతగా కూడా గుర్తింపు పొందారు. అప్పటి టిడిపి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా నిత్యం న్యాయస్థానాలను ఆశ్రయించేవారు. ఒక విధంగా చెప్పాలంటే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆళ్ల రామకృష్ణారెడ్డికి మంత్రి పదవి ఇస్తారని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే గత ఐదేళ్లలో ఆళ్ల రామకృష్ణారెడ్డి మిగతా నేతల మాదిరిగా రాజకీయ ప్రత్యర్థులను దూషించలేదు. పురుష పదజాలాలు వాడలేదు. కానీ ఇప్పుడు టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి ఆయన మెడకు చుట్టుకుంటోంది. అది అసలు తనకు సంబంధం లేని విషయమని.. నాడు వద్దని వారించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు ఆళ్ళ రామకృష్ణారెడ్డి2024 ఎన్నికల్లో మంగళగిరి నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించారు జగన్మోహన్ రెడ్డి. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన షర్మిల నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ అక్కడ కొద్ది రోజులు కూడా ఉండలేకపోయారు. తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత సైలెంట్ అయ్యారు. ఇప్పుడు ఏ నియోజకవర్గ బాధ్యతలను కూడా ఆయనకు అప్పగించలేదు. దీంతో తీవ్ర ఆవేదనతో ఉన్న ఆళ్ళ రామకృష్ణారెడ్డి టిడిపి కార్యాలయం పై దాడికి సంబంధించి తన మనసులో ఉన్న విషయాలను విచారణ అధికారుల ఎదుట బయట పెట్టినట్లు సమాచారం. మరి ఈ కేసులో తదుపరి చర్యలు ఎలా ఉంటాయో చూడాలి.

===================

# పరవాడలో లారీ బీభత్సం

విశాఖపట్నం జూన్ 3,

పరవాడ మండల పరిధిలో లారీ బీభత్సం సృష్టించింది. గాజువాక అనకాపల్లి రహ దారిపై లంకెలపాలెం సిగ్నల్స్ వద్ద అదుపు తప్పిన ఏపీ 39 యూసి 4551 బొగ్గు లారీ ఒక్క సారిగా సిగ్నల్స్ పైకి దూసుకు వచ్చింది ఈ ప్రమాదంలో ఓ ఆటో,కారు పూర్తిగా ధ్వంసం కాగా ఇద్దరు గాయపడ్డారు ప్రమాదంలో మరో కారు ధ్వంసమైంది సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనస్థలానికి చేరుకున్నారు లారీ డ్రైవర్ పరారయ్యాడు,డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు లారీలో వున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ప్రమాదానికి గల కారణాలను పోలీసులు గుర్తించే పనిలో ఉన్నారు వాహన దారుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా రాక పోకలను పునరుద్ధరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ విధానంపై కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం ఫైర్

హైదరాబాద్ జూన్ 3,

కాంగ్రెస్ బిజెపి పార్టీల ఫ్లెక్సీలని తొలగించని అధికారులు బిఆర్ఎస్ ఫ్లెక్సీలను ఎందుకు తొలగిస్తారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసిన నాయకుడు మాజీమంత్రి హరీష్ రావు పుట్టినరోజుకి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే తొలగిస్తారా. కెసిఆర్ పుట్టినరోజు ,తన పుట్టినరోజు తో పాటు బిఆర్ఎస్ రజతోత్సవం కార్యక్రమాలు అవ్వకముందే వేసిన ఫ్లెక్సీలు తీస్తారా. గాంధీభవన్ వద్ద బిజెపి పార్టీ ఆఫీస్ వద్ద నెలల తరబడి ఉంటున్న ఫ్లెక్సీలను ఎందుకు తీయాట్లేదని ప్రశ్నించారు.

బిఆర్ఎస్ భవన్ ముందు ఉన్న ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకులను.. ఫ్లెక్సీలను చూస్తే కాంగ్రెస్ పార్టీకి వణుకు పుడుతుంది. ఫ్లెక్సీలను తొలగించే అధికారులు ఒకే పార్టీకి తొత్తులుగా పనిచేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అధికారులు చేసే పనులను గుర్తుపెట్టుకుంటున్నాం. అతి ఉత్సాహం చూపే అధికారులకు వడ్డీతో సహా లెక్కలు చెల్లిస్తామని అన్నారు.

# ఏటీఎంలో చోరీ యత్నం

సంగారెడ్డి జూన్ 3,

పారిశ్రామిక వాడ ఐడిఏ బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఏటిఎం లో చోరీకి విఫలయత్నం జరిగింది. ఏటిఎం మిషన్ పగలగొడుతుండగా అలారం మోగడంతో దొంగ పరారైయాడు. మంగళవారం తెల్లవారు జామున 03:01 నుండి 03:24 మధ్యలో గుర్తు తెలియని నేరస్తుడు బీరప్ప బస్తీ, బొల్లారం లో గల హెచ్డిఎఫ్సీ ఏటీఎం ను పగులగొట్టి డబ్బులు దొంగతనం చేయుటకు ప్రయత్నం చేసి విఫలం అయినాడు. సీసీ ఫుటేజ్ తో పోలీసులు విచారణ చేపట్టారు. ఐడిఎ బొల్లారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మూలుగుమాడు గ్రామంలో భూభాతీ పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

## పాల్గొన్న మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి

ఖమ్మం

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మూలుగుమాడు గ్రామంలో భూ భారతీ చట్టం పైలెట్ ప్రాజెక్టు ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ప్రారంబించారు.

భట్టి మాట్లాడుతూ మూలుగుమాడు గ్రామంలో భూ భారతి చట్టం తో సర్వే ను 18 వ తారీఖున మొదలు పెట్టారు. ఈ సర్వేలో ముఖ్యంగా మూడు భాగాలుగా మేము సర్వే చేస్తాము మొదటిది ఫ్రీ సర్వే యాక్టివిటీస్ రెండవది మూడవది ప్రజెంట్ చేయడం జరుగుతుంది. ఫ్రీ సర్వే యాక్టివిటీస్ పూర్తి చేస్తూ.. విషెస్ తోటే కానీ మనము చేసేటువంటి ప్రక్రియనే మిర్రర్ ఇమేజ్ అంటామరని అన్నారు.మొదలుగా ఫ్రీ సర్వేలో.. రెవిన్యూ శాఖ డిపార్ట్మెంట్ నుంచి మొత్తం రికార్డ్స్ ఏదైతే అవైలబుల్ ఉన్నాయా. ఆ రికార్డ్స్ అన్నిటిని కలెక్ట్ చేసుకుని పహాని ఆరో ఇవన్నీ కలెక్ట్ చేసుకుని వర్క్ మొదలుపెట్టాం. తర్వాత గ్రౌండ్ కంట్రోల్ నెట్వర్క్ ఒకటి ఎస్టాబ్లిష్ చేయాలి సెంటర్లో ఒక బెంచ్ మార్క్ ఒకటి ఎస్టాబ్లిష్ చేశారు. ఆ బెంచ్ మార్క్ ద్వారా నెట్వర్క్ కనెక్ట్ చేసి ఖమ్మం లో ఉన్న క్రాస్ నెట్వర్క్ కనెక్ట్ చేసి మనము ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. అవి కూడా విలేజ్లో రంగముగా అక్కడక్కడ వెయిటింగ్ జరిగింది. దాని తర్వాత ముఖ్యమైనటువంటి ట్రై జంక్షన్ కాయిన్స్ ట్రై జంక్షన్ అంటే మూడు విలేజ్లోకి ఇంటర్ సెక్షన్ లో ఒక పాయింట్ ఉంటుంది అది మూడు రోజులకి కామన్ పాయింట్ అవి మనము మొత్తం మండల సర్వేయర్స్ అందరూ కలిసి విలేజ్ అంతా పరిశీలించి రెండు ట్రై జంక్షన్ ని రెండు ట్రైజెక్షన్స్ ని కనుకొన్నారని అన్నారు.

# జగన్ ను అడ్డుకున్న దళితులు

గుంటూరుతెనాలిలో జగన్ పర్యటనను వ్యతిరేకిస్తూ దళిత సంఘాలు నిరసనకు దిగాయి. ఐతానగర్ సెంటర్లలో జగన్ను ఎంఆర్పిఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. తెనాలి మార్కెట్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి నిరసన ప్రకటించారు.

– రౌడీషీటర్లకు జగన్ మద్దతుగా నిలిచారంటూ దళితసంఘాలు మండిపడ్డాయి. జగన్ పర్యటనకు నిరసనగా నల్ల బెల్లూన్లతో ఆందోళన చేసారు. జగన్ గో బ్యాక్ అంటూ ఆందోళనకారులు నినాదాలు చేసారు.

# భారత్ కు రష్యా మరిన్ని ఆయుధాలు

న్యూఢిల్లీ, జూన్ 3,

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదో?తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఎస్యూ-57ఇ ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్ను భారతదేశానికి అందించింది ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఎస్యూ?57ఇ ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదో?తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఎస్యూ-57ఇ ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది.భారతదేశ సూపర్?30 జెట్ కోసం ప్రణాళిక చేసిన కీలక సాంకేతికతలను ఎస్యూ-57ఇ కలిగి ఉంటుంది. వాటిలో ?ఆధారితరాడార్, భారతదేశం అభివృద్ధి చేసిన మిషన్ కంప్యూటర్ ఉన్నాయి. ఈ చర్య సూపర్?30 ప్రోగ్రామ్తో సారూప్యతను కలిగి ఉంది,. భారత వైమానిక దళం (ఎంఈ) ఎస్యూ-57ఇ ని దేశీయంగా అభివృద్ధి చేసిన ఎయిర్?టు?ఎయిర్, ఎయిర్?టు?సర్ఫేస్ ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధం చేయడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది రక్షణ తయారీలో భారతదేశం స్వావలంబన దిశగా చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది. ఎస్యూ-57ఇ సమర్పణ సూపర్?30 జెట్ సాంకేతిక చట్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది ఎంఈ ఎస్యూ?30ఓఐఎ విమానాల అప్గ్రేడ్ వెర్షన్. గాలియం నైట్రైడ్ ఆధారిత యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే రాడార్, ఇండియన్ మిషన్ కంప్యూటర్ ఇండక్షన్ ఎస్యూ-57ఇ సామర్థ్యాలను మెరుగుపరచడమే కాకుండా సూపర్?30 జెట్లతో సారూప్యతను నిర్ధారించడం ద్వారా నిర్వహణ, కార్యాచరణ లాజిస్టిక్లకు ఉపయోగపడుతుంది.ఈ అనుసంధానం ఎస్యూ-57ఇ భారత సంతతికి చెందిన ఆయుధాలను దృశ్య పరిధికి మించి గాలి నుంచి?గాలికి క్షిపణి, గాలి నుంచి?ఉపరితల క్షిపణి వంటి వాటిని మోసుకెళ్లడానికి అనుమతిస్తుంది. ఇది విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. మేక్ ఇన్ ఇండియా చొరవతో సమకాలీకరించడం జరిగింది. భారతదేశం కోరుకుంటే, తన అవసరానికి అనుగుణంగా ఎస్యూ-57ఇ లో మార్పులు చేసుకోవచ్చని రష్యా చెబుతోంది. సుఖోయ్ యుద్ధ విమానాలను తయారు చేసే కంపెనీలు కూడా దీనిని తయారు చేయగలవు. రష్యా కూడా తన సోర్స్ కోడ్, టెక్నాలజీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఈ ఐదవ తరం ఫైటర్ జెట్ ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ కలిగి ఉండవలసిన అన్ని లక్షణాలతో అమర్చబడి ఉంది. దీనికి స్టీల్త్ డిజైన్ ఉంది. దీని కారణంగా ఆధునిక రాడార్ల ద్వారా దీనిని గుర్తించడం కష్టం. దీని రాకను శత్రువులు సైతం గుర్తించలేవు. ఈ ఫైటర్ జెట్లో అమర్చిన ఖీ?37ఓ క్షిపణులు 400 కి.మీ. పరిధిని కలిగి ఉంటాయి. గురి పెట్టగలదు. ఇది రాఫెల్ కంటే ప్రాణాంతకమైన యుద్ధ విమానం అని రష్యా చెబుతోంది.

# రైతులకు నెలనెలా 3 వేలు పెన్షన్ స్కీమ్

హైదరాబాద్, జూన్ 3,

కేంద్రం ప్రవేశపెట్టిన ఈ పథకాలు కొన్ని నేరుగా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. మరి కొన్ని పథకాలు రైతులకు వృద్ధాప్యంలో అవసరమైన రక్షణగా ఉన్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఒక అద్భుతమైన పథకం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. కేంద్రం రైతుల కోసం ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. రైతులందరికీ ప్రతినెలా ఈ పథకం కింద ?3,000 పెన్షన్ వస్తుంది. 60 ఏళ్ల వయసు పైబడిన రైతులందరూ కూడా ప్రతి నెల కేంద్రం అందిస్తున్న ఈ పెన్షన్ అందుకోవచ్చు. రైతులకు వృద్ధాప్యంలో ఇది ఒక ఆర్థిక భరోసాగా అండగా నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అందిస్తున్న ఈ ప్రత్యేక పెన్షన్ పథకానికి ఇప్పటివరకు దేశంలో లక్షలాది మంది రైతులు ప్రారంభించారు. అయితే ఈ పథకంలో కొన్ని ముఖ్యమైన అర్హతలు కూడా ఉన్నాయి. కనీసం 18 సంవత్సరాల వయసు కలిగిన వారు ఈ పథకానికి అర్హులు. గరిష్టంగా 40 ఏళు . మీరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఎంత త్వరగా చేరినట్లయితే మీరు అంత తక్కువగా చెల్లించాల్సి ఉంటుంది.ఉదాహరణకు చెప్పాలంటే మీరు ఈ పథకంలో 18 ఏళ్ల వయసులో చేరినట్లయితే నెలకు మీరు చాలా తక్కువగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు 40 సంవత్సరాల వయసు ఉన్న సమయంలో ఈ పథకంలో చేరితే మీరు నెలకు రూ.220 చెల్లించాలి. ఒకవేళ మీరు 30 సంవత్సరాల వయసులో ఈ పథకంలో చేరినట్లయితే మీరు కనీసం రూ.110 చెల్లిస్తే చాలు. మీకు 60 ఏళ్ల వయసు వచ్చేవరకు మీరు ప్రతి నెల ఈ మొత్తాన్ని క్రమం తప్పకుండా చెల్లిస్తూ ఉండాలి. మీకు 60 ఏళ్ళు నిండిన తర్వాత కేంద్ర ప్రభుత్వము ప్రతినెలా మీకు రూ.3000 రూపాయలు పెన్షన్ ఇస్తుంది.అంటే మీ ఖాతాలో ఏడాదికి రూ.36,000 వస్తాయి. ఇది కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రమాణికమైన స్కీం కావడంతో మీకు భవిష్యత్తులో కూడా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ఈ పథకంలో మీరు చేరాలంటే తప్పనిసరిగా ప్రధానమంత్రి కిసాన్ సన్మాన నిధి యోజన లిస్టులో మీ పేరు ఉండాలి. ప్రభుత్వం నుంచి మీరు ఇప్పటికే రైతుగా గుర్తింపు పొందిన వాళ్లు అయి ఉండాలి. ఈ లిస్టులో మీ పేరు లేకపోతే మీరు ఈ పథకంలో చేరడం కుదరదు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రత్యేక పథకం కేవలం చిన్నస్థాయి రైతుల కోసం రూపొందించబడింది.

# తెలంగాణ ప్రతిష్ట పెంచిన అందాల పోటీలు

హైదరాబాద్, జూన్ 3,

దాదాపు నెల రోజుల పాటు జరిగిన మిస్ వరల్డ్ పోటీలు ముగిసాయి. రకరకాలఈవెంట్స్ లో భాగంగా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు తెలంగాణ ప్రతిష్టను పెంచాయి. బిగ్ ఫోర్ బ్యూటీ కాంటెస్ట్ లలో ( మిస్ యూనివర్స్, మిస్ ఇంటర్నేషనల్, మిస్ ఎర్త్ , మిస్ వరల్డ్ )ఒకటైన మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ముగిశాయి. నెల రోజులపాటు ప్రపంచ సుందరీమణులంతా తెలంగాణలో సందడి చేశారు. ఈ పోటీలు కేవలం అందగత్తెల ఎంపిక మాత్రమే కాకుండా, తెలంగాణ సంస్కృతి, ప్రత్యేక ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిందీ అందాల పండుగ. వివిధ సంస్కృతుల నుంచి వచ్చిన సుందరీమణుల సామాజిక సేవా కోణం ప్రదర్శితమైంది. మిస్ వరల్డ్ పోటీలకు భారత్ మూడోసారి ఆతిథ్యం ఇచ్చింది. 1996లో ఇండియన్ సిలీకాన్ వ్యాలీగా పేరుపొందిన బెంగళూరు ఆతిథ్యం ఇవ్వగా, 2024లో మన దేశ ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబయి వేదికైంది. గతేడాదే మన దేశ ఆతిథ్యం రుచి చూసిన మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ మరోసారి ఇండియాలోనే ఈ పోటీలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈదఫా అందుకు సిటీ ఆఫ్ పెరల్స్ గా ప్రపంచంలో గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరాన్ని వేదికగా ఎంచుకుంది. మే 10, 2025న ప్రారంభమైన ఈ పోటీలు నెల రోజుల పాటు సాగాయి. ఈ అతి పెద్ద అందాల సుందరాంగుల పండుగలో 108 దేశాల అందగత్తెలు మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీ పడ్డారు.మిస్ వరల్డ్ 2025 వేడుకల్లో తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నెల రోజులపాటు సాగిన అందాల పండుగలో ప్రపంచ సుందరీమణులు తెలంగాణ పర్యాటక స్థలాలు, చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. చార్మినార్, రామప్ప దేవాలయం, నాగార్జున సాగర్ లోని బుద్ధ వనం, యాదాద్రి దేవాలయం వంటి ప్రాంతాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాలను చూసి వారు అబ్బురపడ్డారు. అంతే కాకుండా నవ తెలంగాణకు నిదర్శనమైన తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, నూతన సచివాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి పర్యాటక ప్రాంతాలను, నిర్మాణాలను చూసి అచ్చెరువొందారు. అంతే కాకుండా తెలంగాణ స్థానిక కళలను వీక్షించారు. సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. స్థానిక నృత్యాలను అనుసరిస్తూ వారు చిందులేశారు. దాకేవలం ర్యాంపులపై హొయలొలికిస్తూ నడవటమే కాదు సామాజిక బాధ్యతలో తాము అంటూ నిర్వహించే బ్యూటీ విత్ ఏ పర్పస్ కాంటెస్ట్ ఈ అందాల పోటీల్లో హైలెట్ గా చెప్పవచ్చు. ఇందులో పోటీ పడ్డ అందగత్తెలందరూ సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. మన దేశం నుంచి పోటీ పడ్డ నందినీ గుప్తా ప్రాజెక్ట్ ఏక్తాను ప్రదర్శించారు. దివ్యాంగుల పట్ల అవగాహన, వారి పట్ల దయ,కరుణను పెంచే ప్రాజెక్టు ఇది. అయితే ఈ పోటీలో పైప్ లైన్ ఫర్ లైఫ్ లైన్ ప్రాజెక్టును ప్రదర్శించిన ఇండోనేషియా కాంటెస్ట్ మోనికా కెజియా సెంబరింగ్ , బ్యూటి విత్ ఏ పర్పస్ పోటీలో గెలుపొందారు. పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీరు, పారిశుధ్య సదుపాయలను మెరుగుపర్చే ప్రాజెక్టు ఇది.మిస్ వరల్డ్ 2025లో మరో ప్రధాన ఆకర్షణ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన అందాల భామల స్పోర్ట్స్ ఛాలెంజ్ పోటీలు. ఈ ఛాలెంజ్ లో ప్రధానంగా మల్లఖంబ, యోగా, మార్షల్ ఆర్ట్స్, వంటి భారతీయ సంప్రదాయ పోటీలను నిర్వాహకులు నిర్వహించారు. వీటితోపాటు స్కేటింగ్, జిమ్నాస్టిక్, షాట్ పుట్, బ్యాట్మింటన్, ఫుట్ బాల్ షూటౌట్స్, స్ప్రింట్, జుంబా సెషన్ వంటివి నిర్వహించారు. ఈ పోటీల్లో చిన్న పిల్లల్లా వీరంతా పాల్గొని కేరింతలు కొట్టారు. ఇందులో మిస్ ఎస్టోనియా ఎలిస్ రాండ్మా గోల్డ్ మెడల్ గెల్చుకున్నారుశిల్పకళావేదికగా ప్రపంచ సుందరీమణులంతా వారి కున్న టాలెంట్స్ ను ప్రదర్శించే పోటీలో ఉత్సాహంగా పాల్గొనడం ఈ ఈవెంట్లో మరో ముఖ్య ఆకర్షణ. వీరంతా సంగీత వాయిద్యాలు వాయించడం, పాటలు పాడటం, వారి స్థానిక నృత్య రీతులను ప్రదర్శించడం వంటివి చేసి ఆకట్టుకున్నారు. అంతే కాకుండా కవిత్వం, ఉపన్యాస పోటీలు, ఏక పాత్రాభినయనం వంటి నైపుణ్యాలతో ఆకట్టుకున్నారు. చిన్న నాటికలు వేసి తమ నటనా సామర్థ్యాన్ని బయటపెట్టారు. ఇందులో మిస్ నైజిరీయ్ ఆడా ఓలువ్మి తన పాటలు, డాన్స్ లతో ఉర్రూతలూగించారు. ఇక తెలుగులో బాగా వైరల్ అయిన రాను ముంబయికి నే రాను అనే పాట పాడి, ఆఫ్రికన్- ఇండియన్ స్టైల్ లోఆ పాటకు డ్యాన్స్ చేసి వేసిన స్టెప్పులు సూపర్ డూపర్ గా ఆకట్టుకున్నాయివరల్డ్ -2025 ఫైనల్స్ పోటీల్లో మిస్ వరల్డ్ 2016 విజేత స్టెఫానీ డెల్వాలే, ఇండియన్ టీవీ ప్రజెంటర్ సచిన్ కుంభార్ తమ వాఖ్యానంతో అదరగొట్టారు. బాలీవుడ్ స్టార్స్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ చేసిన డ్యాన్సులు ఆహుతులను అలరించాయి. ఇషాన్ ఖట్టర్ ఆర్. ఆర్. ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు వేసిన స్టెప్పులు అక్కడికి ప్రపంచ సుందరీమణులు లేచి ఆడేలా చేశాయి.మిస్ వరల్డ్ జడ్జి ప్యానెల్ లో మన భారతీయులే ఎక్కువ మంది ఉండటం విశేషంగా చెప్పాలి. ఇందులో సినీ యాక్టర్ సోనూ సూద్, రానా, నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ డా. కరీనా టర్రెల్, మిస్ వరల్డ్ ఛైర్ పర్సన్ జూలియా మెర్లీ, మిస్ వరల్డ్ 2017 మానుషి చిల్లర్, ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, వ్యాపారవేత్త సుధారెడ్డి ఉన్నారు. ఈ వేడుకల్లోనే సోనూ సూద్ ప్రముఖ మానవతా వాదిగా ప్రత్యేక గౌరవాన్ని రానా చేతుల మీదుగా పొందారు.ఈ ఏడాది మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైంది. 1770 వజ్రాలతో 175.49 క్యారెట్ల మొత్తంలో, 18 క్యారెట్ వైట్ గోల్డ్ తో ఈ కిరీటం తయారు చేశారు. దీని విలువ మూడు కోట్లు. ప్రైజ్ మనీ 8.5 కోట్లు గా ప్రకటించారు. ఈ సంవత్సరం మిస్ వరల్డ్ క్రౌన్ అత్యంత విలువైనదిగా నిలిచింది.మిస్ వరల్డ్ 72 ఎడిషన్లలో గతంలో ఎన్నడూ లేనిది, తొలిసారి థాయ్‌లాండ్ ఈ కిరీటాన్ని దక్కించుకుంది. ఈ గ్రాండ్ ఫినాలేలో థాయ్‌లాండ్ అందగత్తె సుచాత చాయాంగ్రి శ్రీ విజేతగా నిలిచారు. ఫస్ట్ రన్నరప్ గా ఇథియోపియాకు చెందిన హాసెట్ డెరెజె ఫస్ట్ రన్నరప్ గా నిలిచారు. ఇలా ఇథియోపియా నుంచి పోటీ పడిన ఓ సుందరీమణికి ఫస్ట్ రన్నరప్ రావడం 72 ఎడిషన్లలో ఇదే తొలిసారి. ఈ మిస్ వరల్డ్ పోటీల్లో ఇదీ ఓ హైలెట్ .

==============

# ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, జూన్ 3,

త్వరలోనే కేబినెట్ విస్తరణ జరగబోతున్నందున? ఆశావహులంతా? ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు గనుక కేబినెట్ బెర్త్ దక్కుంటే? ఇక ఈ టర్మ్‌లో ఛాన్స్ ఉండబోదని, ఆ తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో? ఉండేదెవరో ఊడేదెవరూ అనుకుంటూ? గాడ్ ఫాదర్స్ని ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఇక మనసులో పెట్టుకుంటే కుదరదు. ఎక్కడో ఒకచోట పెద్దలకు చెప్పుకుని మంత్రి పదవి కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలని ఎక్కువ మంది డిసైడయ్యారట. మరోవైపు ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ అవుతున్నారు. నేతలతో ముఖాముఖి చర్చలు జరపడంతో? నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం. అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట. ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో?వెళ్ళి కలుస్తున్నారు. కొందరు నేతలు డిసిసి అధ్యక్ష పదవులు అడిగితే? మరికొందరు మంత్రి పదవుల్ని కోరుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారంనాడు ఇన్చార్జ్ని కలిశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశా, కాంగ్రెస్ పార్టీకి లాయల్ గా ఉంటున్నా? కాబట్టి నాకు మంత్రి పదవి ఇవ్వండి? పార్టీకి అక్కరకు వస్తానని మనసులో మాట చెప్పేశారట. ఈ క్రమంలోనే? మరో ఎమ్మెల్సీ? విజయశాంతి కూడా మీనాక్షి నటరాజన్ను కలిశారు. 15 నిమిషాలు ఇద్దరూ భేటీ అయ్యారు. బీసీ,.. మహిళా కోటాలో తన పేరును మంత్రి పదవికి సిఫార్సు చేయాలని మీనాక్షిని విజయశాంతి కోరినట్టు తెలిసింది. వారం క్రితం.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలంతా ఇన్చార్జ్ని కలిశారు. తమ జనాభా లెక్క ప్రకారం? ఇప్పుడు ఖాళీ ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఒకటి మాదిగలకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో మీనాక్షికి లెటర్ ఇవ్వడంతోపాటు ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీ వెళ్ళి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేని కలిశారు. ఇలా? వీళ్లందరిదీ ఒకటే ఆలోచగా చెప్పుకుంటున్నారు.అధిష్టానం ఎలాగూ కేబినెట్ విస్తరణకు కసరత్తు చేస్తోంది. వస్తే వచ్చింది? పోతే పోయింది? మనం కూడా ఓ ట్రయల్ వేస్తే? తప్పు లేదుకదాఅన్నదే ఎక్కువ మంది నాయకుల అభిప్రాయంగా తెలుస్తోంది. కానీ? ఇక్కడే అసలైన డౌట్ వస్తోందట కొందరికి. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ని అడిగితే.. మంత్రి పదవులు ఇప్పిస్తారా? పదవులు ఎవరికి ఇవ్వాలో ఇన్చార్జే పార్టీ పెద్దలకు సూచిస్తున్నారా? ఆమెకు ఆ స్థాయి పవర్ ఉందా అని చర్చించుకుంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. పార్టీ పదవులంటే? నేరుగా పిసిసి అధ్యక్షుడికో, ఏఐసీసీలోనో చెప్పి రికమెండ్ చేయొచ్చు. కానీ? కేబినెట్ బెర్త్‌ల పవర్ని కూడా మీనాక్షి నటరాజన్‌కు ఇచ్చారా అలా లేనప్పుడు వీళ్ళంతా వెళ్ళి ఆమెను ఎందుకు కలుస్తున్నారన్నది పార్టీలోని కొన్ని వర్గాలను వేధిస్తున్న ప్రశ్న. కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరుగుతుందో ఇప్పటికీ ఒక డేట్ అంటూ ఫిక్స్ అవలేదు. కానీ.. ఈ మీటింగులు, నాకు ఒక్క ఛాన్స్ ప్లీజ్ అన్న పోటా పోటీ విన్నపాలతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం వేడెక్కుతోంది. అదే సమయంలో కేడర్లో సైతం గందరగోళం పెరుగుతోందట.

# ఎమ్మెల్యే కబ్జాలు చేస్తున్నాడు

హైదరాబాద్

చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు తన ఆస్థులను కబ్జా చేస్తున్నాడని బాధితుడు రావి మురళి మోహన్ ఆరోపించాడు. బాధితుడు మాట్లాడుతూ మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, అతని అనుచరుల అరాచకాలు అన్ని ఇన్ని కావు. చిలకలూరిపేటలో టీడీపీ పార్టీ నేతలు రౌడీలు గా వ్యవహారిస్తున్నారు. అక్రమంగా మా బిల్డింగ్స్ ను పుల్లారావు అతని అనుచరులు కబ్జాలు చేస్తున్నారు. చిలకలూరిపేటలో సాయి కార్తీక్ సిటీ సెంటర్ టీడీపీ పార్టీ నేతలు ఆక్రమించుకున్నారని అన్నాడు.

కమర్షియల్ కాంప్లెక్స్ పై కన్నేసి దానిని రౌడీలు పెట్టి పుల్లారావు కబ్జా చేసాడు. కాంప్లెక్స్ ను ఆగస్టు5, 2024న పుల్లారావు అనుచరులు కబ్జా చేసాడు. ఈ కాంప్లెక్స్ లో రెండు థియేటర్లు, రెండు ఫంక్షన్ హాల్స్, కింద వ్యాపార సముదాయాలు ఉన్నాయి. 60కోట్ల అస్తిపై కన్నేసి పుల్లరావు అనుచరులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నాడు.

చిలకలూరిపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లిన మాకు న్యాయం జరగలేదు. దింతో జాతీయ మానవ హక్కుల కమిషన్ ను సైతం ఆశ్రయించాము. అదే విధంగా హైకోర్టు ను సైతం ఆశ్రయించాము. కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చిన కూడా లోకల్ పోలీస్ వాళ్ళు అమలు చెయ్యడం లేదని అన్నాడు. ఆంధ్రప్రదేశ్ లో నా బిల్డింగ్ దగ్గరికి వెళ్తే నాపై నా కుటుంబ సభ్యుల పై అక్రమ కేసులు పెడుతున్నారు. నన్ను నా కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరిస్తున్నారు. నేను టీడీపీ లో నే ఉన్నాను. అమెరికా లో ఉద్యోగం చేసుకుంటూ బ్రతుకుతున్న. అమెరికా లో ఉద్యోగం చేసి మా ఊరిలో కొనుగోలు చేసిన ఆస్తులను కబ్జా చేసి ఇబ్బంది పెడుతున్నారు. ఇదే విషయం పై ముఖ్యమంత్రి చంద్రబాబు కు లోకేష్ కు ఫిర్యాదు చేశాను. లోకల్ ఇన్స్పెక్టర్, పుల్లారావు బినామీ లు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. బ్యాంకు లోన్లు పెట్టి బిల్డింగ్ కట్టాను. నేను ఇప్పుడు ఎలా బ్రతకాలని వాపోయాడు.

==========================చీచీ

# విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**-ప్రమాద హెచ్చరికలు గ్రామ స్థాయి వరకు త్వరగా చేరుకునేలా పటిష్ట చర్యలు**

**-ప్రతి గ్రామంలో వల్నరబుల్ ప్రాంతాలు, రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించాలి**

**-ప్రతి మండలంలో గజ ఈతగాళ్ల జాబితా సిద్ధం**

**-జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి)పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూన్ 03:విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి) సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్డిఆర్ఎఫ్ బృందంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను ఎంపీడీఓలు మండలాల వారీగా, పట్టణాలు, నగరాలలో మున్సిపల్ కమీషనర్లు గుర్తించి అక్కడ ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులు పరిశీలించి రిపోర్ట్ అందించాలని తెలిపారు. జూన్ 15 నుంచి మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, నదీ ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. వర్షాల ఉధృతి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు.వరద ఉధృతి మేరకు ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే హెచ్చరిక ప్రకారం ప్రభావిత మయ్యే సంబంధిత ప్రాంతాల అధికారులు అప్రమత్తం కావాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు పకడ్బందీ వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాద హెచ్చరికలు ఎప్పటికప్పుడు గ్రామ స్థాయికి చేరుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆపద మిత్రలు గ్రామ గ్రూపులలో ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 300 మంది ఆపద మిత్రలకు విపత్తు నిర్వహణ నిమిత్తం 12 రోజుల పాటు శిక్షణ అందించామని, వీరి సహకారంతో ప్రజలకు సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో విపత్తు నిర్వహణ మేనేజ్మెంట్ ప్రణాళిక రూపకల్పనపై ఆపద మిత్రలు, అంగన్వాడి, ఆశా, పంచాయతి కార్యదర్శి, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం గురువారం నాడు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నాడు గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, కూలిపోవడానికి దగ్గరగా ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించి, అక్కడ అవసరమైన బాత్ రూమ్ మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు అవసరం ఉంటే కలెక్టరేట్ ద్వారా కాంటాక్ట్ చేయడం జరుగుతుందని, వరదల పరిస్థితులను కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం వారీగా గజ ఈత గాళ్లను మత్స్యశాఖ అధికారి గుర్తించాలని, ఆ వివరాలను గ్రామ స్థాయికి వాట్సాప్ గ్రూపుల ద్వారా చేర వేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పట్టణ పరిధిలో మున్సిపాలిటీలు విపత్తు నిర్వహణకు అవసరమైన బోట్లు, ఇతర సేఫ్టీ పరికరాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు అవసరమైన పరికరాలు ముందస్తుగానే పెట్టుకోవాలని, వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.త్రాగునీటి సరఫరాకు సంబంధించి వరదల సమయంలో ఎటువంటి అంతరాయాలు వస్తాయో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. జూన్ 15 నుంచి జిల్లాలో నీటి వనరుల స్థితిగతుల వివరాలు కూడా ఎప్పటి కప్పుడు అందించాలని, చెరువులకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విపత్తులను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన శాఖ పరిధిలో సిబ్బంది హెడ్ క్వార్టర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వల్నరబుల్ ప్రాంతాల్లోనీ ఇండ్లకు ముందస్తుగా జిప్ లాక్ బ్యాగ్ అందించి ముఖ్యమైన సర్టిఫికెట్, కాగితాలు, డబ్బులు, నగలు అందులో భద్రపర్చుకొనే విధంగా తెలియజేయాలని అన్నారు.ప్రతి ఆపద మిత్రకు అవసరమైన సేఫ్టీ లైఫ్ జాకెట్ అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూచించారు. వరదల సమయంలో ఉ పయోగపడే విధంగా అవసరమైన లైఫ్ జాకెట్ స్టాక్ ఏర్పాటు చేసుకోవాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ పని చేయాలని, 1077 నెంబర్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ లో పనిచేసే సిబ్బందికి షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించాలని అన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలకు తక్షణ స్పందన, సహాయం రెవిన్యూ శాఖ నుంచి వస్తుందని,అత్యవసర ఎమర్జెన్సీ పరిస్థితులలో ప్రజల ప్రాణాల సంరక్షణకు పోలీసు అధికారులు సైతం పూర్తి స్థాయిలో కృషి చేస్తారని అన్నారు. పోలీస్ అధికారులు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదల, ఇతర విపత్తుల సమయంలో నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సమయంలో తప్పుడు కమ్యూనికేషన్ జరగకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాల్లో ఎంత మంది ప్రజలు నివసిస్తున్నారు ముందుగా గుర్తించాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 12 డివిజన్ లను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి అక్కడ నష్ట నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి వార్డు లో 20 మంది వాలంటీర్లను గుర్తించి విపత్తు నిర్వహణ శిక్షణ అందించామని అన్నారు. రిలీఫ్ సెంటర్లను గుర్తించి అక్కడ అవసరమైన మౌళిక పరిస్థితులు కల్పిస్తున్నామని, డివిజన్ వారీగా అందుబాటులో ఉన్న గజ ఈతగాళ్ల జాబిత సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. నగరంలో ప్రమాదంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల తొలగింపుకు చర్యలు చేపట్టామని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గురువారం మండల/ మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించే సమావేశంలో వల్నరబుల్ గ్రామాల సంఖ్య ఆధారంగా అవసరమైన లైఫ్ జాకెట్ వివరాలు, ప్రతి మండలంలో ఏర్పాటు చేసే రిలీఫ్ సెంటర్ జాబితా వివరాలను అందించాలని అన్నారు.



అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వల్నరబుల్ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, పశువులకు సంబంధించి కూడా వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి వాటిని సురక్షితంగా తరలించేందుకు గల అవకాశాలపై రిపోర్ట్ తయారు చేయాలని అన్నారు. విపత్తు సమయంలో ఎలా వ్యవహరించా లి, ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, విపత్తు జరిగినప్పుడు ఎలా రెస్పాండ్ కావాలి అనే విషయమై ముందస్తుగా కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు, సంబంధిత అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు, అలాగే విపత్తు సమయంలో తాము ఎలా సహాయ పడతామో అనే అంశాలపై ఎన్డిఆర్ఎఫ్ బృందం ఇన్స్ పెక్టర్ గౌతమ్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ , జడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఎన్డిఆర్ఎఫ్ బృందం ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె.జనార్దన్, తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్య పెడ్లర్లారుల అరెస్టు – మాదకద్రవ్యం స్వాధీనం

హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, జూన్ 03:హైదరాబాద్ లో ఒక పెద్ద ముందడుగుగా 2025 జూన్ 2న కూకట్పల్లి పోలీసులు, బాలానగర్ ఎస్ ఓ టి పోలీసులతో కలిసి సైబరాబాద్లోని కూకట్పల్లిలో ఎఫెడ్రిన్తో కలిపిన కొకైన్ను విక్రయించడానికి కుట్ర పన్నుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. నిందితులను కూకట్పల్లిలోని జయ నగర్ సమీపంలో కొనుగోలుదారుల కోసం వెతుకుతుండగా అదుపులోకి తీసుకుని,




వారి వద్ద నుండి కోటి రూపాయల విలువైన మొత్తం 820 గ్రాముల మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని గౌరవనీయ కోర్టు ముందు హాజరుపరుస్తున్నారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వివరాలు:

ఏ 1. గుణశేఖర్ (సరఫరాదారు), ఏఆర్ కానిస్టేబుల్, తిరుపతి.

ఏ 2. ఉన్నం సురేంద్ర ఏ సూరి, వయస్సు 31 సంవత్సరాలు, వృత్తి: నిరుద్యోగి, నివాసం: తిరుపతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

ఏ 3. దోతిరెడ్డి హరిబాబు రెడ్డి, వయస్సు 38 సంవత్సరాలు, ప్రాంతం: కాంట్రాక్టర్, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

ఏ 4. చేగుడి మెర్సీ మార్గరెట్, వయస్సు 34 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (ఫాస్ట్ ఫుడ్ సెంటర్), నివాసం: అద్దంకి, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

ఏ 5. షేక్ మస్తాన్ వలి, వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (ఫాస్ట్ ఫుడ్ సెంటర్), నివాసం: అద్దంకి, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

ఏ 6. దేవరాజుయేసుబాబు, వయస్సు 29 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి (రుణాలు అందించడం), నివాసం: అద్దంకి గ్రామం %c% మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

ఏ 7. అప్పన్న, (పెడ్లర్) నివాసం: బెంగళూరు, కర్ణాటక.

దర్యాప్తులో, ప్రధాన నిందితుడు ఏ1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టాస్క్ఫోర్స్ పోలీస్ కానిస్టేబుల్గా పనిచేస్తున్న గుణశేఖర్ లాభం కోసం ఎఫెడ్రిన్ను విక్రయించాలని ప్రతిపాదించాడని వెల్లడైంది. నిందితుడు ఏ 2. ??ఉన్నం సురేంద్ర సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఆకర్షితుడై, ఏ 3 నుండి ఏ 6 వరకు ఉన్న అతని సహచరులతో కలిసి, అధిక డిమాండ్ ఉన్న హైదరాబాద్లో ఈ డ్రగ్ను విక్రయించడానికి కుట్ర పన్నాడని తేలింది. ఈ విషయంలో సురేంద్రకు ప్రకాశం జిల్లా కందుకూరులోని కీర్తన ఫైనాన్స్లో గతంలో పనిచేసిన చేగుడి మెర్సీ మార్గరెట్తో పరిచయం ఏర్పడింది.

బంగారు రుణాల కోసం సురేంద్ర కస్టమర్లను మెర్సీ మార్గరెట్కు సూచించి కమిషన్ సంపాదించేవాడు. హ్యాండ్ లోన్ తిరిగి చెల్లించే విషయంలో సురేంద్రకు మెర్సీ మార్గరెట్ మరియు షేక్ మస్తాన్ వాలి (ఇతను మెర్సీ మార్గరెట్ స్నేహితుడు)తో వివాదాలు తలెత్తాయి. సమస్యను పరిష్కరించడానికి, బాపట్ల జిల్లా కర్లపాలెం మండలానికి చెందిన రోడ్డు కాంట్రాక్టర్ సురేంద్ర స్నేహితుడు దొంతి రెడ్డి హరిబాబురెడ్డి వారి మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నించాడు. హరిబాబు రెడ్డి మెర్సీ మార్గరెట్కు సమాచారం అందించాడు, ఆ తర్వాత ఆమె అద్దంకికి చెందిన ప్రైవేట్ లోన్ ఏజెంట్ దేవరాజు యేసుబాబుతో చర్చించింది. హైదరాబాద్లో ఈ మందు కొనడానికి ఆసక్తి ఉన్న చాలా మందిని తనకు తెలుసని యేసుబాబు పేర్కొన్నాడు. 2025 మే 29న, ఏ 2 తిరుపతిలో ఏ 1 నుండి ఎఫెడ్రిన్తో కలిపిన 820 గ్రాముల మాదకద్రవ్య కొకైన్ను సేకరించి గుంటూరు మీదుగా హైదరాబాద్కు వెళ్లాడు. ఆ బృందం కూకట్పల్లిలోని జయ నగర్లో సమావేశమై నిషిద్ధ వస్తువులను పంపిణీ చేయాలని ప్లాన్ చేసింది. 2025 జూన్ 2న వినియోగదారుల కోసం వెతుకుతూ వారు కూకట్పల్లిలోని భాగ్యనగర్ వైపు వెళుతుండగా, పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అనుమానాస్పద కదలిక మరియు ప్రవర్తన ఆధారంగా వారిని అడ్డుకున్నారు. నిందితులలో ఒకరు పారిపోవడానికి ప్రయత్నించారు కానీ పట్టుబడ్డారు. ప్రశ్నించడం మరియు శోధించిన తర్వాత, బృందం కుట్రలో ఉపయోగించిన 820 గ్రాముల కొకైన్-ఎఫెడ్రిన్, డిజిటల్ తూకం యంత్రం మరియు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుంది. %చీఖూ% చట్టం విధానాల ప్రకారం స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న నిషిద్ధ వస్తువులు:

? కోటి రూపాయల విలువైన 820 గ్రాముల కొకైన్ను ఎఫెడ్రిన్తో కలిపి స్వాధీనం చేసుకున్నారు.

? ఒక డిజిటల్ బరువు యంత్రం,

? నిందితుల ఐదు స్మార్ట్ఫోన్లు.

మేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ డి.శ్రీనివాస్, బాలానగర్ ఎల్/ఓ ఏడీసీపీ పి. సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ బృందాలు పనిచేశాయి. నిందితులను పట్టుకోవడంలో ఎస్ఓటీ బాలానగర్ బృందంతో పాటు కూకట్పల్లి సిబ్బంది అపారమైన ప్రయత్నాలు చేశారు.

సైబరాబాద్ పోలీసులు తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ ఉండాలని మరియు పోలీసులను సంప్రదించడానికి లేదా సమాచారం అందించడానికి సంకోచించకండి అని అభ్యర్థిస్తున్నారు. కలిసి, మాదకద్రవ్య రహిత రాష్ట్రాన్ని సృష్టించడానికి మనం కృషి చేద్దామని బాలానగర్ జోన్, సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్.ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఫ్లెక్సీలపైనే చర్చంతా

హైదరాబాద్, జూన్ 3, (

ఎవరు ఔనన్నా కాదన్నా.. ఎవరు ఒప్పుకున్నా.. ఒప్పుకోకున్నా.. ప్రస్తుతం తెలంగాణ రాజకీయం మొత్తం కల్వకుంట్ల కవిత చుట్టూ తిరుగుతోంది. బీఆర్ఎస్ అధినేత కుమార్తెగా కాకుండా.. ఆమె పార్టీకి భిన్నంగా సొంత శైలిలో ముందుకు కదులుతున్న తీరు చుట్టూనే ఇప్పుడు తెలంగాణ రాజకీయం పరిభ్రమిస్తోంది. తలలు పండిన రాజకీయ విశ్లేషకులు సైతం.. కవితకు ఇంతటి ప్రాధాన్యత ఎలా వచ్చిందని విస్మయం చెందుతున్నారంటే అతిశయోక్తి లేదు. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ లీకైన క్షణం నుంచీ మీడియా మొత్తం కవిత చుట్టూనే తిరుగుతోందనడంలో ఆశ్చర్యంలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సమయంలో కూడా కవితకు అత్యంత ప్రాధాన్యత లభిస్తున్నది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసం ఎదుట వెలిసిన ఫ్లెక్సీలు ఇప్పుడు? టాక్ ఆఫ్ ది స్టేట్ గా మారిపోయాయి. అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. యోధుడి కుమార్తెకు భయమన్నదే లేదు అన్న క్యాప్షన్ తో ఉన్న ఫ్లెక్సీ అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ ఫ్లెక్సీ చుట్టూ గులాబీ జెండాలు ఉన్నప్పటికీ వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావన లేదు. ఇక ఆ ఫ్లెక్సీలో కవిత తెలంగాణ బొగ్గుగని కార్మికుల కమిటీ కండువా ధరించి ఉన్న ఫొటో ఉంది. ఇప్పుడీ ఫ్లెక్సీల చుట్టూనే చర్చ నడుస్తోంది. కవిత రాజకీయ అడుగులు ఎటు అన్న చర్చ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరు వంటి అంశాలను కూడా మరుగున పరిచేసిందని పరిశీలకులు అంటున్నారు. లంగాణలో ఇప్పుడు రాజకీయాలన్నీ కల్వకుంట్ల కవిత చుట్టూనే తిరుగుతున్నాయి. తండ్రికి రాసిన లేఖ లీక్ తరువాత జరిగిన పరిణామాలు ఆమె బీఆర్ఎస్ తో తెగతెంపులు చేసుకోవడం ఖాయమన్న సంకేతాలనే ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. వాటిలో ఎక్కడా బీఆర్ఎస్ ప్రస్తావన, ప్రమేయం లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే ఆమె ఆమె తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ సందర్భంగా వెలసిన ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఎక్కడా బీఆర్ఎస్ పేరు కానీ, బీఆర్ఎస్ జెండా కానీ లేదు. అయితే కేసీఆర్, జయశంకర్ ఫొటోలు మాత్రం ప్రముఖంగా ఉన్నాయి. ఇప్పుడు ఆమె తాజాగా ప్రారంభించిన జాగృతి కార్యాలయమే ఒక వేళ ఆమె రాజకీయ పార్టీ ప్రారంభిస్తే.. ఆ పార్టీ కార్యాలయంగా మారినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో నేడో, రేపో కవిత కొత్త పార్టీ ప్రకటన ఉంటుందన్న అభిప్రాయం కూడా రాజకీయ వర్గాలలో వ్యక్తం అవుతోంది. అయితే ఇక్కడే ఒక సందేహాన్ని కూడా పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. కవిత బీఆర్ఎస్ కు దూరంగా వేస్తున్న రాజకీయ అడుగుల వెనుక ఆమె తండ్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యూహం ఉందా అన్నదే ఆ సందేహం. మామూలుగా అయితే కవిత తీరు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ కు స్పష్టమైన హెచ్చరికగానే భావించాల్సి ఉంటుంది. ఆమె బాహాటంగానే తన సోదరుడు కేటీఆర్ కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని వ్యతిరేకించారు. అదే సమయంలో కేసీఆర్ ను దేవుడిగా అభివర్ణించారు. ఇప్పుడు కవిత తన సొంత పార్టీని ప్రకటిస్తే ఏం జరుగుతుంది? తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకేలా బీఆర్ఎస్ రెండుగా నిట్టనిలువుగా చీలిపోతుందా? బీఆర్ఎస్ నుంచి పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలను కవిత తన వైపునకు తిప్పుకోగలరా? అంటే ఆమెకు అంత సీన్ లేదన్న సమాధానమే అన్ని వర్గాల నుంచీ వస్తోంది. అయితే తమిళనాడులో డీఎంకే అన్నాడీఎంకేలు ఆ రాష్ట్రంలో జాతీయ పార్టీలకు అవకాశం, చోటు లేకుండా చేశాయి. ఇప్పుడు కవిత వేరుకుంపటి కూడా అలాంటి వాతావరణం సృష్టించడానికేనా అని పరిశీలకులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ అదే కారణం అయితే మాత్రం కవిత అడుగుల వెనుక ఉన్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు. ఎందుకంటే రాజకీయంగా సొంతంగా పార్టీని ఏర్పాటు చేసి దానిని నిర్వహించేంత స్థాయి కవితకు లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే కవిత సొంత పార్టీ యోచన, ప్రయత్నాల వెనుక ఉ న్నది కేసీఆర్ వ్యూహమేనని అంటున్నారు.

# అమల్లోకి స్లాట్ బుకింగ్ విధానం

హైదరాబాద్, జూన్ 3

రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం? స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనుంది. ఈ విధానం అమల్లోకి రానుంది. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.ఈ సరికొత్త విధానంపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.స్లాట్ బుకింగ్ విధానంతో సత్ఫలితాలు వచ్చాయని మంత్రి పొంగులేటి చెప్పారు. పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు చేసిన చోట్ల? ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయిందని? పారదర్శకంగా మెరుగైన సేవలు అందాయని చెప్పారు. 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు.ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. గత పద్ధతితో పోల్చితే?. స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని పేర్కొన్నారు.అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ -ఏఐ) అనుసంధానంతో కూడిన చాట్బాట్ అందుబాటులో ఉ ంటుంది. ఇందుకోసం 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

వేములవాడ,జూన్ 03 (భారత శక్తి ) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతిష్ఠాత్మకమంగా తీసుకున్న ఇందిరమ్మ పథకంలో భాగంగా వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో 484 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పట్టణంలోని 15,వ వార్డులో ఐదుగురి లబ్ధిదారుల ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు, కమిటీ సభ్యుడు పుల్కం రాజు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ధ్యేయమని అన్నారు,అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి ప్రభుత్వ సహాయంతో ఇల్లు నిర్మించుకుందామని ఎదురుచూస్తున్న పేదింటి మా కల నేటితో సీఎం రేవంత్ రెడ్డి,



స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ప్రత్యేకంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, చెకుర్తి రమేష్,గెంట్యాల ప్రకాశ్, బురుగు అరుణ, వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 01 వ తేదీ నుండి జూన్ 30 వరకు జిల్లా అంతట 30 పోలీస్ యాక్ట్ 1861అమలు :జిల్లా ఎస్పీ డా.జి..జానకి షర్మిల.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 03: నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01 జూన్ 2025 నుండి 30 జూన్ 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి..జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు.

నిషేధిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము.నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి పేర్కొన్నారు.

# కామారెడ్డిలో 'యోగ వాక్' 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలు






(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 03: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా కామారెడ్డి పట్టణంలో మంగళవారం ''యోగ వాక్'' నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, పతంజలి యోగ సంస్థ సహకారంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ వీణ జెండా ఊపి యోగా వాక్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "యోగ ద్వారా మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుంది.

ప్రతిరోజూ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు. రాబోయే కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటలో ఎంతో ఆంతర్యం ఉంది, అందులో యోగకు ముఖ్యమైన స్థానం ఉంది అని తెలిపారు.ఈ యోగ వాక్‌లో ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. నీలిమా, డా. విజయ, డా. విజయలక్ష్మి, డా. చైతన్య, డా. నహీద, ఇతర వైద్య సిబ్బంది గోపాల్, శ్రీనివాస్, మహమ్మద్ బైగు, యోగా శిక్షకులు, పతంజలి కుటుంబ సభ్యులు మరియు ఆయుష్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల్లో యోగ జాగ్రత్తలు, ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగించారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 03: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం మాచారెడ్డి కేంద్రంలో గజ్యా నాయక్ తండలో రైతు వేదిక నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు సుమారు 100 మంది రైతులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) విక్టర్, ఆర్డిఓ కామారెడ్డి వీణ, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, తహసీల్దార్లు



సరళ, ఎంపీడీవో , ఎస్సై అనిల్, వ్యవసాయ అధికారి పవన్ ఎఫ్ ఆర్ ఓ దివ్య , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 03: నిర్మల్ జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్, నిర్మల్ గ్రామీణ మండలం అక్కపూర్‌లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం అక్కపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులపై అధికారులకు



పలు సూచనలు చేసారు. అనంతరం పాఠశాలలో తరగతిగదులు, ఇంకుడు గుంత, లైటింగ్ వంటి వసతులను కలెక్టర్ పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్లు సరిత, సంతోష్, ఎంపీడీవో గజానన్, గిర్ధావర్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ సాధనాలు మరియు నీట్ ఫౌండేషన్‌తో వేదం పాఠశాల విద్యలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది: సర్టిఫైడ్ విద్యా డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.




భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో షేక్ అహ్మద్, జూన్ 03: నిర్మల్ జిల్లా భైంసాలోని వేదం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆధునిక మరియు సమగ్ర విద్యకు ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలిచింది, ఈ ప్రాంతం అంతటా తల్లిదండ్రులు మరియు విద్యావేత్తల దృష్టిని ఆకర్షిస్తోంది. అడ్మిషన్లు ఇప్పుడు తెరవబడినందున, పాఠశాల ప్రపంచ పాఠ్యాంశాలు, అధునాతన బోధనా సాంకేతికతలు మరియు పిల్లల అభివృద్ధి యొక్క ప్రతి దశకు అనుగుణంగా ఉండే బలమైన విద్యా పునాదుల ప్రత్యేక సమ్మేళనం కోసం నిలుస్తుంది.ప్రీ-ప్రైమరీ స్థాయిలో, పిల్లలు ప్రత్యేకంగా రూపొందించిన ఆండ్రూస్ జోన్‌లలో సృజనాత్మకత, సమన్వయం మరియు పునాది నైపుణ్యాలపై దృష్టి సారించి ఆనందకరమైన-పూర్తి మరియు ఇంటరాక్టివ్ లెర్నింగ్‌లో పాల్గొంటారు. 1 నుండి 5 తరగతుల విద్యార్థులకు, కేంబ్రిడ్జ్ పాఠ్యాంశాలు అంతర్జాతీయ బహిర్గతం మరియు భావనాత్మక స్పష్టతను నిర్ధారిస్తాయి. ముఖ్యంగా, వేదం ఈ ప్రాంతంలో 3-%ఋ% తరగతి నుండి గణిత-ఎమాటిక్స్, సైన్స్ మరియు ఇంగ్లీష్‌లో ఒలింపియాడ్ శిక్షణను పరిచయం చేస్తుంది. 6వ తరగతి నుండి, విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ మరియు మ్యాథమెటిక్స్ విభాగాలలో నిపుణులైన అధ్యాపకులు మార్గనిర్దేశం చేస్తూ నీట్ మరియు ఐఐటి ఫౌండేషన్ కోచింగ్ అందిస్తారు. ఈ నిర్మాణాత్మక ప్రారంభ తయారీ భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు వారిని బాగా సన్నద్ధం చేస్తుంది.ఈ సంవత్సరం పాఠశాల యొక్క అత్యంత ప్రశంసించబడిన ఆవిష్కరణలలో ఒకటి అల్-ఎనేబుల్డ్ స్మార్ట్ బోర్డుల ఏకీకరణ. ఈ డిజిటల్ బోర్డులు విద్యార్థుల పురోగతిని ట్రాక్ చేయడం మరియు లీనమయ్యే, వ్యక్తిగతీకరించిన అభ్యాసాన్ని ప్రారంభించడం ద్వారా సాంప్రదాయ బోధనకు మించి ఉంటాయి.ఇది ప్రతి బిడ్డకు వారి అవసరాలకు అనుగుణంగా శ్రద్ధ మరియు మద్దతు లభించేలా చేస్తుంది.విద్యావేత్తలకు మించి, వేద్-హామ్ 600 కంటే ఎక్కువ మంది నివాస విద్యార్థులకు సమగ్ర హాస్టల్ సౌకర్యాలను అందిస్తుంది, బాలికలకు ప్రత్యేక వసతి, సేంద్రీయ భోజనం మరియు స్థిరమైన శ్రేయస్సు పర్యవేక్షణతో. క్యాంపస్‌లో రాహుల్ స్పోర్ట్స్ స్పెషాలిటీ ప్రోగ్రామ్ కింద విద్యార్థులు క్రీడలలో ప్రత్యేక శిక్షణ పొందే ఐదు పెద్ద ఆట స్థలాలు కూడా ఉన్నాయి.ఐఐఎం అహ్మదాబాద్-సర్టిఫైడ్ విద్యా డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ వేదం ఒక పాఠశాల కంటే ఎక్కువ అని - గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో విద్యను మార్చడం ఒక లక్ష్యం అని చెప్పారు. "తల్లిదండ్రులు ఇకపై తమ పిల్లలను నగరాలకు పంపాల్సిన అవసరం లేదు. మేము ప్రపంచ స్థాయి విద్యను వారి ఇంటి ముంగిటకు తీసుకువచ్చాము" అని ఆయన అన్నారు.వేదం విద్యార్థులు విద్యాభ్యాసం, ఒలింపియాడ్‌లు మరియు సమాజ సేవలో రాణిస్తూనే ఉండటంతో, పాఠశాల విద్యా నైపుణ్యం మరియు నమ్మకానికి చిహ్నంగా ఉద్భవించింది. బలమైన విలువలు మరియు భవిష్యత్తు దృక్పథంతో, వేదం నిశ్శబ్దంగా గ్రామీణ విద్యలో పరివర్తనకు నాయకత్వం వహిస్తోంది.వేదం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, భైంసా %-% 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభంనిర్మల్ జిల్లా భైంసాలోని వేదం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, ఆధునిక విద్యా విధానాలు, సాంకేతికతలతో కూడిన సమగ్ర విద్యా పద్ధతులను అందిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి కట్టుబడి ఉంది. ఈ పాఠశాల, భైంసా పట్టణంలోని నర్సింహా నగర్‌లో 4-3-5%ూ%30 వద్ద ఉన్నది. ఇది 2012లో స్థాపించబడింది మరియు ప్రాథమిక నుండి మూడవ తరగతి వరకు విద్యా సేవలు అందిస్తోంది. పాఠశాల విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా, ప్రత్యేకంగా రూపొందించిన బ్యాటరీతో నడిచే టాయ్ ట్రైన్‌ను ప్రవేశపెట్టింది. ఈ వినూత్న ప్రయోగం ద్వారా, పిల్లలు స్కూల్‌కు వెళ్లేందుకు మరింత ఉత్సాహంగా మారారు. రైలు బండి విద్యార్థులను స్కూల్ గేటు నుండి తరగతి గదుల వరకు తీసుకెళ్లి, విద్యార్థుల ఆనందాన్ని పెంచుతోంది. ఈ ప్రయోగం, పిల్లలకు ఆటతో పాటు విద్యను చేరవేసే విధానంగా ప్రశంసలు పొందింది.

అడ్మిషన్ వివరాలు:

అడ్మిషన్ ప్రారంభం: ప్రస్తుతం 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి.

అర్హత వయస్సు:

నర్సరీ తరగతి: 3 సంవత్సరాలు పూర్తి చేసిన పిల్లలు.

తరగతి %×%: 6 సంవత్సరాలు పూర్తి చేసిన పిల్లలు.

అడ్మిషన్ ప్రక్రియ:

నర్సరీ తరగతి కోసం ఓపెన్ లాటరీ ద్వారా అడ్మిషన్.

తరగతి %×% నుండి %శ% వరకు అడ్మిషన్ కోసం ఇంగ్లీష్, గణితం, విజ్ఞాన శాస్త్రాలపై పరీక్షలు నిర్వహిస్తారు.

అవసరమైన డాక్యుమెంట్స్‌తో కూడిన ఫారం, నిర్దిష్ట తేదీకి ముందు పాఠశాల కార్యాలయంలో సమర్పించాలి. వేదం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, ఆధునిక విద్యా విధానాలతో పిల్లల అభివృద్ధికి కట్టుబడి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే పౌరులను తయారు చేయడంలో నిబద్ధతతో ఉంది. అందువల్ల, ఈ పాఠశాల పిల్లల విద్యాభివృద్ధికి ఉత్తమ వేదికగా నిలుస్తుంది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 03: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు, ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి మంజూరి పత్రాలు అంధ చేసినారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం పత్రాన్ని కలెక్టర్ లబ్ధిదారురాలు పిట్టల రాధిక కు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిడి.విజయపాల్ రెడ్డి ఎంపిడిఒ తాసిల్దార్, స్పెషల్ ఆఫీసర్ దీహౌసింగ్ ఎఈ హౌసింగ్ ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూన్ 03: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం గ్రామంలో బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మద్ది ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోపాలపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి నల్లమల ప్రతాప్ భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొక్కిరేణి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, సీసీ రోడ్డు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ



సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

# దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం రూపకల్పన: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



-జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

-ఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూ భద్రత కల్పిస్తాం

-మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు

-నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ







ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జూన్ 03:దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు.డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు.దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ టెనెన్సీ యాక్ట్ 1950 ద్వారా పేదలకు భూ హక్కులను కల్పించామని , 1971 ఆర్.ఓ.ఆర్. చట్టం, 1973 భూ సంస్కరణల కారణంగా రైతులకు చాలా మేలు జరిగిందని, ఈ చట్టాల కారణంగా భూమి లేని నిరుపేదలకు మిగులు భూమి పంపిణీ చేసి వారికి గౌరవం కల్పించామని అన్నారు. 2020 సంవత్సరంలో వచ్చిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని, భూమి హక్కులు లేకపోయినా అదనంగా పాస్ పుస్తకాలు అందించడం, గత చట్టాల వల్ల వచ్చిన భూ హక్కులను కాల రాస్తూ మరొకరి పేరు మీద భూములు ఎక్కించడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు. మార్పులు, చేర్పులు చేసేందుకు రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చట్టం తీసుకుని వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అందరి సలహాలు స్వీకరించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో భూమి సుంకం చెల్లించే సమయంలో రైతులు తమ పేరిట భూములు ఉన్నాయని వివరాలను చెక్ చేసుకునే సౌలభ్యం ఉండేదని, ధరణి చట్టం వల్ల అటువంటి అవకాశం లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూమి అమ్మకాల, కొనుగోలు వివరాలను అప్ డేట్ చేస్తూ, భూ రికార్డులను మాన్యువల్ గా రాసి పంచాయతీ కార్యాలయంలో అతికించడం జరుగుతుందని అన్నారు.భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని, ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని, అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ, భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారుల దగ్గరే పరిష్కరించుకునేలా అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. భూముల ధరలు పెరిగిపోవడం వల్ల అన్నదమ్ములు, స్నేహితుల మధ్య కూడా గొడవలు జరిగి హత్యల వరకు దారి తీస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, మన శక్తి మేరకు వేగవంతంగా సర్వే చేసి నిఖార్సైన రికార్డులు తయారు చేస్తామని అన్నారు.దేశంలో శాంతి భద్రతలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను సాధించిందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడుతుందని మంత్రి అన్నారు. భూముల రికార్డులు సక్రమంగా నిర్వహించేందుకు రైతులు, భూ యాజమానుల నుంచి టోకెన్ అమౌంట్ సేకరించాలని మంత్రి సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఒకే సంవత్సరంలో 36 వేల కోట్ల రూపాయలను నేరుగా అందించామని తెలిపారు. నాట్లకు ముందే రైతు భరోసా పథకం నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత క్రింద ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేసిందని, వీటిని గుడిసెలలో ఉండే పేదలను ఎంపిక చేసి అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక అనర్హుడికి ఇండ్లు కేటాయించినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్లు విశాలంగా ఉంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ముందుకు రావాలని మంత్రి తెలిపారు. దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం మన జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో, గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు.భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను, రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు.ప్రజల నుంచి ఒక రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వారికి ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, పేదలకు చుట్టంగా భూ భారతి చట్టం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఆగస్టు 15 నాటికి ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు భద్రత కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని 413 గ్రామాలలో సరైన భూ రికార్డులు, నక్షాలు లేవని, వీటిలో 5 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టి దేశంలోని 5 ప్రముఖ సంస్థల ద్వారా సర్వే చేస్తున్నామని, వీటిలో ములుగుమాడు గ్రామం కూడా ఉందని అన్నారు. డ్రోన్, డిజిపిఎస్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి కొలతలలో ఎటువంటి పొరపాటు లేకుండా పకడ్బందీగా నక్షా తయారు చేస్తామని అన్నారు. భూ హక్కులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న గతంలో సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని, నేడు రెవెన్యూ కోర్టుల ద్వారా అధికారుల వద్ద వాటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని, అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమూరు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామని, అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు.సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూముల సర్వే చివరి సారిగా 1950 లలో కొంతమేర జరిగిందని, అనంతరం చిన్న కుటుంబాలు ఏర్పడి నప్పటికీ చాలా కాలం వరకు సర్వే జరగలేదని అన్నారు. భూముల సర్వే నెంబర్లలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే, 40 లక్షల వరకు మాత్రమే మ్యాప్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విలేజ్ మ్యాప్ లేని 413 గ్రామాల్లో నూతనంగా సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ములుగుమాడు గ్రామం నుంచి సర్వే ప్రారంభమవుతుందని కమీషనర్ తెలిపారు. డ్రోన్, డిజిపిఎస్ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే చేస్తామని, దీని వల్ల ఖచ్చితమైన భూ కొలతలు తీసుకోవచ్చని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ, విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని సిసిఎల్ఏ కమీషనర్ తెలిపారు. ప్రభుత్వమే సర్వే చేయకుండా భూ యాజమాన్యులు కూడా ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నమోదు చేసి అనుమతి తీసుకుంటే భూ సర్వే క్రింద నమోదు అవుతుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ములుగుమాడు గ్రామంలో ఉన్న ప్రతి ఇంచు భూమికి సర్వే చేసి పట్టా పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా భూ హక్కు దారులకు అందిస్తామని అన్నారు. పారదర్శకంగా సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 15 నాటికి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ ములుగుమాడు గ్రామంలో చేపట్టే పైలెట్ సర్వే కార్యక్రమం చాలా కీలకమైందని, ఇందులో వచ్చే ఫలితాలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ములుగుమాడు గ్రామంలో కనీసం 4 నెలల పాటు ఈ సర్వే జరుగుతుందని, గ్రామ పెద్దలు సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ములుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు.భూములు సర్వే చేసిన తర్వాతే యాజమాన్య హక్కులు స్పష్టంగా తెలుస్తాయని, భూమి పంచుకునే సమయంలో సర్వే చేసుకోని కారణంగా పట్టాలో ఒక భూమి ఉంటే మనకు కబ్జాలో మరో భూమి ఉంటుందని, నక్షాలు లేని ములుగుమాడు గ్రామంలో సర్వే చేయాల్సిన అవసరం ఉందని గమనించి ఈ ప్రక్రియ చేపట్టామని అన్నారు.భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. గతంలో జరిగిన సర్వే ఆధారంగా భూ రికార్డులు ఉన్నాయని ప్రస్తుతం ములుగు మాడు గ్రామంలో సర్వే పైలట్ ప్రాజెక్ట్ చేస్తున్నామని, ఆదునిక సాంకేతికత డిజిపిఎస్ వ్యవస్థ, డ్రోన్ లను వినియోగిస్తూ భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి చనిపోయిన మృతదేహాలను గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే మదన్ మోహన్







(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 03: ఎల్లారెడ్డి మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నిజాంసాగర్ బ్యాక్ వాటర్స్ లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతు అయి చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చనిపోయిన విద్యార్థుల భౌతిక కాయలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు చనిపోవడం చాల బాధాకరం అని అన్నారు. చేతికి అందివచ్చిన కొడుకులను కోల్పోయిన విద్యార్థుల తల్లితండ్రులకు తీరని లోటు అన్నారు. విషయం తెలియగానే తాను తీవ్ర మనస్థాపానికి గురి అయినట్టు ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కి తెలిపారు. ప్రభుత్వం నుండి సహాయం వారి కుటుంబాలకు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చందుర్తిలో మినీ స్టేడియంకు ప్రభుత్వం కృషి చేయాలి:స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజ్జు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో సయ్యద్ అలి, రాజన్న సిరిసిల్ల, జూన్ 03 (భారత శక్తి): చందుర్తి మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేసి క్రీడలకు పెద్దపీట వేయాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజ్జు అన్నారు.చందుర్తి మండల కేంద్రంలోని హై స్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న సిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్, కాంగ్రెస్ నేత పులి సత్యం గౌడ్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు , క్రీడలతో మానసిక ఉల్లాసం ,శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రీడ మైదానాలు లేకపోవడం వలన క్రీడాకారులు క్రీడలపై ఆసక్తి చూపలేకపోతున్నారని, వెంటనే ప్రభుత్వం అన్ని మండలాల్లో మినీ స్టేడియాలు ఏర్పాటు చేసినట్లయితే క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్ గౌడ్, రాకేష్, వెంకటేష్, యాకూబ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల్లో ఈ విషయాలు పట్టించుకోవద్దు




స్టాక్ మార్కెట్లు కొత్త జీవన కాలగరిష్ఠాలకు చేరుకున్నాయి. దీంతో చాలామంది పెట్టుబడులు పెట్టాలనే ఆలోచనతో వస్తున్నారు. అదే సమయంలో ఇప్పటికే మదుపు చేసిన వారు లాభాలను స్వీకరించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక వ్యూహంతో మార్కెట్లో మదుపు చేసే వారు పట్టించు కోకూడని విషయాలు కొన్ని ఉంటాయి. అవేమిటో పరిశీలిద్దాం..పెట్టుబడి అనేది వ్యక్తిగత ప్రయాణం. మీ లక్ష్యాలు ఇతరులతో పోల్చినప్పుడు భిన్నంగా ఉంటాయని మర్చిపోవద్దు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు అనువైన పథకాన్ని ఎంచుకోవాల్సింది మీరే. ఇతరులకు ప్రయోజనం చేకూర్చినవి మీకు నప్పకపోవచ్చు. అందుకే, పెట్టుబడి నిర్ణయాలు ఎప్పుడూ మీ సొంత పరిశోధనపైనే ఆధారపడి ఉండాలి. ఇతరుల సంపాదన గురించి అనవసరంస్టాక్ మార్కెట్లో తాము పెద్ద మొత్తంలో సంపాదిస్తున్నాం అంటూ ఇటీవలి కాలంలో సామాజిక వేదికలపై చెబుతున్న వారు పెరిగారు. ఇలాంటి వాటిలో ఎంత మేరకు వాస్తవం ఉందో ఎవరూ చెప్పలేరు. ఒక షేరు ధర పెరుగుతుంది, తగ్గుతుంది అని చెబుతూ ఉన్న వారి మాటలు పట్టించుకోవద్దు. వారు సంపాదిస్తున్నారు కదా అని మనమూ ఆయా షేర్లలో మదుపు చేయడం ప్రారంభిస్తే, నష్టపోయే ప్రమాదం ఉంది. మనం పెట్టుబడులు పెట్టే సమయానికి వారు ఆ షేర్ల నుంచి బయటకు రావచ్చు. తర్వాత వాటిని ఎప్పుడు అమ్మాలో మనకు తెలియదు. తగ్గితే.. ఎప్పుడు కోలుకుంటాయో ఎవరూ చెప్పరు. సామాజిక వేదికలపై తమను అనుసరించే వారిని పెంచుకునేందుకు చెప్పే మాటలు విశ్వసించకూడదు. సెబీ ఇప్పటికే ఈ విషయంపై మదుపరులను పలు సందర్భాల్లో హెచ్చరించిన సంగతి మర్చిపోవద్దు. ప్రతి పెట్టుబడిదారుడి పరిస్థితి ప్రత్యేకంగా ఉంటుంది. ఆర్థిక లక్ష్యాలు, పెట్టుబడి వ్యూహాలు, నష్టభయం భరించే శక్తి మారుతూ ఉంటాయి. వారి తీసుకున్న నిర్ణయాల ప్రభావం మన మీద ఉండకుండా చూసుకోవాలి. ఎవరైనా ఒక షేరు గురించి విపరీతంగా ప్రచారం చేస్తుంటే.. దానికి దూరంగా ఉండటమే కొన్నిసార్లు మేలని స్టాక్ మార్కెట్ నిపుణుల సూచన.

స్వల్పకాల హెచ్చుతగ్గులుస్టాక్ మార్కెట్లో ఏం జరుగుతుందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదే. కానీ, రోజువారీ హెచ్చుతగ్గుల్ని చూసి సంతోషించడం లేదా విచారించడం మాత్రం సరికాదు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యూహంతో మదుపు చేస్తున్న వారు స్వల్పకాలిక విషయాలను పట్టించుకోవద్దు. మీరు ఎంచుకున్న షేర్లలో కొన్ని పెరుగుతుంటాయి. మరికొన్ని తగ్గుతాయి. తగ్గిన షేర్లను ఎంచుకోవడం మీరు చేసిన పొరపాటేమీ కాదు. కేవలం కొన్ని సాంకేతిక కారణాల వల్ల అవి తాత్కాలికంగా తగ్గొచ్చు. స్వల్పకాలిక పనితీరును చూసి, దీర్ఘకాలిక అంచనాకు రాలేమని గుర్తించాలి. పెట్టుబడి దీర్ఘకాలిక ప్రయాణం. మీ లక్ష్యాలకు తగ్గట్టుగా అవి ఉన్నాయా లేదా అని మాత్రమే పరిశీలించాలి. క్రమశిక్షణగా, ఓపికగా ఉండాలి. మార్కెట్లో ఎంత ఎక్కువ సమయం ఉంటే.. అంత మంచి రాబడులు వస్తాయని చరిత్ర చెబుతోంది. స్టాక్ మార్కెట్లో మదుపు చేయాలంటే ఉన్నత విద్యావంతులై ఉండాలి అనే అపోహ ఇప్పటికీ చాలామందిలో ఉంది. ఇది నిజం కాదు. మార్కెట్ గురించి అర్థం చేసుకునే పరిజ్ఞానం ఉంటే చాలని ఇప్పటికే చాలామంది మదుపరులు నిరూపించారు. క్రమశిక్షణ, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉండగల సామర్థ్యం ఉంటే చాలు. భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు, హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం ప్రధానం. ఆశ, అత్యాశకు మధ్య తేడా తెలుసుకోలేకపోతే పేలవమైన పెట్టుబడి నిర్ణయాలకు దారి తీస్తుంది. ఎంత ధరకు కొంటున్నాంఒక షేరు కోసం ఎంత ధర చెల్లించారు అన్నది ఎప్పుడూ కీలకమే. మంచి షేరును, మంచి ధరకు కొనుగోలు చేయాలన్నది మార్కెట్ సూత్రం. ఉదాహరణకు మీరు ఒక షేరును రూ.200 వద్ద కొనుగోలు చేశారు. కంపెనీ పనితీరు బాగాలేక దాని ధర రూ.150కి పడిపోయిందనుకుందాం. సగటు చేసే క్రమంలో మరిన్ని షేర్లను కొంటుంటారు. రూ.100కు పడినా దాన్ని వదలకుండా కొంటూనే ఉంటారనుకుందాం. అప్పుడు మీ దగ్గర ఆ షేర్ల సంఖ్య పెరుగుతుంది. కానీ, లాభాలు కాదు. ధర పడిపోతున్న షేర్లను కొంటూ సగటు చేయాలన్న ఆలోచన ఉండకూడదు. ఒక సంస్థ వాటాలను కొనుగోలు చేసేప్పుడు గత పనితీరు కాకుండా, వర్తమాన, భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి. వ్యాపారావకాశాలు ఎలా ఉంటాయని చూడాలి. అప్పుడే లాభదాయకమైన నిర్ణయాలు తీసుకోగలరు.

# ఐటీ రిటర్నులు ఫైల్ చేస్తే కలిగే ప్రయోజనాలు తెలుసా?



గత ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేసేందుకు సమయం వచ్చేసింది. జులై 31 లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. నిర్దేశించిన పరిమితికి మించి ఆదాయం ఉన్నప్పుడు.. నిర్ణీత శ్లాబుల్లో పన్ను చెల్లించాలి. నిబంధనల మేరకు ఆదాయపు పన్ను రిటర్నులనూ సమర్పించాలి. ఆదాయపు పన్ను పరిధిలోకి రానివారూ రిటర్నులు దాఖలు చేయొచ్చు. అంతేకాదు నిర్ణీత గడువులోగా రిటర్నులు ఫైల్ చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం..రుణం కోసం లేదా వీసా దరఖాస్తు సమయంలోనూ పన్ను రిటర్నులు ఉపయోగపడతాయి. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలకు రుణం మంజూరుకోసం ఆదాయ రుజువు సమర్పించాల్సి ఉంటుంది. అందుకు రిటర్నులు సాయపడతాయి. దీంతో పాటు వీసా దరఖాస్తు సమయంలో ఐటీఆర్ సమర్పించడం వల్ల వీసా జారీ అవకాశాలు పెరుగుతాయి. ఐటీఆర్ ఫైల్ చేయడం వల్ల ఒక ఆర్థిక సంవత్సరంలో వచ్చే నష్టాలను తదుపరి సంవత్సరానికి జత చేయొచ్చు. అంటే పాత నష్టాలను భవిష్యత్తు ఆదాయానికి జతచేసి పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చన్నమాట. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ లేదా ఇతర వెంచర్లలో పెట్టుబడులు పెట్టే వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఐటీ రిటర్నులు గుర్తింపు రుజువుగా ఉపయోగపడతాయి. ఏదైనా అధికారిక పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఈ పత్రాలు ఐడెంటిటీ ప్రూఫ్‌గా ఉపయోగించుకోవచ్చు. నిర్దిష్ట సమయంలో ఐటీఆర్‌లను ఫైల్ చేసే వ్యక్తి క్రెడిట్ ప్రొఫైల్ మెరుగవుతుంది. క్రెడిట్ బ్యూరోలు క్రెడిట్ యోగ్యతను అంచనా వేసే సమయంలో దీన్ని పరిగణనలోకి తీసుకుంటాయి. దీంతో తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. వ్యాపారాల కోసం, ప్రభుత్వ టెండర్ల కోసం బిడ్డింగ్ చేయాలన్నా.. ఐటీఆర్ ఫైల్ చేయడం కీలకం. రుజువుగా ఇది ఉపయోగపడుతుంది. అంతే కాదు టెండర్లను గెలుచుకొనే అవకాశాన్ని పెంచుతుంది.

# మీ డబ్బు సురక్షితంగా..



ఆర్థిక లావాదేవీలు డిజిటల్‌లో సులువుగా చేసేస్తున్నాం. అదే సమయంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భద్రత అనేది కీలకంగా మారుతోంది. సైబర్ నేరగాళ్లు మోసపూరితంగా రహస్య సమాచారాన్ని తస్కరిస్తూ, మన కష్టార్జితాన్ని కాజేస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు కొన్ని రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్షణాల్లో చెల్లింపులు పూర్తి కావడంతో యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ఎంతో ఆదరణ పొందింది. ఈ లావాదేవీలు నిర్వహించేందుకు ఎన్నో యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఎంచుకునేటప్పుడు కచ్చితంగా అధికారిక యాప్ స్టోర్ల నుంచే డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేయాలి. పేరున్న యాప్‌లను వినియోగించడమే ఎప్పుడూ మంచిది. వీటితోపాటు తీసుకోవాల్సిన మరికొన్ని జాగ్రత్తలు ఏమిటంటే..మీ డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను ఎప్పుడు, ఎలా ఉపయోగించాలన్న విషయాన్ని పరిమితం చేయండి. మీ కార్డు అందించిన బ్యాంక్ యాప్, వెబ్‌సైటులో.. దీనికి సంబంధించి తగిన సూచనలు ఇవ్వండి. ఆన్‌లైన్, పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్స్, ట్యాప్ అండ్ పేలకు పరిమితులను విధించండి. దీనివల్ల మీ డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను ఎవరైనా అనధికారికంగా ఉపయోగించినప్పుడు ఎక్కువ నష్టం వాటిల్లకుండా ఉంటుంది. అంతర్జాతీయ లావాదేవీలను ఎప్పుడూ నిలిపి ఉంచడమే ఉత్తమం.

క్రెడిట్ కార్డు వివరాలు, పిన్, లాగిన్ పాస్‌వర్డ్‌ల వంటి రహస్య సమాచారాన్ని ఎప్పుడూ, ఎవరితోనూ పంచుకోవద్దు. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం మానుకోండి. ఉచిత వై-ఫైని ఉపయోగించడమూ మంచిది కాదు. ఇలాంటివి వాడుతున్నప్పుడు బ్యాంకింగ్ లావాదేవీలు చేయకూడదు. ప్రతి లావాదేవీకీ సమాచారం వచ్చేలా చూసుకోండి. ప్రాథమిక, యాడ్ ఆన్ కార్డులను వినియోగించినప్పుడు సందేశాలు ఇ-మెయిల్, ఎస్ఎంఎస్‌ల రూపంలో అందాలి. అనధికార లావాదేవీల కోసం మీ క్రెడిట్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలి. కార్డులతో బిల్లులు చెల్లిస్తున్నప్పుడు కాస్త జాగ్రత్తగా ఉండాలి. మీ కార్డుతో బిల్లు చెల్లించినప్పుడు, పిన్‌ను స్వయంగా మీరే నమోదు చేయండి. పీఓస్ విషయంలో ఏదైనా అసాధారణంగా అనిపిస్తే, వెంటనే సందేహించాలి. సురక్షిత చెల్లింపు గేట్‌వేలను అందించే విశ్వసనీయ వెబ్‌సైట్లలో మాత్రమే కొనుగోళ్లు చేయండి. అదనపు భద్రత కోసం మీ ఖాతాకు రెండంచెల అధీకృత విధానాన్ని ఎంచుకోండి. బీమా పాలసీల ప్రీమియం చెల్లించాలి,

# యులిప్.. ఎప్పుడు తీసుకోవాలంటే..



బీమా.. పెట్టుబడి కలిసి ఉండే యూనిట్ ఆధారిత బీమా పాలసీ(యులిప్)లు కాస్త భిన్నమైన పథకాలనే చెప్పాలి. ఇప్పటి వరకూ వీటిని బీమా సంస్థలు పెట్టుబడి పథకాలుగానే చెబుతూ పాలసీదారులకు విక్రయించేవి. భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) వీటిని పెట్టుబడి పథకాలుగా ప్రచారం చేయొద్దని ఆదేశాలు జారీ చేయడంతో ఇప్పుడు ఇవి మళ్లీ చర్చల్లోకి వచ్చాయి. వీటిని ఎంచుకోవడం మంచిదేనా? వివరాలు చూద్దాం. చాలామంది యులిప్‌లు అంటే మ్యూచువల్ ఫండ్ పథకాలే అని అనుకుంటారు. దీనికి కారణం లేకపోలేదు. బీమా సంస్థలు ఈ పాలసీలకు చెల్లించిన ప్రీమియంలో మోర్టాలిటీ ఛార్జీలను మినహాయించి, మిగతా మొత్తాన్ని ఫండ్లలో మదుపు చేస్తుంటాయి. దీంతో ఒక విధంగా వీటినీ ఫండ్లతోనే పోలుస్తుంటాయి. కొత్తగా వచ్చిన నిబంధనతో బీమా సంస్థలు యులిప్‌లను బీమా పాలసీలుగానే ప్రచారం చేయాలి. దీనివల్ల పాలసీదారులకు మరింత స్పష్టత వస్తుంది. పెట్టుబడిగా చూడకుండా.. యులిప్‌లను తీసుకోవాలని అనుకున్నప్పుడు కొన్ని అంశాలను తప్పకుండా పరిశీలించాల్సి ఉంటుంది. అయిదేళ్ల లాకిన్..యులిప్‌లు తీసుకున్నప్పుడు వాటిల్లో కనీసం అయిదేళ్లపాటు కొనసాగాలి. కాబట్టి, దీర్ఘకాలిక లక్ష్యాలున్న వారు వీటిని ఎంచుకోవడం మంచిది. వీటికి చెల్లించిన ప్రీమియం ఏడాదికి రూ.2.5లక్షల లోపు ఉంటే, వ్యవధి తీరిన తర్వాత వచ్చిన మొత్తంపై పన్ను వర్తించదు. పిల్లల చదువులు, వారి వివాహంలాంటి ఖర్చులకు ఉపయోగపడేలా వీటిని ఎంచుకోవచ్చు. ఇందులో ప్రీమియం వైవర్ రైడర్ ఉంటుంది. పాలసీదారుడికి ఏదైనా జరిగితే, పాలసీ వ్యవధి తీరేవరకూ అది కొనసాగేందుకు ఇది తోడ్పడుతుంది. కాబట్టి, ఆర్థిక రక్షణ, లక్ష్యాల సాధన కోసం దీన్ని ఎంచుకోవచ్చు.

వెంటనే నగదుగా..యులిప్‌లు దీర్ఘకాలిక అవసరాల కోసమే. అత్యవసరాల్లో పెట్టుబడిని వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదు. మరోవైపు యులిప్‌లు విధించే మోర్టాలిటీ ఛార్జీలు టర్మ్ బీమా ప్రీమియం కన్నా అధికంగానే ఉండే అవకాశం ఉంది. టర్మ్ పాలసీ తీసుకొని, మిగతా మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసినప్పుడు బీమా రక్షణ అధికంగా లభించడంతోపాటు, పెట్టుబడులపై రాబడీ కాస్త ఎక్కువగానే అందుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

రెండు రకాలుగా..యులిప్‌లు తీసుకున్నప్పుడు పరిశీలించాల్సిన మరో ముఖ్యమైన అంశం.. పాలసీదారుడికి ఏదైనా జరిగినప్పుడు నామినీకి పరిహారం ఎలా ఇస్తారన్నది చూసుకోవడం. కొన్ని పాలసీ విలువ, పెట్టుబడి విలువలో ఏది ఎక్కువగా ఉంటే ఆ మొత్తం అందిస్తాయి. కొన్ని రకాల పాలసీలు.. పాలసీ మొత్తంతోపాటు, యూనిట్ల విలువనూ కలిపి చెల్లిస్తాయి. మీ ఆర్థిక లక్ష్యాలు, అవసరాలను బట్టి, ఈ రెండింటిలో ఏ రకం ఎంచుకోవాలన్నది నిర్ణయించుకోవాలి. ఎవరు తీసుకోవచ్చు.. క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లిస్తూ, ఆర్థిక క్రమశిక్షణ కావాలని కోరుకునేవారు. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేస్తూ, హెచ్చుతగ్గులకు ఆందోళన చెందే వారికి. 10 ఏళ్లకు మించి పెట్టుబడులు కొనసాగించాలని అనుకునేవారు. ప్రీమియం వైవర్ ప్రయోజనం పొందాలనుకునే వారుఅవసరమైనప్పుడు వెంటనే పెట్టుబడులు ఉపసంహరించుకోవాలనే ఆలోచన ఉన్నవారు, క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించడం సాధ్యం కాని వారు వీటిని తీసుకోకపోవడమే మంచిది.

# పదవీ విరమణ ప్రణాళిక ఎలా ఉండాలి?



పదవీ విరమణ అనేది జీవితంలో ఎవరికైనా ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది పని జీవితం నుంచి విశ్రాంతి కాలానికి మారడాన్ని సూచిస్తుంది. కానీ, చాలామంది పదవీ విరమణ అనంతరం ఖర్చులను తట్టుకోవడానికి తగిన ప్రణాళికతో ఉండరు. భారత్‌లో మెజారిటీ ప్రజలకు పదవీ విరమణ కోసం ఎలా ప్లాన్ చేయాలో ఇప్పటికి తెలియదు. ఇటీవల ఒక ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ నిర్వహించిన సర్వే ప్రకారం.. నలుగురిలో ముగ్గురు భారతీయులు తమ పదవీ విరమణ కోసం పొదుపు చేయడంలో విఫలమవుతున్నారని తేలింది. ఇలాంటి వారు చివరి సంవత్సరాల్లో పిల్లలపై ఆధారపడుతున్నారు. అందుకే పటిష్ఠమైన పదవీ విరమణ పెట్టుబడి ప్రణాళిక ఎవరికైనా అవసరం. పదవీ విరమణ ప్రణాళిక అనేది ఒక ఆర్థిక నిర్వహణ మాత్రమే కాదు. ఇది రిటైరైన వ్యక్తి భవిష్యత్‌ను ఆర్థిక కష్టాలను ఎదుర్కోకుండా జీవితాన్ని గడపడానికి తగిన స్వేచ్ఛను ఇస్తుంది. పదవీ విరమణ ప్రణాళిక ఆర్థిక భద్రతకు మించిన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అందుచేత, పదవీ విరమణ అనంతరం ఆర్థికంగా సురక్షితమైన, సంతృప్తికరమైన జీవితం గడపడానికి కచ్చితమైన పదవీ విరమణ ప్రణాళిక అవసరం. పదవీ విరమణ ప్రణాళిక

వృద్ధాప్యంలో ఆర్థిక స్థిరత్వం, స్వాతంత్ర్యం కోసం పదవీ విరమణ ప్రణాళిక చాలా కీలకం. పెరుగుతున్న ఆయుర్ధాయం, కుటుంబాలు చిన్నవి కావడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఆరోగ్య సంరక్షణ ఖర్చులతో సురక్షితమైన పదవీ విరమణ జీవితాన్ని ప్లాన్ చేయడం చాలా అవసరం. పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయం రావడం ఆగిపోతుంది. సంవత్సరాల తరబడి సేకరించిన పొదుపు మాత్రమే ఆదాయ వనరుగా మిగులుతుంది. అందుచేత ప్రతి ఒక్కరూ పదవీ విరమణ తర్వాత జీవితం కోసం బాగా ఆలోచించదగిన పదవీ విరమణ ప్రణాళికను కలిగి ఉండాలి. పనిచేసే ఉద్యోగ జీవితం నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత సౌకర్యవంతమైన జీవనశైలిని అనుభవించడంలో పదవీ విరమణ ప్రణాళిక కీలకపాత్ర పోషిస్తుంది. పదవీ విరమణ ప్రణాళిక ఎందుకు అవసరమంటే.. ఇది పదవీ విరమణ తర్వాత క్రమమైన ఆదాయం లేనప్పుడు, పాత జీవనశైలి ఏ మాత్రం తగ్గకుండా కొనసాగించడానికి వీలు కల్పిస్తుంది. పదవీ విరమణ జీవితంలో ఆరోగ్య సంరక్షణ, ప్రయాణాలు, విశ్రాంతి కార్యకలాపాలు వంటి ఖర్చులను కవర్ చేయడానికి గణనీయమైన పొదుపు అవసరం. పదవీ విరమణ నిధిని నిర్ణయించేటప్పుడు మీ ప్రస్తుత జీవనశైలి, అభిరుచులు, ఆసక్తులు, పదవీ విరమణ తర్వాత మీ అవసరాలు, మీపై ఆధారపడిన వారి సంఖ్య మొదలైనవాటిని పరిగణనలోకి తీసుకోవాలి. అంతేకాకుండా ప్రతి సంవత్సరం పెరిగే ద్రవ్యోల్బణాన్ని మర్చిపోకూడదు. ఆయుర్ధాయం

పదవీ విరమణ తర్వాత జీవించే కాలం ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. వైద్యరంగ పురోగతి వల్ల పురుషులు, మహిళలు అందరికీ ఆయుర్ధాయం పెరుగుతోంది. ఆరోగ్య సంరక్షణ విధానాలు మెరుగవ్వడం వల్ల జనాభాలో సగానికి పైగా 78, అంతకంటే ఎక్కువ సంవత్సరాలు జీవిస్తున్నారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ కార్యకలాపాలు, జీవనశైలిలో మార్పులు వల్ల ఆయుర్ధాయంలో పెరుగుదల భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. దాంతో అధిక కాలం జీవన వ్యయంతో పాటు ద్రవ్యోల్బణం కూడా కాలక్రమేణా పెరుగుతుంది. పదవీ విరమణ చెందినవారు ఎంత ఎక్కువ కాలం జీవిస్తారో, అంత డబ్బు అవసరం అవుతుంది. సుదీర్ఘ జీవితకాలం కోసం సిద్ధం కావడానికి ఎక్కువ మొత్తాన్ని ఆదా చేయాల్సి ఉంటుంది. ఆరోగ్య సంరక్షణపదవీ విరమణ తర్వాత జీవన వ్యయాలలో వైద్య, ఆరోగ్య రంరక్షణ ఖర్చులు చాలా ముఖ్యమైన అంశం. ఆదాయంలో దాదాపు 15%-20% ఖర్చులు రూపంలో సాధారణ ఆరోగ్య సంరక్షణ కోసం అవుతాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అంతేకాకుండా వయసు పెరిగే కొద్దీ ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరుగుతాయే గానీ తగ్గవు. ప్రతి రోజూ మందులు, ఆరోగ్య పరీక్షలు, ట్రీట్‌మెంట్స్, కొన్ని దశల్లో ఒక మెడికల్ అటెండెంట్‌ను కూడా నియమించుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి ఖర్చులను ప్రతి ఒక్కరూ పరిగణనలోకి తీసుకోవాలి. భారత్‌లో ఆరోగ్య సంరక్షణ ద్రవ్యోల్బణం దాదాపు 14%. అందువల్ల పదవీ విరమణ కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కోసం ప్రత్యేక నిధిని కలిగి ఉండడం చాలా అవసరం. పెట్టుబడి ఎక్కడ

పదవీ విరమణ ప్రణాళికకు అనువైన వివిధ పెట్టుబడి మార్గాలున్నాయి. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) వంటి స్థిర రాబడిని అందించే పన్ను ప్రయోజనాన్ని అందించే సంప్రదాయ పథకాలు ఉన్నాయి. ఈక్విటీ-లింక్డ్ సేవింగ్స్ స్కీం (ఈఎల్ఎస్ఎస్)లు ఎక్కువ రిస్క్‌తో ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా అధిక రాబడికి అవకాశం ఉంటుంది. ఇంకా మ్యూచువల్ ఫండ్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం కూడా ఎక్కువ పదవీ విరమణ నిధిని సమకూర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. ఉదాహరణకు యాన్యుటీ రిటైర్మెంట్ ప్లాన్‌లో పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. మ్యూచువల్ ఫండ్ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ నిధిని సమకూర్చుకోవచ్చు. వివిధ పథకాల మదుపు డిపాజిట్లు కాంపౌండింగ్ ప్రయోజనంతో పెట్టుబడులపై స్థిరమైన రాబడిని అందిస్తాయి. అయితే, రిస్క్‌ను తగ్గించడానికి, రాబడిని పెంచుకోవడానికి మీ పెట్టుబడులను వైవిధ్యపర్చడం చాలా కీలకం. ముందుగానే మదుపుపదవీ విరమణ కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు మీ పెట్టుబడులను వ్యూహాత్మకంగా లెక్కించడం అవసరం. మీ పదవీ విరమణ లక్ష్యాలను నిర్దేశించుకోవడం, విరమణ అనంతరం ఎంత డబ్బు అవసరమో లెక్కించడం, దీనికి పొదుపులను పెంచుకోవడానికి పెట్టుబడులు పెట్టడం వంటివి ఈ ప్రణాళికలో ఉండాలి. పదవీ విరమణ ప్రణాళికలో మదుపును క్రమశిక్షణతో ముందుగానే ప్రారంభించడం ద్వారా అధిక ఆర్థిక ప్రయోజనాన్ని పొందొచ్చు. కాలక్రమేణా గణనీయమైన పదవీ విరమణ నిధిని సమకూర్చుకోవచ్చు. ఉపాధి పొందిన ప్రారంభంలోనే వీలైనంత త్వరగా పదవీ విరమణ వ్యూహాన్ని అమలు చేయడం ఎవరికైనా ఉత్తమం. ఉదాహరణకు 30వ ఏటనే ప్రతి నెలా రూ.10 వేలను మదుపు చేయడం ఆరంభించి 60 సంవత్సరాలు వయసు వచ్చేవరకు మదుపు కొనసాగిస్తే 12% రాబడితో దాదాపు రూ.3.53 కోట్లు సమకూర్చుకోవచ్చు. అదే 40వ ఏటన రూ.10 వేలతో మదుపు ప్రారంభిస్తే రూ.1 కోటి మాత్రమే సమకూర్చుకునే వీలుంది. ఆలస్యం చేసేకొద్దీ సమకూర్చుకునే నిధి తగ్గిపోతుంది. దీనివల్ల దీర్ఘకాలిక ప్రణాళిక లేకుండా పదవీ విరమణ పొందినవారు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడమే కాకుండా వారి జీవన నాణ్యతపై రాజీ పడాల్సి ఉంటుంది. అత్యవసర నిధిపనిచేసేటప్పుడే కాదు పదవీ విరమణ చెందిన తర్వాత కూడా అత్యవసర నిధి అవసరం చాలా ఎక్కువ పడుతుంది. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం చాలా సాధారణం. ఈ వయసు వారికి ఆరోగ్య బీమా ఉన్న అనేక షరతులు, నియమ నిబంధనలు వర్తిస్తాయి. కాబట్టి, దాని మీద పూర్తిగా ఆధారపడలేం. వైద్యపరమైన అత్యవసర పరిస్థితి తలెత్తితే, తగిన చికిత్సను పొందడానికి ఎవరికైనా డబ్బు అవసరం కావచ్చు. సరైన పదవీ విరమణ ప్రణాళికతో, ఊహించని పరిస్థితులను నిర్వహించడానికి అత్యవసర నిధిని సమకూర్చుకోవాలి. రుణ బకాయిలుపదవీ విరమణ ప్రణాళిక.. ఆర్థిక భద్రతకు మించిన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. మీ పదవీ విరమణ అనంతర జీవనశైలిని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేలా చేయడానికి ప్రతి ఒక్కరూ 60 ఏళ్లు వచ్చేనాటికి రుణ రహితంగా పదవీ విరమణ చేయాలనే లక్ష్యంతో ఉండాలి.

# ఐపీఎల్ ట్రోఫీ గెలిచే అవకాశం ఏ టీమ్‌కి ఎక్కువగా ఉందంటే?

ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేత ఎవరనేది మరికొన్ని గంటల్లో తేలనుంది. నేడు (మంగళవారం) రాత్రి 7:30 గంటలకు అహ్మదాబాద్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , పంజాబ్ కింగ్స్ ఫైనల్‌లో పోటీపడనున్నాయి. ఇరు జట్లూ సమఉజ్జీలుగా ఉన్న నేపథ్యంలో గెలుపు



ఎవరిని వరిస్తుందనే అంశం క్రీడాభిమానులందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈనేపథ్యలో పలువురు ఫ్యాన్స్.. అంతర్జాలంలో అందుబాటులో ఉన్న ఏఐలను ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ గురించి అడిగారు. అవి ఏం సమాధానం చెప్పాయంటే...

'ఎక్స్ గ్రాక్' ఎటు మొగ్గు చూపిందో తెలుసా!

'అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, ఆర్సీబీ కాస్త ఆధిక్యంలో ఉన్నట్లు కనిపిస్తోంది! క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌పై ఈ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ నేతృత్వంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలింగ్ విభాగం బలంగా ఉంది, విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ మంచి ఫామ్‌లో ఉండటం, ఆర్సీబీకి సానుకూలాంశం. అయితే, క్వాలిఫయర్ 2లో ముంబయి ఇండియన్స్ ను పంజాబ్ కింగ్స్ ఓడించింది. శ్రేయస్ అయ్యర్ ( 87 పరుగులతో అజేయంగా నిలిచి పంజాబ్‌కు విజయాన్ని అందించాడు. లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ వంటి ఆటగాళ్లతో వారి బ్యాటింగ్ బలంగా ఉంది. కైల్ జెమీసన్, యుజ్వేంద్ర చాహల్ బౌలింగ్ కూడా అద్భుతంగా ఉంది. అయినప్పటికీ, ఆర్సీబీతో వారు ఆడిన గత మ్యాచ్‌లో ఓటమి వల్ల పంజాబ్‌కింగ్స్‌పై కాస్త ఒత్తిడి ఉంది' అని 'ఎక్స్ గ్రాక్' విశ్లేషిస్తోంది.

'జెమిని' ఏం తేల్చిందంటే..!

'తమ తొలి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెండు జట్ల మధ్య జరుగుతున్న ఫైనల్ ఇది. ఆర్‌సీబీ కన్నా పంజాబ్ కింగ్స్ కాస్త ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది. పంజాబ్‌లో ఏ జట్టునైనా సవాలు చేసే బ్యాటింగ్ సత్తా ఉంది. కానీ మ్యాచ్ ఫలితం మాత్రం ఆ రోజు ప్రదర్శనపై ఆధారపడి ఉండనుంది. అలాగే టాస్, వాతావరణ పరిస్థితుల్లాంటి అంశాలు ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్‌లో ఎవరు గెలుస్తారో చెప్పడం కాస్త కష్టమే. కానీ నేను పంజాబ్ కింగ్స్ వైపు కాస్త మొగ్గు చూపుతాను' అని జెమిని చెప్పింది.

'చాట్ జీపీటీ' జోస్యం ఏంటంటే..!

'ఈ సీజన్‌లో పంజాబ్‌కింగ్స్‌పై ఆర్సీబీ మునుపటి విజయాలు, క్వాలిఫయర్- 1లో నిర్ణయాత్మక గెలుపును పరిగణనలోకి తీసుకుంటే బెంగళూరుకే కాస్త విజయావకాశాలున్నాయి. అయితే ముంబయి ఇండియన్స్‌పై పంజాబ్ కింగ్స్ ఇటీవలి ప్రదర్శన, శ్రేయస్ అయ్యర్ ఫామ్, కెప్టెన్సీని చూస్తే ఆర్సీబీకి గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది' అని చాట్ జీపీటీ జోస్యం చెబుతోంది.

'మెటా' మాట ఏంటో తెలుసా...!

'పంజాబ్ కింగ్స్ లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉంది. కానీ క్వాలిఫయర్-1లో ఆర్సీబీ చేతిలో ఓడిపోయింది. అయినప్పటికీ క్వాలిఫయర్-2లో ముంబయిని ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. ఇక టీ20లో క్రికెట్‌లో అయితే అసలే అంచనా వేయలేం. మొత్తానికి ఈ రెండు జట్ల మధ్య ఫైనల్‌లో రసవత్తర పోరు మాత్రం జరుగుతుంది' అని మెటా ఏఐ విశ్లేషించింది.

మొత్తం మీద ఏఐలు అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా.. తమ అంచనాలు, విశ్లేషణలు, ఊహాగానాలు ఏంటో చెప్పినా.. మ్యాచ్‌కు ముందే ఏ జట్టు గెలుస్తుంది అని కచ్చితంగా అంచనా వేయడం కష్టం. క్షేత్రస్థాయిలో ఏ జట్టునూ తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఈ లెక్కన ఈ రోజు రాత్రి (మంగళవారం) 7:30 గంటలకు మైదానంలో రసవత్తర పోరుకు రంగం సిద్ధమైనట్లే! ఈ ఫైనల్ మ్యాచ్.. అభిమానులకు క్రీడా పండగే! తుదిపోరులో ప్రతి బంతీ ఉత్కంఠపూరితమే.. ప్రతి పరుగూ ఉద్విగ్న భరితమే!

# కొడితే కొట్టాలి.. కోహ్లీ కొట్టాలి

మరికొన్ని గంటల్లో ఐపీఎల్ ( 2025 టోర్నీని ఎవరు గెలవనున్నారో తేలనుంది. అహ్మదాబాద్ వేదికగా ఈ రోజు (మంగళవారం) రాత్రి 7:30కు ఫైనల్ పోరులో ఆర్సీబీ , పంజాబ్ కింగ్స్ పోటీ పడనున్నాయి. ఆర్సీబీ ఇప్పటికే



క్వాలిఫయర్-1లో పంజాబ్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ ( కేవలం 12 పరుగులకే పరిమితమయ్యాడు. కానీ అంతకుముందు మ్యాచుల్లో జట్టును తన బ్యాటింగ్‌తో ముందుండి నడిపించాడు. మొత్తంగా విరాట్ కోహ్లీ ఈ సీజన్‌లో మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. నిలకడగానూ రాణిస్తున్నాడు. క్వాలిఫయర్-1లో ఆర్సీబీ బౌలర్లు.. పంజాబ్ కింగ్స్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి జట్టుకు విజయాన్ని అందించారు. ఫైనల్‌లో మాత్రం బ్యాటర్లు, ముఖ్యంగా విరాట్ కోహ్లీ విజృంభించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు.

దుమ్ము రేపుతూ.. దుమ్ము చూపుతూ!

ఐపీఎల్ 18వ సీజన్‌లో ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు ఆడిన విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌లో దుమ్ము రేపాడు. 614 రన్స్‌తో అత్యధిక పరుగులు చేసిన వీరుల జాబితాలో అయిదో స్థానంలో కొనసాగుతున్నాడు. కోహ్లీ కంటే ముందు మిచెల్ మార్ష్ (627), శుభ్‌మన్ గిల్ (650), సూర్యకుమార్ యాదవ్ (717), సాయి సుదర్శన్ (759) ఉన్నారు. ఫైనల్‌లో కోహ్లీ రాణిస్తే.. ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలవడంతో పాటు, తాను మూడో స్థానానికి దూసుకెళ్లే అవకాశమూ ఉంది.

హాఫ్ సెంచరీల్లో విరాటే టాప్..!

కోహ్లీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఏకంగా ఎనిమిది హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. అర్ధసెంచరీల పరంగా విరాటే టాప్‌లో ఉన్నాడు. 63 ఫోర్లు, 19 సిక్స్‌లూ బాదాడు. వ్యక్తిగత అత్యధికం 73లి పరుగులు. పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న ఫైనల్‌లో ఈ ఛేజ్ మాస్టర్ బ్యాట్ ఝుళిపించి ఓ భారీ ఇన్నింగ్స్ ఆడితే మాత్రం విజయం ఆర్సీబీనే వరించే అవకాశం ఉంది. సాధారణంగా ఎంత స్టార్ బ్యాటర్లు అయినా ఒత్తిడికి చిత్తవుతారు. కానీ కోహ్లీ మాత్రం ఎంత ఒత్తిడి ఉంటే... అంతగా రాణిస్తాడు. కాబట్టి ఈ ఫైనల్‌లో కచ్చితంగా విరాట్ తన బ్యాట్‌కు పని చెబుతాడని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు.

ఈసారి ఎలాగైనా సరే..!

ఆర్సీబీ ఇంతకుముందు 2009, 2011, 2016లో ఐపీఎల్ ఫైనల్‌కు వెళ్లింది. కానీ దురదృష్టవశాత్తూ ఈ మూడుసార్లూ ఆఖరి మెట్టు మీద బోల్తా పడింది. 2016లో కోహ్లీనే బెంగళూరు సారథిగా వ్యవహరించాడు. 2009 ఐపీఎల్ ఫైనల్‌లో ఆర్సీబీ, దక్కన్ ఛార్జర్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ 8 బంతుల్లో 7 పరుగులు మాత్రమే చేశాడు. 2011 ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్‌లో బెంగళూరు, చెన్నై సూపర్‌కింగ్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో విరాట్ 32 బంతుల్లో 35 రన్స్ చేశాడు. 2016 ఐపీఎల్ తుదిపోరులో ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఛేజ్ మాస్టర్ 35 బంతుల్లో 54 పరుగులు రాబట్టాడు. ఏ ఆటగాడికీ సాధ్యం కానివిధంగా ఐపీఎల్ ప్రారంభం నుంచీ ఒకే జట్టు (ఆర్సీబీ) తరఫున కోహ్లీ ఆడుతున్నాడు. గతంలో కెప్టెన్‌గా సాధించలేని ట్రోఫీని ఈసారి జట్టు సీనియర్‌గా విరాట్ సొంతం చేసుకోవాలని ఆర్సీబీ, కోహ్లీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఏదిఏమైనా ఈ విషయం మరికొన్ని గంటల్లోనే తేలనుంది!

# అనుష్క శర్మతో డేటింగ్‌లో ఉన్నప్పుడు ఒత్తిడికి గురయ్యా : విరాట్ కోహ్లీ

విరాట్ కోహ్లీ , అనుష్క శర్మ కలిసి ఓ వాణిజ్య ప్రకటనలో నటించారు. మూడు నిముషాల 40 సెకన్లపాటు సాగే ఈ ప్రకటన విరుష్క జోడీ దుబాయిలోని ఓ భవంతి మీద ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో సేద తీరడంతో ప్రారంభమవుతుంది. అప్పుడు అనుష్క శర్మ దుబాయి స్కైలైన్‌ను చూస్తూ.. 'ఈ దృశ్యం చాలా అందంగా ఉంది' అంటారు. విరాట్, అనుష్కల రోజూవారీ కార్యకలాపాలు విలాసవంతమైన భోజనం, బీచ్‌లో పారాగ్లైడింగ్‌తో సాగుతాయి. ఇలాంటి సాహసాల తర్వాత కూడా వారు చాలా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఇతర అతిథులతో కలిసి నృత్యం చేస్తూ గడుపుతారు.

ఈ సమయంలో వీరు తమకు సమీపంలో ఉన్న మరో జంటను చూస్తారు. వారి రిలేషన్ షిప్ గురించి అంచనాలు వేస్తుంటారు. ఆ సమయంలో ఆ జోడీలోని అబ్బాయి కాస్త ఆందోళనగా ఉన్నట్లు కనిపిస్తాడు. అప్పుడు కోహ్లీ తన గతాన్ని నెమరు వేసుకుంటాడు. 'అతడు ఒత్తిడిలో ఉన్నాడు. అప్పట్లో నేను కూడా ఇలానే ఆందోళనకు గురయ్యా' అని అంటాడు. అనంతరం కోహ్లీ, అనుష్క ఎడారిలో డిన్నర్ చేస్తారు. రాత్రి క్యాంపింగ్ ఫైర్ వేసుకుంటారు. ఆ తర్వాతి హాలిడే గురించి వారు వేసుకునే ప్లానింగ్‌తో ఆ యాడ్ ముగుస్తుంది.

గతంలో విరాట్ కోహ్లీ, ఒక ఇంటర్వ్యూలో తన జీవితాన్ని అనుష్క శర్మ ఎలా ప్రభావితం చేసిందో వివరించాడు. 'ఆమె నా జీవితంలో కొత్త ఉత్సాహాన్ని తీసుకు వచ్చింది. ఆమెను కలుసుకోకముందు నేను పరిపూర్ణ వ్యక్తిని కాదు. మంచి మనిషిగా మారడంలో ఆమె నాకు ప్రేరణ ఇచ్చింది. నాకు తెలిసిన అత్యంత అద్భుతమైన మహిళతో జీవితం గడపడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నా. మేం ప్రతిరోజూ ఒకరిని ఒకరు ప్రేమించుకున్నాం. మా అనుబంధం చుట్టూ ఎప్పుడూ ప్రేమతో ఉండేది' అని విరాట్ కోహ్లీ ఆ ముఖాముఖిలో చెప్పాడు.

విరుష్క (విరాట్‌కోహ్లీ, అనుష్క శర్మ) జంట.. ఇటలీలో 2017లో వివాహం చేసుకుంది. ఈ జంటకు వామిక, అకాయ్‌లు జన్మించారు. అనుష్క శర్మ చివరిసారిగా 'ఖాలా' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించింది. దీనికి ముందు, ఆమె 2018లో షారుఖ్ ఖాన్, కత్రినా కైఫ్‌లతో కలిసి 'జీరో' చిత్రంలో కనిపించింది. ఆమె



భారత మహిళా క్రికెటర్ జులన్ గోస్వామి జీవితం ఆధారంగా నిర్మించిన 'చక్దా ఎక్స్‌ప్రెస్'లో నటించింది. కానీ ఈ చిత్రం విడుదల తేదీ ఇంకా ఖరారు కాలేదు.

## కోహ్లీ కోసం టైటిల్ సాధించేందుకు ప్రయత్నిస్తాం: ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్

: రెండు నెలలకు పైగా హోరాహోరీగా సాగిన ఐపీఎల్ 2025 తుది దశకు వచ్చింది. రేపే (జూన్ 3) అహ్మదాబాద్ వేదికగా ఫైనల్ జరగనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ( పంజాబ్ కింగ్స్ టైటిల్ పోరులో తలపడనున్నాయి. ఇరుజట్ల మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశముంది. ఎందుకంటే ఈ రెండు జట్లు ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఛాంపియన్‌గా నిలవలేదు. ఇప్పుడు ఆ కల సాకారం చేసుకునే అవకాశం రావడంతో ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకూడదని భావిస్తున్నాయి. పైగా, ఈ రెండు టీమ్‌ల మధ్యే తొలి క్వాలిఫయర్ జరగ్గా.. పంజాబ్‌ను ఆర్సీబీ చిత్తు చేసి ఫైనల్ చేరింది. ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకుని టైటిల్ సాధించాలని పంజాబ్ ప్రణాళికలు రచిస్తోంది.

మరోవైపు, ఇప్పటికే మూడుసార్లు చేజారిన టైటిల్‌ను ఈ సారి ఎలాగైనా దక్కించుకోవాలని ఆర్సీబీ వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఈ మ్యాచ్‌కు ముందు బెంగళూరు కెప్టెన్ రజత్ పటీదార్ మాట్లాడాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ )పై ప్రశంసలు కురిపించాడు. 'కోహ్లీ కొన్నేళ్లుగా టీమ్‌ఇండియా, ఆర్సీబీకి ఎంతో సేవ చేశాడు. ఫైనల్ మ్యాచ్‌లో గెలవడం చాలా ముఖ్యం. కోహ్లీ కోసం, ముఖ్యంగా అతడి అభిమానుల కోసం ఫైనల్‌లో గెలవడానికి ప్రయత్నిస్తాం' అని పటీదార్ పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో విరాట్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. 14 మ్యాచ్‌ల్లో 614 రన్స్ చేశాడు. ఈ ఏడాది బెంగళూరు తరఫున అత్యధిక పరుగులు చేసింది కోహ్లీనే.

కీలక ఆటగాడు టిమ్ డేవిడ్ ఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడో లేదో అనే దానిపై పటీదార్ అప్‌డేట్ ఇచ్చాడు. సోమవారం రాత్రి వైద్యులు అతడిని పరీక్షిస్తారని, ఆ తర్వాతే అతడు ఆడాలా?వద్దా అని నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నాడు. 'ఫైనల్‌లో ఆర్సీబీ లాంటి జట్టుకు నాయకత్వం వహిస్తున్నప్పుడు సహజంగానే ఎన్నో అంచనాలుంటాయి. కానీ, నేను ఎల్లప్పుడూ నా నియంత్రణలో ఉన్న వాటిపై దృష్టి సారిస్తాను. వర్తమానంలో ఉండటానికి ప్రయత్నిస్తాను. ఈ కెప్టెన్సీ ప్రయాణం నాకు గొప్ప అనుభవం. కొంతమంది అత్యుత్తమ కెప్టెన్‌లు, విదేశీ ఆటగాళ్లతో కలిసి ఆడటం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ప్రశాంతమైన, సురక్షితమైన జట్టు వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టి సారించాను. మా జట్టులో దేశవాళీ ప్లేయర్స్‌తోపాటు అంతర్జాతీయ ఆటగాళ్లు ఆత్మవిశ్వాసంతో ఉంటారు. మేం ఈ దశలో ఫైనల్ గురించి ఎక్కువగా ఆలోచించడం లేదు. మా అత్యుత్తమ క్రికెట్ ఆడతాం. ఫైనల్‌లో శ్రేయస్‌ని మళ్లీ ఎదుర్కోవడం యాదృచ్ఛికం. కానీ ఈ సవాలు కొత్తది. మేము దానికి సిద్ధంగా ఉన్నాం' అని పటీదార్ వివరించాడు.

# కార్ల్‌సన్‌కు గుకేశ్ షాక్




స్టావెంజర్: ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే)పై ప్రపంచ ఛాంపియన్ గుకేశ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. క్లాసికల్ గేమ్‌లో అతడిపై తొలిసారి విజయం సాధించాడు. నార్వే చెస్ టోర్నమెంట్ ఆరో రౌండ్లో కార్ల్‌సన్‌ను గుకేశ్ ఓడించాడు. నాలుగు గంటల పాటు సాగిన గేమ్ ఆసాంతం కార్ల్‌సన్ ఆధిక్యంలో ఉన్నాడు. కానీ ఓ పెద్ద తప్పిదంతో అతడు దెబ్బతిన్నాడు. అవకాశాన్ని ఉపయోగించుకున్న గుకేశ్.. విజయాన్నందుకున్నాడు. నల్లపావులతో ఆడి గుకేశ్ నెగ్గడం విశేషం. ఈ గెలుపుతో ఈ టోర్నీలో కార్ల్‌సన్‌తో తొలి గేమ్‌లో ఎదురైన పరాభవానికి గుకేశ్ ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. ఓటమితో తీవ్ర అసహనానికి గురైన కార్ల్‌సన్ పిడికిలితో బోర్డును బలంగా గుద్దాడు. ఆ తర్వాత గుకేశ్‌తో కరచాలనం చేశాడు. గుకేశ్ మాత్రం ఎప్పటిలాగే ప్రశాంతంగా కనిపించాడు. ఈ విజయంతో గుకేశ్ (8.5) పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకున్నాడు. మరో గేమ్‌లో అర్జున్ ఇరిగేశి (7.5) అర్మగెడాన్ టైబ్రేక్‌లో వీ యి (చైనా)పై విజయం సాధించాడు. కార్ల్‌సన్ (9.5), అమెరికా గ్రాండ్‌మాస్టర్ కరువానా (9.5) సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. మహిళల విభాగంలో కోనేరు హంపి (9.5).. అర్మగెడాన్ టైబ్రేక్‌లో వైశాలి (8) చేతిలో ఓడింది. అయినా హంపి ఉక్రెయిన్‌కు చెందిన ముజ్‌చుక్ (9.5)తో కలిసి అగ్రస్థానంలో ఉంది.

# శుక్లా చేతికి బీసీసీఐ పగ్గాలు

దిల్లీ: బీసీసీఐ తాత్కాలిక అధ్యక్షుడిగా సీనియర్ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పగ్గాలు చేపట్టనున్నాడు. ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీకి వచ్చే నెలలో 70 ఏళ్లు నిండుతున్న నేపథ్యంలో అతని స్థానాన్ని శుక్లా భర్తీ చేయనున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. 2022లో సౌరభ్ గంగూలీ స్థానంలో బోర్డు అధ్యక్షుడిగా నియమితుడైన బిన్నీ.. జులై 19న 70 ఏళు పూర్తిచేసుకుంటాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం కార్యవర్గ సభ్యుడి వయోపరిమితి 70 ఏళ్లు దాటకూడదు. 65 ఏళ్ల శుక్లా 2020 నుంచి బోర్డు ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. సెప్టెంబరులో వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో ఎన్నికలు జరిగే వరకు శుక్లా తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. "నిబంధనల ప్రకారం సీనియర్ కార్యవర్గ సభ్యుడు బాధ్యతలు స్వీకరిస్తాడు. సెప్టెంబరులో ఎన్నికలు జరిగే వరకు శుక్లా అధ్యక్ష పాత్ర పోషిస్తాడు" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీ (కాంగ్రెస్)గా ఉన్న శుక్లా.. గతంలో ఐపీఎల్ ఛైర్మన్‌గా పనిచేశాడు.

# మీరేమైనా చరిత్రకారులా?.. కమల్‌హాసన్‌కు కర్ణాటక హైకోర్టు ప్రశ్న

: ‘థగ్ లైఫ్’ విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. నేడు దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. ‘ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని’ వ్యాఖ్యానించింది.



“మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారు?” అని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది.

క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకు?

“క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చు” అని కోర్టు పేర్కొంది.

కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, ‘పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే’ అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ ‘కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు. ఇప్పుడు మీ సినిమాను రక్షించాలని కోరుతున్నారు’ అని కోర్టు వ్యాఖ్యానించింది.

ఇటీవల జరిగిన ‘థగ్ లైఫ్’ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమయ్యాయి. దీంతో ఆయన వ్యాఖ్యలపై అధికార, విపక్ష పార్టీలతో పాటు కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా తీవ్రంగా స్పందించాయి. ఈ క్రమంలోనే ‘థగ్‌లైఫ్’ని కర్ణాటకలో నిషేధించాలని కోరుతూ కేఫ్‌సీసీ హైకోర్టును ఆశ్రయించింది.

# వర్కింగ్ అవర్స్.. అలా అడగడంలో తప్పులేదు: మణిరత్నం

: నటీనటులు 8 గంటలు మాత్రమే షూటింగ్‌లో పాల్గొంటామని డిమాండ్ చేయడంలో తప్పు లేదన్నారు స్టార్ దర్శకుడు మణిరత్నం ప్రస్తుతం సినీప్రియులంతా ఎదురుచూస్తోన్న ‘థగ్ లైఫ్’ ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అంశం గురించి మాట్లాడారు. గత కొన్ని రోజులుగా వర్కింగ్ అవర్స్ అనేది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. దీపికా పదుకొణె దీని కారణంగా ఓ భారీ ప్రాజెక్ట్‌ను వదులుకున్నారని వార్తలు వస్తోన్న నేపథ్యంలో మణిరత్నం దీని గురించి మాట్లాడారు. అలాగే మరికొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.




“ఇది సరైన డిమాండే అని నేను భావిస్తాను. ఇంకా చెప్పాలంటే అలా అడిగే స్థితిలో నటీనటులు ఉన్నందుకు సంతోషిస్తున్నాను. ఒక దర్శకుడిగా నేను ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాను. అలా అడగడంలో తప్పు లేదు. అది అవసరమైన విషయమే. దానికి ప్రాధాన్యం ఉండాలని భావిస్తున్నా. అందరూ దాన్ని అంగీకరించాలి. అర్థం చేసుకోవాలి” అని అన్నారు.

ఇక ఇదే ఇంటర్వ్యూలో రజనీకాంత్‌తో మరో సినిమా తీయనున్నట్లు వస్తోన్న వార్తలపై కూడా మణిరత్నం స్పందించారు. వీరిద్దరూ కలిసి 1991లో ‘దళపతి’ చేశారు. రెండేళ్ల క్రితం ‘పొన్నియిన్ సెల్వన్ 2’ ఆడియో లాంచ్‌లో రజనీకాంత్ సందడి చేయడంతో వీరి కాంబోలో మరోసారి సినిమా రానుందని ఊహాగానాలు మొదలయ్యాయి. వీటిపై దర్శకుడు స్పందిస్తూ.. “మీరు ఈ విషయాన్ని రజనీకాంత్‌ను అడగాలి. లేదంటే వేచి చూడాలి. ఏం జరుగుతుందో మనకు తెలియదు” అన్నారు.

‘థగ్ లైఫ్’ తర్వాత కొన్ని రోజులు విరామం తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు మణిరత్నం చెప్పారు. “ఈ సినిమా తర్వాత నేను కొంతకాలం విరామం తీసుకునేందుకు ప్లాన్ చేస్తున్నా. నా దగ్గర ప్రస్తుతం నాలుగు స్క్రిప్ట్‌లు ఉన్నాయి. కానీ వాటిలో ఏదీ పూర్తిగా సిద్ధం కాలేదు. అన్నీ గొప్ప కథలే” అని చెప్పారు. కమల్ హాసన్ – మణిరత్నం కాంబోలో భారీస్థాయిలో రూపొందిన థగ్ లైఫ్ జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నేనెంత అదృష్టవంతురాలినో ఇప్పుడు తెలుస్తోంది

“నా ప్రయాణంలో కఠినమైన పాఠాలు ఉండవు.. అన్నీ విలువైనవే ఉంటాయ”ని అంటోంది అందాల తార రష్మిక ‘పుష్ప’ చిత్రాలతో శ్రీవల్లిగా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న ఈ భామకు ప్రస్తుతం అవకాశాలు వరుస కడుతున్నాయి. ఇటీవలే సల్మాన్‌ఖాన్‌తో కలిసి ‘సికందర్’ చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ఈ సినిమా బాక్సాఫీసు వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఇప్పుడీ విషయంపై స్పందిస్తూ.. జీవితంలో ఏదీ శాశ్వతం కాదని అర్థం చేసుకుంటే ఒత్తిడి ఉండదని చెప్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక.. తన సినీ ప్రయాణంలోని విమర్శలు, ఒత్తిళ్ల గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.



“నిజం చెప్పాలంటే నా చిన్నప్పటి నుంచి ఈ రంగంలోకి అడుగుపెడతానని ఎప్పుడూ ఊహించలేదు. అసలు నటన అనేది నా ప్రణాళికలోనే లేదు. కానీ ఈ వృత్తి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే.. నేను ఆ రోజు ధైర్యంతో ఒక్క అడుగు ముందుకు వేసినందుకు సంతోషంగా ఉంది. నా కెరీర్‌ని అర్థవంతమైన మార్గంలో తీసుకెళ్తున్న ఇలాంటి రంగంలో నేనూ భాగమైనందుకు ఎంత అదృష్టవంతురాలినో ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది”.

ఎలాంటి పరిస్థితుల్లోనైనా తోడుగా నిలుస్తారు

“ఇన్నేళ్ల నా సినీప్రయాణంలో విజయాలు, విమర్శలు, ఒత్తిళ్లు చాలానే ఉన్నాయి. కానీ జీవితంలో ఏదీ శాశ్వతం కాదని నాకు తెలుసు. ఈ విషయం గురించి నేను ఇంతక ముందు కూడా మాట్లాడాను. ఒక రోజు మనం అనుకున్నట్లుగా ఉండకపోవచ్చు. మరుసటి రోజు మాత్రం అంతా మారిపోతుంది. జీవితంలో ఏం జరిగినా ఈ రోజు గడిచిపోతుందనే నమ్మకంతో ఉండాలి. దీంతో పాటు నిన్ను నమ్మే వ్యక్తులు నీ చుట్టూ ఉండాలి. ఈ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా నా కుటుంబం, స్నేహితుల నుంచి కచ్చితంగా నాకు మద్దతు ఉంటుంది. ఒడుదొడుకులను ఎదుర్కోవడంలో ఎప్పుడూ అండగా ఉంటారు. అందుకే విమర్శలయినా, విజయమైనా ప్రతి క్షణాన్ని ఆస్వాదించడానికే ప్రయత్నిస్తుంటా”.

మనసుకు నచ్చితేనే..!

“కెరీర్ విషయంలో ఎప్పుడూ స్థిరంగా ఉంటాను. నేను అందరికి ఇచ్చే సలహా కూడా ఇదే. మిమ్మల్ని.. మీ మనసును సంతోషపెట్టేది మాత్రమే చేయాలి. వాటినే అనుసరించాలి. చిన్నతనం నుంచి అన్నింటిలో భయపడుతూ.. సిగ్గుపడుతూ ఉండే ప్రతి ఒక్కరికి నేను చెప్పే ముఖ్యమైన విషయం... ముందు మీరు ఇంట్లో నుంచి బయటకు ధైర్యంగా అడుగుపెట్టండి. మీ కోసం ఎదురు చూస్తున్న వాటిని సొంతం చేసుకోండి. కూర్గ్ లాంటి చిన్న పట్టణంలో పుట్టిన నేను.. నేడు ఈ స్థాయిలో ఉన్నానంటే కూడా అదే కారణం. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగడమే జీవితం”.

దానిపై దృష్టి పెట్టడమే ఉత్తమం

“2016లో ‘కిరిక్ పార్టీ’తో మొదలైన నా సినీప్రయాణంలో కఠినమైన పాఠాలు ఉండవు. నా కెరీర్‌కు అవసరమైన విలువైన అభ్యాసాలు మాత్రమే ఉంటాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఒక పనిని ఎంచుకుంటే అందులో 100శాతం మీ బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నించండి. కానీ అందరినీ సంతోషపెట్టాలనే భారాన్ని మోయకండి. జీవితంలో మీ ఆనందమే మీకు ముఖ్యం. దానిపైనే దృష్టి పెట్టడం ఉత్తమం. మీరు నిజంగా కోరుకునే దాని కోసమే ముందుకు వెళ్లండి. మిమ్మల్ని మీరు నమ్ముకోవడమే ముఖ్యం”.

ఎంత విభిన్నమో అంత ప్రత్యేకం

“ప్రస్తుతం నేను భాషతో సంబంధం లేకుండా బహుళ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్నా. ప్రేక్షకులకు ఆ చిత్రాల్ని చూపించడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. ఇప్పుడు రాబోయే సినిమాలు నా కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిపోతాయనే నమ్మకం ఉంది. ఎంచుకున్న ప్రతి సినిమా ఒకదానికొకటి ఎంత విభిన్నమైనవో.. అంత ప్రత్యేకమైనవి”.

# ‘ది రాజా సాబ్’ ఆగమనం.. అదిరిపోయే అప్‌డేట్ పంచుకున్న టీమ్

: ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ ‘ది రాజా సాబ్’ భారీ అంచనాల మధ్య రానున్న ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణ సంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా టీజర్ జూన్ 16న రానున్నట్లు తెలిపింది. అలాగే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నట్లు ప్రకటించింది ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను పంచుకుంది.




ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి ‘ది రాజాసాబ్’ పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి.

అభిమానులకు పండగే..

రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ దర్శకుడు మారుతీ పోస్ట్ పెట్టారు. ‘మీ అందరకీ ప్రామిస్ చేసినట్లే మీరు కోరుకున్నట్లు ప్రభాస్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూస్తారు. ఆరోజు అభిమానులకు పండగే. మీలో జోష్ నింపేందుకు మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి’ అని క్యాప్షన్ పెట్టారు. మారుతి – ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. తమన్ ఇప్పటికే ఈ సినిమాలో నాలుగు పాటలు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. వైవిధ్యమైన థీమ్స్‌తో వీటిని డిజైన్ చేసినట్లు వెల్లడించారు.

# ‘హిట్..’ దర్శకుడితో యంగ్ హీరో మూవీ

శ్రీకాంత్ తనయుడిగా ఇండస్ట్రీకి పరిచయమై ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు నటుడు రోషన్ మేక ఇప్పుడీ యంగ్ హీరో విజయవంతమైన ‘హిట్’ సిరీస్ సినిమాలతో సినీప్రియులకు చేరువైన శైలేశ్ కొలను దర్శకత్వంలో నటిస్తున్నట్లు తెలుస్తోంది.



ఇటీవలే ‘హిట్ 3’తో విజయాన్ని అందుకున్నారు శైలేశ్.. ఇప్పుడు రోషన్‌తో ఓ ప్రేమ కథను రూపొందించనున్నట్లు బాక్సాఫీస్ వద్ద టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం.

ఇక ప్రస్తుతం రోషన్ రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న ‘ఛాంపియన్’లో నటిస్తున్నారు. స్పోర్ట్స్ నేపథ్యంలో ఇది రానుంది. 70 శాతం షూటింగ్ పూర్తయింది. అలాగే మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో రానున్న ‘వృషభ’లోనూ రోషన్ నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని నంద కిషోర్ తెరకెక్కిస్తున్నారు.

# ఈ ఆహారాలతో జీవిత కాలం పెంచుకోవచ్చు.. అవేంటంటే..?

ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా మన జీవితాన్ని ఆరోగ్యంగా ఉంచుకునే వీలుంటుంది. అదేవిధంగా జీవిత కాలాన్ని కూడా పెంచుకోవచ్చు అంటున్నారు పరిశోధకులు. కొన్ని రకాల ఆహారాలను నిత్యం తీసుకోవడం ద్వారా జీవిత కాలాన్ని పురుషుల్లో 13 ఏండ్ల వరకు.. మహిళల్లో 10 సంవత్సరాల వరకు పెంచుకోవచ్చునంటున్నారు.

పీఎల్ఓఎస్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, ఒక మహిళ తన 20 ఏండ్ల వయస్సులో మంచి ఆహారం తీసుకోవడం ప్రారంభిస్తే.. తన జీవిత కాలాన్ని 10 సంవత్సరాలు పెంచుకోవచ్చు. అలాగే ఒక పురుషుడు తన జీవితానికి 13 సంవత్సరాలు జోడించుకోవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం వృద్ధుల జీవిత కాలాన్ని కూడా పొడిగిస్తుందని ఈ అధ్యయనంలో వెల్లడించారు. నిత్యం తీసుకునే ఆహారంలో పచ్చి ఆకుకూరలు, కూరగాయలు క్రమం తప్పకుండా తీసుకుంటే 80 ఏండ్ల వృద్ధుడు కూడా ప్రయోజనం పొందవచ్చని వారు సూచిస్తున్నారు. ఈ వయస్సులో ఆహారంలో మార్పుతో వృద్ధులు తమ జీవిత కాలాన్ని 3.5 సంవత్సరాల వరకు పెంచుకోవచ్చునని వారు సెలవిస్తున్నారు.



సమతుల ఆహారం దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని, అకాల మరణం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీర్ఘాయువు కోసం అత్యంత ప్రయోజనకరమైన ఆహారాలైన చిక్కుళ్ళు.. ముఖ్యంగా బీన్స్, బఠానీలు, కాయధాన్యాలు తీసుకోవాలి. తృణధాన్యాలే కాకుండా వాల్ నట్స్, బాదం, పిస్తాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కూడా వ్యాధులు రాకుండా ఉంటాయి. ఆకులు, ధాన్యపు ఆహారాలు మనల్ని ఎక్కువ కాలం జీవించడానికి సహాయపడతాయని తమ అధ్యయనంలో పేర్కొన్నారు.

దీర్ఘాయువులో ఆహారం పాత్రపై నార్వేకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. దీని కోసం ఒక నమూనాను తయారు చేసి.. రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడం ద్వారా పురుషులు లేదా స్త్రీలు దీర్ఘాయువుతో ఎలా సంబంధం కలిగి ఉన్నారో పరిశీలించారు. అలాగే, సమతుల ఆహారం తీసుకున్న వారిలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎలా ఆధిపత్యం చెలాయిస్తాయో గుర్తించారు. మన జీవిత కాలాన్ని పెంచుకునేందుకు నిత్యం పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకునేలా ప్లేట్‌ను సిద్ధం చేసుకోవాలి.

# జీర్ణవ్యవస్థ మెరుగవాలంటే ఈ మూడూ కీలకం!

న్యూఢిల్లీ : మనం తీసుకునే ఆహారం సాఫీగా జీర్ణమై మలినాలు విసర్జింపబడితేనే మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది. జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తేనే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతాం. కొన్ని అనారోగ్యాలు, దురలవాట్లతో జీర్ణవ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. ఇలాంటి పరిస్థితి గ్యాస్, మలబద్ధకం, కడుపునొప్పి వంటి అనర్థాలకు దారితీస్తుంది. జీర్ణవ్యవస్థ సజావుగా, ఆరోగ్యంగా ఉండాలంటే మూడు అంశాల్లో జాగ్రత్తలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు.



ఆహారం జీర్ణమవడంలో ద్రవపదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకుంటూ నిత్యం తగినంత నీరు తాగాలి. ద్రవపదార్థాలు శరీరం పోషకాలను గ్రహించేలా చేయడంలో సహకరిస్తాయి. అదేసమయంలో అధిక మోతాదులో చక్కెర కలిసిన శీతల పానీయాలను తీసుకోవడం మానుకోవాలి. ఇక జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసేందుకు క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక శ్రమ తప్పనిసరని పలు అధ్యయనాలు వెల్లడించాయి.

వాకింగ్, పైలేట్స్, రన్నింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలను ఎంచుకోవచ్చు. ఇక జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేయడంలో ఆహారం పాత్ర ను విస్మరించలేం. ఆహారంలో ఫైబర్ పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు తరచూ తీసుకోవాలి. ఇక తీపిపదార్థాలు, ఉప్పు, రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లను పరిమిత మోతాదులో తీసుకోవాలి.

# గర్భిణులు ఈ యోగాసనం వేస్తే ఇంత లాభమా?



గర్భిణులను మానసిక ఒత్తిళ్లు, శారీరక సమస్యలు వెంటాడుతూ ఉంటాయి. వాటినుంచి ఉపశమనం పొందడానికి యోగ సాధన మంచి మార్గం. ప్రసారిత పాద ఉత్థాన ఆసనం వేయడం ద్వారా మెదడుపై ఒత్తిడి తగ్గుతుంది. శారీరక బలం కలుగుతుంది. ఈ ఆసనం ఎలా వేయాలంటే..

ముందుగా రెండు కాళ్ల మధ్య అడుగున్నర దూరం ఉండేలా నిలబడాలి.

తర్వాత రెండు చేతులను నడుము మీద ఉంచాలి. ఊపిరి తీసుకుంటూ చేతులను నిదానంగా ముందుకు చాపాలి. రెండు భుజాలు సమాంతరంగా ఉండేలా చూసుకోవాలి.

ఇప్పుడు శ్వాస వదులుతూ చిత్రంలో చూపించిన విధంగా నడుమును ముందుకు వంచాలి. రెండు అరచేతులను నేలకు ఆనించాలి. తర్వాత కాళ్ల మధ్య దూరం మరికాస్త పెంచాలి. ఈ ఆసన స్థితిలో 20 సెకండ్లు ఉండి, నిదానంగా శ్వాసక్రియ కొనసాగించాలి.

చివరగా చేతుల మద్దతుతో కాళ్లను దగ్గరికి జరపాలి. నెమ్మదిగా పైకి లేచి పూర్వస్థితికి రావాలి.

ప్రయోజనాలు: మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తుంది. తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పొత్తి కడుపు దగ్గర శరీర అంతరభాగాలకు సత్తువనిస్తుంది.

చేయకూడనివారు: కండ్లు తిరుగుతున్న వాళ్లు ఈ ఆసనం చేయకూడదు. యోని నుంచి రక్తస్రావం అవుతున్నా, వాంతులు అవుతున్నట్లు అనిపించినా ప్రయత్నించొద్దు. డాక్టర్ సలహా తర్వాతే ఆసనం ప్రయత్నించాలి.

# ఈ విషయాల్లో జాగ్రత్తగా లేకుంటే మీ గుండెకు డేంజర్ బెల్ మోగినట్టే !!

సరిహద్దులకు సైనికుడు ఎంతో, మనిషికి గుండె అంత! ఆ పిడికెడంత వ్యవస్థ మనల్ని అనేక అవస్థల నుంచి రక్షిస్తుంది. రెప్పపాటు సమయం కూడా విశ్రాంతి తీసుకోకుండా కంటికి రెప్పలా కాచుకుంటుంది. ఆ విశ్వసనీయ సేవకుడి మీద మరింత భారం వేయడం సరికాదు. అపసవ్య జీవనశైలితో, అనారోగ్యకర ఆహారంతో, అర్థంలేని ఆలోచనలతో గుండెను గండాల పాలు చేస్తున్నాం. గత ఏడాది, ప్రపంచ వ్యాప్తంగా దాదాపు కోటి మంది గుండె సంబంధమైన వ్యాధులతో మరణించారు. వీరిలో 60 లక్షల మంది 30 నుంచి 70 ఏండ్ల వయసు వారే. జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటి నుంచి అయినా గుండెకు అండ ( %ఎమ్ఖతీ ఎమ్ఖశ్రీష్ట్ర% )గా నిలుద్దాం!

గుండె కనుక రక్తాన్ని సరిగ్గా సరఫరా చేయకపోతే, రక్తం పేరుకుపోయి వాపు లాంటి సమస్యలు తలెత్తుతాయి. సాధారణంగా పాదాలు, కాళ్లలో ఈ లక్షణాలు అధికంగా కనిపిస్తాయి.

# పారాసిటమాల్ వాడకంతో గుండె పోటు, స్ట్రోక్ ముప్పు!

లండన్ : నొప్పి నివారణ మాత్ర పారాసిటమాల్‌ను నిత్యం వాడేవారిలో రక్తపోటు పెరిగి గుండెపోటు, స్ట్రోక్ ముప్పులకు దారితీయవచ్చని తాజా అధ్యయనం హెచ్చరించింది. గుండె జబ్బులు, స్ట్రోక్ ముప్పు ఉన్న వారికి పారాసిటమాల్ ప్రిస్క్రైబ్ చేసే ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని పరిశోధకులు వైద్యులకు సూచిస్తున్నారు. 110 మంది అధిక రక్తపోటు రోగులపై యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్ పరిశోధకులు ఈ అధ్యయనం చేపట్టారు. అధ్యయనంలో భాగంగా వీరికి రెండువారాల పాటు రోజుకు ఒక గ్రాము చొప్పున నాలుగుసార్లు పారాసిటమాల్ ఇచ్చారు. పారాసిటమాల్ తీసుకున్న వారిలో నాలుగు రోజుల తర్వాత రక్తపోటులో గణనీయంగా పెరుగుదల గుర్తించారు.



గుండె పోటు, స్ట్రోక్ ముప్పు 20 శాతం పెరిగేలా వారిలో బీపీ అధికమైందని గమనించారు. బ్రిటన్‌లో ప్రతి పదిమందిలో ఒకరికి నొప్పుల నివారణ కోసం రోజూ పారాసిటమాల్ తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. ఇది ఎంత ప్రమాదకరమో తాజా అధ్యయనం వెల్లడించింది. ఇక బ్రిటన్‌లో ప్రతి ముగ్గురు పెద్దల్లో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. రక్తపోటును పెంచే ఇబూప్రొఫెన్ కంటే పారాసిటమాల్ సురక్షితమైన ప్రత్యామ్నాయంగా భావిస్తుంటామని అయితే గుండెపోటు, స్ట్రోక్ ముప్పున్న వారిలో పారాసిటమాల్ వాడకాన్ని నిలిపివేయాలని యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌కు చెందిన ప్రొఫెసర్ డేవిడ్ వీబ్ స్పష్టం చేశారు. నొప్పి నివారణ కోసం అవసరమైతే పారాసిటమాల్‌ను తక్కువ డోస్‌తో ప్రారంభించి క్రమంగా డోసు పెంచాలని తాము వైద్యులకు సూచిస్తున్నామని చెప్పారు.

అధిక రక్తపోటున్న రోగుల్లో నొప్పి నివారణకు పారాసిటమాల్ వాడితే రక్తపోటు పెరుగుతున్నట్టు కొందరు రోగుల్లో గుర్తించామని తెలిపారు. బీపీ రోగులకు పారాసిటమాల్ సిఫార్సు చేసే వైద్యులు ఈ అధ్యయనం నేపథ్యంలో ఆచితూచి వ్యవహరించాలని వెల్లడైందని చెప్పారు. నొప్పి మాత్రలు తప్పనిసరిగా వాడాల్సిన వారు పారాసిటమాల్‌ను తీసుకుంటే వారి రక్తపోటును నియంత్రణలో ఉంచుకునేందుకు ప్రత్యకంగా మందులు వాడాల్సిన అవసరం ఉందని అన్నారు.

# పీరియడ్స్ సమయంలో కడుపు ఉబ్బరం.. నివారణ ఇలా..!

పీరియడ్స్ సమయంలో మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటుంటారు. ఈ సమయంలో కడుపు ఉబ్బరం సమస్య చాలా సాధారణం. కొంతమందికి బహిష్టు సమయంలో ఈ సమస్య ఉంటే.. కొందరికి పీరియడ్స్ రావడానికి కొన్ని రోజుల ముందు నుంచే ఈ సమస్య మొదలవుతుంది. రుతుక్రమం సమయంలో వచ్చే హార్మోన్ల మార్పుల వల్లనే పీరియడ్స్ సమయంలో కడుపు ఉబ్బరం సమస్య వస్తుందని నిపుణులు సెలవిస్తున్నారు.



పీరియడ్స్ ప్రారంభానికి ముందు శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల పరిమాణం మారుతుంది. పీరియడ్స్ రావడానికి వారం ముందు ప్రొజెస్టెరాన్ హార్మోన్ స్థాయి తగ్గుతుంది. ఇది గర్భాశయం లైనింగ్‌ను విస్తరించడం వల్ల రక్తస్రావం జరుగుతుంది. ఈ మార్పులతో ప్రేగుల పని మందగిస్తుంది. దీని కారణంగా నీరు, ఉప్పు ఇక్కడ పేరుకుపోవడం మొదలవుతుంది. అలాగే, ప్రేగుల్లో సంకోచం కూడా ఉబ్బరానికి కారణమని వైద్య నిపుణులు చెప్తున్నారు.

పీరియడ్స్ ఉబ్బరం నివారణకు హోం రెమెడీస్

నిమ్మరసం: పీరియడ్స్ సమయంలో నిమ్మరసం తీసుకోవడం వల్ల అపానవాయువు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ కడుపు ఉబ్బరం సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలిపి తాగాలి.

కొబ్బరి నీరు: కొబ్బరి నీరు గ్యాస్ సమస్యను దూరం చేస్తుంది. అదేవిధంగా చాలా విటమిన్లు, ఖనిజాలను అందిస్తుంది.

అజ్వైన్ వాటర్: ఒక గ్లాసులో ఒక టీస్పూన్ ఓమ (వాము), చిటికెడు ఇంగువ, ఉప్పు కలిపిన నీటిని మరిగించి ఫిల్టర్ చేసి తాగుతూ ఉండాలి.

జీలకర్ర-నల్ల ఉప్పు: నల్ల ఉప్పు, వేయించిన జీలకర్ర పొడిని గోరువెచ్చని నీటితో కలిపి తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

అలోవెరా జ్యూస్: ఈ జ్యూస్ కడుపులో ఉండే బ్యాక్టీరియాను వదిలించడానికి సహాయపడుతుంది. కడుపు ఉబ్బరాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ రసాన్ని రోజుకు 2, 3 సార్లు త్రాగడం వల్ల మంచి ప్రయోజనాలు పొందవచ్చు.

వ్యాయామం: ఋతుస్రావం సమయంలో వ్యాయామం చేయడం కష్టం. అయితే, తేలికపాటి వ్యాయామాలు లేదా యోగా ఎంచుకోవాలి. నడక వల్ల కడుపు ఉబ్బరం కూడా తగ్గుతుంది.

ఈ పానీయాలను నివారించండి: టీ, కాఫీ, సోడా, కార్బొనేటెడ్ డ్రింక్స్ తాగడం మానుకోవాలి. ఈ డ్రింక్స్ తీసుకుంటే కడుపులో అపానవాయువును సృష్టించి ఇబ్బంది పెడుతుంది.

# వాసన, రుచి గుర్తించలేకపోతున్నారా..? అయితే ఈ విటమిన్ లోపం కావచ్చు..

సూర్యరశ్మి సమృద్ధిగా లభించే మన దేశంలో ఒకప్పుడు విటమిన్ డీ లోపం అనేది వినిపించేదే కాదు. అలాంటిది ఇప్పుడది ఎండమావిగా మారిపోయింది. మన దేశంలో దాదాపు 90 శాతం మందికి డీ విటమిన్ లోపం ఉన్నట్లు అధ్యయనాలు చెప్తున్నాయి. ఉదయం నీరెండలో నిలబడేంత టైం లేకపోవడం, తగిన పోషకాలున్న ఆహారం తీసుకోకపోవడం వల్ల డీ విటమిన్ లోపం కనిపిస్తున్నది.



మన శరీరంపై సూర్యకిరణాలు ప్రసరించడం వల్ల చర్మం కింద పొరల్లోని కొవ్వులు కరిగి డీ విటమిన్ ఉత్పత్తి అవుతుంది. ఈ విటమిన్ లోపం కారణంగా గుండె సంబంధ సమస్యలు, ఎముకలు గుల్లబారిపోవడం, రోగనిరోధక శక్తి సన్నగిల్లడం, కణ విభజన నియంత్రణ కోల్పోవడం వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంటాం.

అయితే, డీ విటమిన్ తగినంత మోతాదులో కలిగి లేని వారు ఒక వయసు వచ్చాక వాసన, రుచిని కూడా కోల్పోతారు. వయసు కారణంగా బలహీనపడిపోవడం వల్ల ఈ విషయాన్ని త్వరగా గుర్తించలేరు. విటమిన్ డీ లోపం అనేది.. వాసన, రుచి కోల్పోవడం మధ్య సంబంధాన్ని కలిగి ఉంటుంది. ఇలాంటి వారు ఎక్కువ వాసనలను గుర్తించలేరు. ఆరు వాసనలను గుర్తించడం వరకే వీరు పరిమితమవుతారని న్యూట్రియంట్స్ జర్నల్‌లో ప్రచురించిన 2020 నాటి అధ్యయనంలో పేర్కొన్నారు.

ఒక రోజులో తగినంత మొత్తంలో విటమిన్ డీ పొందుతున్న వారితో పోలిస్తే.. ఈ విటమిన్ లోపించిన వారు భవిష్యత్ జీవితంలో రుచి, వాసనను గుర్తించలేని బలహీనతకు గురయ్యే అవకాశం 39 శాతం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు. సరైన మోతాదులో డీ విటమిన్ లేనప్పుడు మనం తీసుకునే కాల్షియంను శరీరం పీల్చుకోదు. శరీరానికి కాల్షియం అందాలంటే డీ విటమిన్ ఉండాల్సిందే.

ఈ విటమిన్ లేమి వల్ల అలసట, నొప్పులు, ఒంట్లో బాగుండనట్లుగా అనిపించడం, మజిల్ పెయిన్, బోన్ పెయిన్, మెట్లు ఎక్కలేకపోవడం, కింద కూర్చుని లేచేప్పుడు ఇబ్బందిగా అనిపించడం, కాళ్ళు, పెల్విస్, హిప్స్ ప్రాంతం లో స్ట్రెస్ ఫ్రాక్చర్స్ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

డీ విటమిన్ లోపాన్ని అధిగమించడానికి సూర్యరశ్మి చాలా కీలకమైనది. వేసవి కాలంలో నిత్యం 10-20 నిమిషాలపాటు సూర్య కిరణాలను శరీరంపై పడేలా చూసుకోవడం ద్వారా డీ విటమిన్ లోపాన్ని అధిగమించవచ్చు. అదే చలికాలంలో రెండు గంటలపాటు సూర్యరశ్మి పడేలా చూసుకోవాలని పరిశోధకులు సెలవిస్తున్నారు.

సూర్యరశ్మి నుంచే కాకుండా డీ విటమిన్ ముఖ్యంగా పాలకూర, కాలే, ఓక్రా, సోయా బీన్స్, బ్రైట్ బీన్స్‌తోపాటు సార్డైన్, సాల్మన్ వంటి చేపలను తినడం వల్ల పొందవచ్చు. అలాగే, పాలు, కాడ్‌లివర్ ఆయిల్, గుడ్డు పచ్చ సొన, ఫోర్టిఫైడ్ మిల్క్, ఫోర్టిఫైడ్ యోగర్ట్‌లలో కూడా ఉంటుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy